ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

13-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 42 పేజీలు: 10+4 వెల: 6.50


బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ 2లో

హర్యానా సిఎం ఖట్టర్ రాజీనామా
కొత్త సిఎంగా నాయిబ్ సింగ్ సైనీ 5లో






# అడుగడుగునా అభివృద్ధి


మంగళవారం విజయవాడలో కృష్ణా కరకట్టను ప్రారంభించిన సిఎం జగన్

## విజయవాడలో రూ.369.89 కోట్లతో నిర్మించిన కృష్ణానది కరకట్టను ప్రారంభించిన సిఎం జగన్

### కృష్ణా జలవిహారం పార్కు కూడా ప్రారంభం

### పేదలకు చెందిన స్థలాల క్రమబద్ధీకరణ, శాశ్వత భూహక్కు పట్టాల పంపిణి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత అయిదేళ్ళగా ప్రతి అడుగులో అభివృద్ధిని చూపిస్తూ ముందుకు సాగుతున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎన్నికల సమయంలో చేయగలిగిన వాగ్దానాలనే చేసాం,చిత్తశుద్ధితో వాటిని అమలు చేసామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ కృష్ణలంక వాసులకు కష్ణానది ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారంగా రూ.369.89 కోట్లతో ప్రభుత్వం రిటైనింగ్ వాల్‌ను నిర్మించింది.దీని వలన 80వేల మంది ప్రజలకు ముంపు నుంచి విముక్తి లభిస్తోంది. రిటై నింగ్ వాల్‌కు సమీపంలో రివర్‌ఫ్రంట్ పార్కును నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.12,4 కోట్లతో నిర్మిస్తున్నారు.ఈ రివర్ వ్యూ పార్క్‌లో మోడ్రన్ ఎంట్రీ ప్లాజా,వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటస్థలం,గ్రీనరీతో సుందరంగా పార్కను తీర్చిది ద్దారు.రిటైనింగ్ వాల్‌ను,రివర్ ఫ్రంట్ పార్కు మొదటి దశను సీఎం జగన్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు.పార్కుకు జలవిహార్‌గా నామకరణం చేసారు.విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని పేదలకు ఇచ్చిన పట్టాలకు శాశ్వత హక్కులు కల్పించి లబ్దిదారులకు అందజేసారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కృష్ణమ్మ వరద ముంపుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగుతున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న ఆలోచన గతంలో ఎవరు చేయలేదన్నారు. రూ.369 కోట్లతో 2.2 కిలో మీటర్లు మే వాల్ నిర్మాణం జరిగిందన్నారు. రూ.12లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా భయంలేదన్నారు. గోడ వెంబడి ఆహ్లాదకరమైన రివర్ ఫ్రాంట్ ఏర్పాటు చేసామన్నారు.కృష్ణలంక వాసుల ముంపు కష్టాలకు శాశ్వత పరిష్కారం ఇప్పుడు లభిస్తోందన్నారు.ప్రభుత్వం ఒక పనిచేస్తామని ప్రజలకు వాగ్దానం చేస్తే అమలు జరిగేంతవరకు విశ్రమించేది లేదన్నారు.కృష్ణలంక దిగువ ప్రాంత ప్రజలు వరదల సమయంలో ఎటువంటి ఇబ్బందులు పడ్డారో తాను స్వయంగా చూసాన న్నారు. ఈ రిటైనింగ్‌వాల్ నిర్మాణం ఎన్ని ఇబ్బందులున్న పూర్తి చేయాలనుకున్నాము,చేసామన్నారు.దేవుని చల్లని దీవేన, అన్న చెప్పిన పనిచేస్తాడన్న ప్రజల నమ్మకం వలన ఇది సాధ్యమైం దన్నారు.ఈ గోడ వెంబడిగా నిర్మించిన పార్కు ఎంతో ఆహ్లాదకరమైన వాతావ రణాన్ని ఇస్తోందన్నారు.ఈ అందమైన ఉద్యావనం భవిష్యత్తులో మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందన్నారు.ఈ రోజు విజయ వాడలో మంచి కార్యక్రమాలు జరిగిస్తూ, మీ అందరి చిక్కటి చిరున వ్వుల మధ్య ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ రోజు మన నగరంలో 31,866 మందికి పట్టాలకుసంబంధించి రకరకాల కేట గిరిల్లో ఉన్న ఈ పట్టాలను క్రమబద్ధీకరించి, ప్రజలందరికి మంచి చేస్తూ వీటికి సంబంధించి రకరకాల కేటగిరిల్లో ఉన్న పట్టాలను >>2


మంగళవారం రాజస్థాన్‌లోని పోఖ్రాన్ వద్ద రక్షణ పరికరాలను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# రక్షణ రంగంలో భారత్ నిరుపమానం

### మన సైనిక పాటవం ఆత్మనిర్భర్ భారత్‌కు నిదర్శనం: ప్రధాని మోడీ

### పోఖ్రాన్‌లో అత్యాధునిక రక్షణ సాధనాలను పరిశీలించిన ప్రధాని

**జైసల్మేర్,(రాజస్థాన్), మార్చి 12:** పోఖ్రాన్‌లో భారత్ నిర్వహించిన అణుపరీక్షలు ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. గగనతలంలో యుద్ధవిమానాల గర్జనలు, భారత్ శక్తి విన్యాసాల్లో కనిపిస్తున్న వివిధ శకటాలు కూడా ఆత్మనిర్భర్‌భారత్, మేడ్‌ఇన్ ఇండియా కార్యాచరణలకు నిదర్శనంగా నిలుస్తాయని, రక్షణరంగపరంగా ప్రపంచంలోని ఏదేశం కూడా భారత్‌కు సాటిరాదని ప్రధాని అన్నారు. రక్షణరంగంలో కూడా భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోందన్నారు. సుమారు 50 >>2

**17న చిలకలూరిపేట సభకు ప్రధాని** 2లో

# విశ్వసనీయతే వైఎస్సార్సీకి ఊపిరి



### ప్రజల కలలను సాకారం చేసే దిశగా కృషి

### మన లక్ష్యాలు నేరవేరుతున్నాయి: పార్టీ 14వ వ్యవస్థాపక దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్త:** నమ్మకం, విశ్వసనీయత,నైతిక విలువలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊపిరి అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.దేవుని దయ,ప్రజల దీవెనతో మన కలలు సాకారమవుతున్నాయన్నారు.ప్రజలకు సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందన్నారు.ప్రజలు మనల్ని నము మ్మతున్నారు, మనం వారికి మంచిని చేస్తున్నామన్నారు. విశ్వసనీయత,విలువల పునాదులపై వైఎస్సాఆర్ కాంగ్రెస్ పురుడు పోసుకుందని ఆయన పునరుదా ్ఘటించారు.ఎక్స్ (ట్విటరు)వేదికగానుపార్టీ కార్యాలయం నుం చి విడుదల చేసిన సమాచార ప్రకటనలో సీఎం జగన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంచుమించు అయిదేళ్ళ తమ ప్రభుత్వ పాలనలో ప్రజా సంకల్పయాత్రల్లో భాగంగా ఏ వాగ్దానాలనైతే ఇచ్చామో,వాటిని అమలు చేసామన్నారు. ప్రజల కలలను సాకారం చేసే దిశలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ప్రజాభ్యుదయం.అభ్యున్నతి కీలకంగా చేపట్టి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి కోసం కొన్ని రంగాలపై దృష్టి సారించామన్నారు. మనల్ని మన ప్రజలు నమ్ముడమే కాకుండా జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలు మన కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సీఎం జగన్ వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ 14వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు,ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అప్పుడే పార్టీ 13ఏళ్ళ మైలురాయికి విజయవంతంగా చేరకుందంటే సంతోషంగా ఉందన్నారు. ఈ 14 ఏళ్ళ ప్రయాణంలో కష్టసుఖాల్లో తన తోడుగా ఉన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు. కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని కేంద్రం ప్రశంసలు పొందామన్నారు,కోవిడ్ విపత్కర పరిపివేళ నిత్యావసరాలు కిసాన్ రైలు ద్వారా రవాణా చేసామన్నారు.రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు,రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. పేద, బడుగు,బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఇదే సందర్భంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వ కృషి చేస్తోందన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు.ఆ దిశలో చర్యలను ప్రభుత్వం దృష్టిపెట్టి ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే అత్యంత ఆధునీక.మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణం జరుగుతుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.94,877కోట్లను 7.93కోట్లు మందికి అందించామన్నారు.రైతు భరోసా కింద ఇప ్పటి వరకు రూ.13,101కోట్లు అందించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉప్న అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. 7.2లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీటిపా రుదల సౌకర్యం కల్పించడంతో పాటు మరో 23.5 లక్షల ఎకరాలు స్థిరీకరించేందుకు పోవల >>2






## వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్‌పై అనర్హత వేటు



**విజయవాడ, మార్చి12, ప్రభాతవార్త:** విశాఖకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్సీ చెన్నుబోయిన వంశీకృష్ణ యాదవ్‌పై శాసనమండలి చైర్మన్ కె మోషేన్ రాజు అనర్హత వేటు వేసారు. ఆ మండలి చైర్మన్ ఉత్తర్వులు జారీ చేసారు. ఉత్తర్వులను అనుసరించి వంశీకృష్ణ ఎంఎల్‌సీ స్థానం ఖాళీ అయినట్లు అయింది.పార్టీ ఫిరా యింపుల నిరోధక చట్టం నిబంధనల మేరకు ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మండలి చైర్మన్ నోటిఫికేషన్‌లో స్పష్టం చేసారు.విశాఖ నుంచి స్థానిక సంస్థల కోటాలో వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికైన వంశీకృష్ణ కల్యాణ్ సమక్షంలో జనసేన చేరారు.దీనిపై వైకాంగ్రెస్ మండలి సభ్యులు చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.మరో ఎంఎల్‌సీ సి. రామచంద్రయ్యపైన మోషన్ రాజు నిర్ణయం ప్రకటించాల్సి ఉంది.

## డిఎస్సీ కొత్త షెడ్యూలు 30 నుంచి నెల రోజులు

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయుల నియామకం కోసం ప్రకటించిన డీఎస్సీ-2024 షెడ్యూల్‌లో మార్పులు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.ఆయన మీడియాకు మంగళవారం విడుదలచేసిన ప్రకటనలో డీఎస్సీ-2024 పరీక్ష కోసం ఫిబ్రవరి25వ తేది వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించామన్నారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌ను అనుసరించి ఈ నెల15వ తేదిన డీఎస్సీ ప్రారంభం కావాల్సి ఉందన్నారు.పలు కారణాల వలన ఈ పరీక్షలను మార్చి 30వ తేది నుంచి ఏప్రిల్ 30వ తేది వరకు నిర్వహిస్తున్నామన్నారు.మొత్తం 14 రోజుల పాటు రెండు సెషన్స్‌ల పరీక్షలను నిర్వహించేలా టైంటెబుల్‌ను రూపొందిస్తున్నా మన్నారు. డీఎస్సీ పరీక్షకు సిద్ధమవుతున్న వారు షెడ్యూల్ మార్పును గమనించాలన్నారు.సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు(ఎస్జీటీ) అర్హతలను మార్చుడం, టెట్ పరీక్షకు మధ్యన తగిన సమయం ఇవ్వడం తదితర కారణాల వల్ల షెడ్యూల్‌లో మార్పులు అనివార్యమన్పి స్తోందన్నారు. సెంటర్లును ఎంపిక చేసుకోవడానికి మార్చి 20 నుంచి వెబ్ ఆప్షన్లు ద్వారా అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామన్నారు. హాల్ టిక్కెట్లు మార్చి25వ తేది నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు అందరు నూతన షెడ్యూల్ ద్వారా లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. పరీక్షల ఫలితాలు అనుకున్నట్లు వచ్చే విద్యాసంవత్సరం ప్రయోజనాలకు వీలుగా వెల్లడవుతాయన్నారు.అత్యంత కట్టుదిట్టంగా ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.



మంగళవారం విజయవాడలో పేదలకు క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలు అందజేస్తున్న సీఎం జగన్

# అడుగడుగునా అభివృద్ధి

>> రెగ్యులరైజ్ చేసి ప్రజలందరికి మంచి చేస్తూ వీటికి సంబంధించిన సంపూర్ణహక్కులు ఆ కుటుంబాలకు ఇచ్చే ఒక మంచి కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చూడుతున్నామన్నారు. ఇందులో 22 ఏ కింద పూర్తి హక్కులు లేక రిజిస్ట్రేషన్ చేయడానికి ఇబ్బంది పడే పరిస్థితుల్లో ఉన్న దాదాపు 21వేల మంది,విజయవాడ సెంట్రల్,వెస్ట్,ఈస్ట్ అన్ని చోట్లకు సంబంధించి 16 కాలనీలకు సంబంధించి ఇవ్వన్ని మేలు జరిగే కార్యక్రమం జరుగుతుంది.,దీనికి సంబంధించి దేవినేని అవినాష్ చెబుతున్నాడు, భ్రమరాంబపురంలో ఏ మాదిరిగా స్మశాన స్థలం పెద్ద సమస్యగా ఉండి ఇబ్బందికర పరిస్థితుల్లో క్రమబద్ధీకరణ అవ్వక అక్కడే ఇళ్ళు కట్టుకుని దశాబ్దాలుగా ఉంటున్నప్పటికి ఇళ్ళు అమ్ముకునే స్వేచ్ఛలే ఇబ్బంది పడే పరిస్థితుల గురించి చెప్పా డన్నారు. వాటన్నింటిని పరిష్కరిస్తు న్నామని, క్రమబద్ధీకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. మొత్తంగా 31866 పట్టాలను ఒక పక్కన క్రమ బద్ధీకరిస్తూ, రూ.239 కోట్లుకు సంబంధించిన రకరకాల ప్రాంతాల్లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు సంబంధించిన పౌండేషన్ స్టోన్ కుడా ఈ రోజు వేయడం జరిగిందన్నారు,దీని వలన మురికి నీళ్ళు మన ఇంటి పక్కన రాకుండా వాటిని నీట్‌గా ట్రిట్మ చేసేపి సీవేజ్ ట్రిట్మెంట్ ప్లాన్స్ ను 5 ప్రాంతాల్లో తీసుకొచ్చి ఫౌండేషన్ స్టోన్స్ రూ.239కోట్లుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు.ఇప్పుడు కరకట్ట వాల్‌ను మీరు చూస్తున్నారు.ఇటువైపున,అటువైపున ఈ రెండు కరకట్టగోడలు దాదాపు రూ.500కోట్లుతో కట్టడమే కాకుండా కృష్ణలంక ముంపును అడ్డుకుంటామన్నారు,చరిత్రలో ఎన్నడు లేని విధంగా మీ బిడ్డ పాలనలో విజయవాడలో రూ.400కోట్లుపై చిలుకు ఖర్చు పెట్టి అంబేద్కర్ పార్కును కుడా మీ అందరి కళ్ళ ఎదుటే ఫౌండేషన్ స్టోన్‌వేయడం, ప్రారంభించడం కుడా చేసారు.ఇంతకు ముంది విజయవాడ ఇంటర్నేష నల్ ఎయిర్‌పోర్టుకు పోవాలంటే ఒక్క ఫ్లైవోవరు కుడా పూర్తిగాని పరిస్థితి నుంచి ఈ రోజు ఈ 58 నెలల కాలంలోనే ఆ పెండింగ్‌లో ఉన్న ఫ్లైవో వరు పూర్తి చేయడమే కాకుండా మరో రెండు ఫ్లైవోవర్లు అదే రోడ్డులో కన్పిస్తా యన్నారు. కనకదుర్గమ్మ ఫ్లైవోవరు కుడా కలుపు కుంటే ఇంకో ఫ్లైవోవరు ,ఇవన్ని మన కళ్ళెదుట యుద్ధప్రతిపాదికన ఈ ప్రాజెక్టులు పూర్తయిన పరిస్థితులు కుడా కేవలం 58 నెలల కాలంలోనే కనిపిస్తాయన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు, కాజా నుంచి చిన్న అవుటుపల్లికు గుంటూరు ట్రాఫిక్ అంతా విజయవాడ నుంచి పోవాల్సిన అవసరం లేకుండా అటు నుంచి అటే ట్రాఫిక్ పోయేట ట్టుగా ఆ ప్రాజెక్టు కుడా అయిపోవచ్చిం దన్నారు.రెండు నెలల్లో ప్రారంభించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో వాగ్దానాలు చేసే వాళ్ళు మళ్ళీ ఎన్నికలు వచ్చేవరకు వాటి ఊసు ఎత్తే వాళ్ళుకారు,మనం పాదయాత్ర,ఎన్నికల ప్రచారం సందర్భంలో ఏమైతే వాగ్దానాలు చేసామో వాటన్నింటిని అమలు చేసామన్నారు. విజయవాడ నగరాన్ని అత్యంత సుందరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే దిశలో తీర్చిదిద్దు తున్నామన్నారు.రాబోయే రోజుల్లో ఇక్కడ అనేక విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ నగరానికి మనం మంచి చేసామన్నారు.అభివృద్ధి చేసి చూపించా మన్నారు. జాతీయ స్థాయిలో విజయవాడ నగరం ఎంతో గుర్తింపును పొం దిందన్నారు.విద్యానగరంగా విజయవాడ తన కున్న గుర్తింపును మరింతగా బలపర్చుకునేం దుకు ప్రభుత్వం సహకరిస్తోంది. నగరం నిశ్చ బద్దంగా అభివృద్ధి చెందుతుందన్నారు.నగర పాలక సంస్థ అనేక విధాలుగా తీర్చిదిద్దుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు.మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ వై.శ్రీలక్ష్మి, తూర్పు నియోజ కవర్గం వైకాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి దేవినేని అవి నాష్, ఎమ్మెల్లు మల్లాది విష్ణు,వెల్లంపల్లి శ్రీని వాస్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, మేయర్ రాయన భాగలక్ష్మి, పోలీస్ కమీషనర్ కాంతి రాణా తాతా, ఎమ్మెల్సీలు తలశిల రఘు రాం, మొండితోక అరుణ్‌కుమార్,రహుల్లా, కల్ప లతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో భారత్ నిరుపమానం

>> నిమిషాలపాటు సాగిన వివిధ రక్షణరంగ సామగ్రి భారత్ స్వయం చోదకశక్తికి నిదర్శనంగా నిలిచింది. ఎల్‌సీఎ తేజాస్, ఎఎల్‌హెచ్ ఎంకె-5, యుద్ధట్యాంకు అర్జున్, కె-9, వజ్రా, ధుష్, షారంగ్, ఆర్టిలరీ గన్ వ్యవస్థలన్నింటినీ ఇక్కడ విన్యాసాల్లోప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. అలాగే పినాక వంటి ఉపగ్రహ వ్యవస్థ, డ్రోన్లు వంటివాటిని కూడా ఈ విన్యాసాల్లో సైనికులు, ఆర్మీ సిబ్బంది ప్రదర్శించారు.

# 17న చిలకలూరిపేట సభకు ప్రధాని

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన ఖరారైనట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి.ఈ నెల 17న చిల కలూరిపేటలో జరిగే ఉమ్మడి బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించేందుకు బిజెపి,టీడీపీ. జనసేన కూటమి ఏర్పాట్లు చేస్తున్నాయి.ప్రధాని మోదీ ఈ సభకు హాజరు కానున్నారు.టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయం సమాచారం పంపినట్లు తెలిపారు. ఈ సభ ద్వారా ఒకే వేదికపైకి మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ రానున్నారు.ఇక పొత్తు తరువాత నిర్వహిస్తున్న ఈ తొలి బహి రంగ సభ కావడంతో బిజెపి, టీడీపీ, జనసేన దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.పెద్దపార్టీగా తెలుగుదేశం పార్టీ ఎక్కువ బాధ్యత తీసుకుని, పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కార్య చరణను రూపొందించింది. సభను విజయవం తం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన మూడు పార్టీల ముఖ్యనేతలతో 13 కమిటీలు ఏర్పాటు చేసారు.ఈ సభ ఏర్పాట్లుపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సమీక్షను నిర్వహించారు. ఇందుకు సంబంధించి చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ సమీక్షకు కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# విశ్వసనీయతే వైఎస్సార్సీకి ఊపిరి

>> వరం ప్రాజెక్టుకు సంబంధించి డయాఫ్రం వాల్ విషయంలో సాంకేతిక అంశాలను గుర్తించి పను లు చురుగ్గా ప్రారంభించామన్నారు.పేదల కోసం ప్రభుత్వం రేషన్ డోర్ డెలవరిని ప్రారం భించిందన్నారు.ఇందు కోసం రూ.830కోట్లు వ్యయం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సం బంధించి 9260 మొబైల్ వాహనాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రం పెట్టుబడిదా రులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థాతనంగా ఉండబోతుందన్నారు.

# మంత్రి అమర్నాథ్‌కు గాజువాక కేటాయింపు

## వైఎస్సార్సీ 12వ జాబితా

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన సభకు మరి కొద్ది రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలో పోటీ చేసే మరో ఇద్దరు అసెంబీ నియోజకవర్గా అభ్యర్థులతో 12వ జాబితాను వై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ప్రస్తుతం అనకాపల్లి ఎంఎల్‌ఏగా ఉన్న మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు విశాఖ గాజువాక అభ్యర్థి త్వాన్ని ఇచ్చింది.ఆ మేరకు అధికారికంగా మం గళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ జాబితాను అనుసరించి చిలకలూరిపేట (అసెంబ్లీ) అభ్యర్థిగా కావటి మనోహర్‌నాయుడు ను నియమించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి ఈ ఎంపి కలు జరిగాయి. ఇక కర్నూలు మేయర్‌గా సత్య నారాయణమ్మను ఎంపిక చేసారు.బీవీ రామ య్యను కర్నూలు పార్లమెంట్ ఇన్‌చార్జీగా ప్రక టించడంతో కర్నూలు మేయర్‌గా సత్యనారా యణమ్మను నియమించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-138

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 138 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి చెందిన వివరాలు నమోదు కాలేదు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,31,700కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,97,114మంది కోలుకోగా 1076 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,510కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241 మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461మంది కోలుకు న్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది. అందులో 40,55,493మంది కోలుకు న్నారు.40,398మంది మరణించారు.



మంగళ వారం గుజరాత్ లోని సబర్మతి ఆశ్రమంలో గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

# అమరావతి అసైన్డ్ భూముల కేసు

## చంద్రబాబును నిందితుడుగా చేర్చిన సిఐడి

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** అమరావతి రాజధాని ప్రాంతంలో ఎసైన్డ్ భూముల కొనుగోలు ఆరో పణలతో సీఐడీ 2020లో నమోదు చేసిన కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును నిందితుడిగా పేర్కొం టూ విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ నేరాభియోగపత్రం దాఖలు చేసింది.దానిని పరిశీలించాలని ఏసీబీ కోర్టు ఏవోను ఆదేశిస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు ఇచ్చారు. ఎసైన్డ్ భూముల కొనుగోళ్ళలో అక్ర మాలు జరిగాయంటూ యల్లపాటి ప్రసాద్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో 2020 ఫిబ్రవరి 27న పలు వురిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఇదే వ్యవహారంపై నల్లూరు రవికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2020మార్చి3న మరో కేసు నమోదు చేసి పలువురిని నిందితులుగా పేర్కొంది.2022లో మాజీ మం త్రి నారాయణను నిందితుల జాబితాలో చేర్చింది. సీఐడీ కేసుల్ని రద్దు చేయాలంటూ నారాయణ హైకో ర్టును ఆశ్రయించారు.సీఆర్‌పీసీ సెక్షన్ 41ఏ నిబంధనల్ని పాటించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.ఈ కేసు ప్రస్తుతంవిచారణలో ఉంది.ఈ కేసులో సీఐడీ తాజా చంద్రబాబును 40వ నిందితుని పేర్కొంది. మరో 22మందిని నిందితులుగా చేర్చాలని ఏసీబీ కోర్టులో సీఐడీ డీఎస్పీ మెమో దాఖలు చేసారు.చంద్రబాబుతోపాటు నారాయణ,తుళ్ళూరు మండలఅప్పటి తహసీల్దార్ సుధీర్‌బాబు, రామ కృష్ణహౌసింగ్ ప్రైవేటులిమిటెడ్‌సంస్థ ఎండీ కేపీవి అంజనీకుమార్‌ను ప్రధాన నిందితులుగా పేర్కొన్నారు.

# యువత చూపు అమెరికా వైపు!

## 20-23లో 35 శాతం పెరుగుదల

**వాషిగ్టన్,మార్చి 12:** భారతీయ యువత తమ ఉజ్వల భవిష్యత్తుకోసం తొలి ప్రాధాన్యత కోసం అమెరికానే ఎంచుకుంది.తమ కలలను సాకారం చేసుకునేందుకు ఏటా లక్షల మంది భారతీయ యువత విదేశీబాట పడుతున్నారు. వీరంతా తమ ఉజ్వల భవిష్యత్తుకోసం తొలి ప్రాధాన్యంగా అమెరికానే ఎంచుకుంటున్నారు. అక్కడి ప్రతి ష్టాత్మక యూనివర్సిటీల్లో సీటు పొందేందుకు తల్లిదండ్రులు తమ ఆస్తులు అమ్మేందుకు వెన కాడటం లేదు. ఇలా అగ్రరాజ్యంలో అడుగు పెడుతోన్న వారి సంఖ్య దశాబ్దికాలంలో 8రెట్లు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. కేవలం 2022-23 విద్యాసంవత్సరంలోనే వీరి సంఖ్య 35 శాతం పెరిగింది. మరే దేశం కూడా భార తీయ విద్యార్థులను ఈ స్థాయిలో ఆకట్టు కోలేకపోతోందని ఇందుకు పలు కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు.భారత్‌లో ప్రముఖ విశ్వవిద్యాలయాల్లోసీటు సాధించడం కంటే అమెరికాలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందడం సులువుగా మారింది. ఇక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశాల ఆమోదం రేట 0.2శాతంగా ఉండగా అమెరికాలో పేరు గాంచిన హార్వర్డ్ యూనివర్సిటీ (3శాతం) ,మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో (4శాతం) అది కంగా ఉండటం గమనార్హం. సైన్స్, మ్యాథ్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో ఎక్కువ మంది ఉన్నత విద్యనభ్యసిస్తుండగా..యూజీ ప్రోగ్రామ్‌ల వైపు భారత్ మధ్యతరగతి యువత ఆసక్తి చూపడం క్రమంగా పెరుగుతోంది. దాదాపు 15 లక్షల మంది భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదు వుతున్నట్లు అంచనా.వీరిలో కెనడా,ఆస్ట్రేలియా బ్రిటన్ దేశాల వైపు అధికంగా చూస్తున్నప్పటికీ అగ్రరాజ్యంతో పోల్చితే తక్కువే. కేవలం ఆమె రికాలోనే ప్రస్తుతం 2,29,000 మంది చదు వుతున్నారు. ఒక్క 2022-23 విద్యా సంవ త్సరంలోనే ఈ సంఖ్య 35 శాతం పెరగడం గమనార్హం. ఆమెరికా యూనిర్సిటీల్లో ఇప్పటి వరకు చైనా విద్యార్థులే అధికశాతం ఉండగా.. తాజాగా భారత్ ఆ స్థానాన్ని భారత్ ఆస్థానాన్ని అధిగమించేలా దూసుకెళ్తోంది. గత నాలుగేళ్లుగా యనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, డల్లాస్‌లలో చైనా విద్యార్థుల సంఖ్య 1200 నుంచి 400లు పడిపోగా.. భారతీయ విద్యార్థుల సంఖ్యమాత్రం 3,000నుంచి 4,4000లకు పెరగడం స్పష్టమవుతోంది.అంతర్జాతీయ విద్యార్థుల తాకిడి భారీగా ట్యూషన్ ఫీజులు వసూలు చేసే అమె రికా కాలేజీలకు ఆర్థిక వనరులుగా మారుతోంది. దీంతో భారత్‌లోని టైర్ 3 పట్టణాలపై దృష్టి పెడుతోన్న అమెరికా విద్యా సంస్థలు విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నాచి వివిధ కార్యక్రమాల ద్వారా భారత్‌తో మరింత పెంచుకుంటున్నాయి.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:12/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 612984
2nd Prize Rs.7000/- 85217
3rd Prize Rs.3500/-
22120 23344 34545 38477 46439
49660 81765 89606 95133 95163
4th Prize Rs.200/-
0096 2697 4229 4825 5362 6473 6856
7016 7899 9047
5th Prize Rs.100/-
0166 2093 2630 2814 3199 3364 3820
4445 6825 7440
6th Prize Rs.50/-
0062 1244 2382 3613 5624 7218 9130
0102 1273 2400 3707 5671 7223 9180
0187 1379 2516 3766 5701 7238 9511
0190 1417 2600 3784 5869 7506 9742
0263 1431 2649 3900 6227 7660 9820
0444 1469 2749 4128 6354 7732 9826
0463 1562 2867 4199 6377 7733 9857
0741 1614 2965 4324 6563 7824 9863
0781 1902 3001 4631 6759 8328 9934
0789 1959 3004 4852 6773 8334 9954
0877 2019 3032 4854 6905 8446
0976 2039 3209 5222 7008 8719
1078 2052 3341 5390 7048 8726
1098 2055 3377 5428 7100 8794
1194 2251 3400 5518 7177 9009

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 434147
2nd Prize Rs.7000/- 12140
3rd Prize Rs.3500/-
17108 17896 41389 47508 55245
67917 75762 76256 77638 97116
4th Prize Rs.200/-
1791 2901 2903 2995 3486 4432 4654
6473 6896 7021
5th Prize Rs.100/-
0126 0896 1173 1924 3584 4799 5545
5708 7197 9061
6th Prize Rs.50/-
0016 2343 3594 5121 6058 7478 9343
0061 2786 3625 5349 6087 7818 9443
0070 2801 3861 5472 6145 7981 9489
0274 2884 3873 5634 6398 8046 9517
0306 2921 4042 5658 6505 8067 9577
0352 3018 4182 5730 6512 8101 9651
0542 3081 4261 5736 6541 8208 9690
0807 3123 4265 5763 6672 8213 9736
0965 3169 4388 5835 6785 8442 9844
1322 3206 4499 5851 6835 8561 9947
1809 3312 4553 5897 7136 8657
1881 3354 4596 5941 7149 8706
2133 3416 4615 5955 7289 8871
2200 3543 4667 6048 7430 8885
2276 3558 4904 6053 7473 9022

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:12/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 186755
2nd Prize Rs.7000/- 06008
3rd Prize Rs.3500/-
04114 06750 16506 36011 43251
44057 50140 64848 69866 79343
4th Prize Rs.200/-
0338 1607 1619 6292 7400 7582 7713
8033 8635 9454
5th Prize Rs.100/-
0116 0888 2094 5692 5824 6465 6918
7839 9053 9913
6th Prize Rs.50/-
0114 2136 3574 5311 6763 8119 9485
0142 2180 3658 5323 7031 8184 9579
0154 2306 3848 5396 7117 8306 9613
0360 2393 4116 5469 7188 8316 9643
0394 2431 4393 5546 7258 8537 9645
0466 2563 4413 5708 7290 8751 9646
0744 2588 4553 5769 7342 8767 9685
0861 2617 4566 5818 7386 8851 9817
0873 2695 4576 5850 7406 9007 9868
0928 2871 4698 5881 7472 9033 9951
0979 2872 4759 5997 7699 9117
0984 2904 4898 6103 7722 9233
1046 3025 4947 6296 7892 9293
1136 3126 5162 6441 7958 9379
1849 3305 5206 6645 7984 9467

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 541233
2nd Prize Rs.7000/- 78569
3rd Prize Rs.3500/-
13576 14878 15959 21650 36205
42816 49425 55479 88664 96935
4th Prize Rs.200/-
0729 2005 3127 4765 5252 5637 5957
7179 8521 9048
5th Prize Rs.100/-
0382 2467 2534 3453 4387 5116 7499
8973 9421 9713
6th Prize Rs.50/-
0007 1807 3267 4529 5978 7637 8660
0119 1828 3354 4839 6167 7709 8947
0136 1940 3494 4944 6192 7758 9021
0370 2104 3560 4970 6273 7889 9093
0374 2117 3562 5086 6319 7905 9436
0647 2126 3681 5138 6541 8045 9624
0738 2157 3703 5165 6563 8146 9672
0750 2575 3849 5346 6609 8220 9745
1061 2626 3955 5401 6710 8312 9749
1075 2967 4058 5467 6738 8313 9790
1436 2991 4252 5611 7051 8386
1443 3020 4430 5670 7069 8397
1674 3105 4458 5671 7498 8460
1747 3191 4477 5842 7510 8470
1773 3239 4493 5877 7525 8477

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 264349
2nd Prize Rs.7000/- 79859
3rd Prize Rs.3500/-
10592 19853 37956 53874 55534
59314 63454 69144 80838 85125
4th Prize Rs.200/-
2176 2262 2564 5921 6116 6213 6704
6735 7008 8619
5th Prize Rs.100/-
0817 1428 1957 2724 3479 4086 4150
4525 7433 9699
6th Prize Rs.50/-
0020 1829 3565 5063 5773 7132 8857
0133 1839 3648 5093 5944 7143 8861
0292 1877 3696 5103 5965 7486 8921
0443 1929 3966 5129 6148 7504 9026
0450 2073 4014 5235 6163 7576 9069
0539 2254 4050 5249 6438 7589 9166
0598 2404 4066 5384 6577 8066 9257
0643 2518 4182 5389 6614 8115 9567
0647 2706 4347 5483 6691 8136 9587
0681 2725 4474 5599 6800 8143 9750
0881 2944 4617 5612 6803 8353
0932 3019 4649 5613 6846 8431
1058 3366 4764 5632 7023 8502
1374 3430 4946 5654 7049 8545
1766 3491 5019 5770 7083 8593

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 725915
2nd Prize Rs.7000/- 33348
3rd Prize Rs.3500/-
02328 17094 24980 25907 40646
46412 59775 60558 73783 74742
4th Prize Rs.200/-
0737 1085 1306 3320 4046 5628 7809
7834 8428 9389
5th Prize Rs.100/-
0229 1337 1573 1843 3263 3588 4860
6584 7612 7893
6th Prize Rs.50/-
0158 1830 3023 4925 5651 7445 9083
0246 1847 3038 4937 5662 7628 9300
0353 1858 3063 4975 5726 7861 9324
0402 1862 3132 4996 6199 7970 9537
0409 2030 3212 5066 6559 8012 9581
0532 2065 3329 5109 6619 8195 9691
0650 2076 3383 5110 6650 8285 9781
1043 2288 3406 5159 6663 8375 9796
1078 2319 3577 5189 6725 8491 9938
1272 2348 3596 5302 6919 8515 9967
1454 2515 3610 5329 6987 8707
1535 2613 3936 5444 7010 8890
1574 2687 3971 5450 7092 8951
1738 2703 4718 5553 7196 8968
1817 2979 4793 5642 7338 9050

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:12/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 356169
2nd Prize Rs.7000/- 98316
3rd Prize Rs.3500/-
01141 02216 27884 61813 62085
62481 72037 81815 84132 86287
4th Prize Rs.200/-
1531 2261 2845 2976 3019 3488 4369
6934 7664 8716
5th Prize Rs.100/-
0000 0322 1723 3614 4358 5289 6501
6626 7354 7784
6th Prize Rs.50/-
0062 1424 2753 3921 5045 6532 8865
0231 1465 2909 3983 5292 6916 8959
0264 1504 2918 4000 5394 7045 9042
0384 1518 2956 4026 5479 7400 9297
0395 1525 3220 4098 5520 7407 9386
0422 1981 3524 4223 5538 7452 9467
0777 2076 3671 4254 5596 7666 9606
0881 2094 3692 4341 5845 7679 9661
0999 2130 3738 4520 5995 7836 9668
1050 2200 3749 4521 5999 7845 9882
1126 2276 3803 4614 6001 8121
1247 2346 3842 4657 6103 8604
1331 2348 3878 4727 6207 8676
1341 2701 3879 4809 6460 8805
1364 2734 3895 4845 6500 8854

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 625709
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
06878 08179 10348 13544 14514
35016 59229 61918 91525 92210
4th Prize Rs.200/-
0855 0971 2073 3043 4458 5497 5621
5957 6845 8957
5th Prize Rs.100/-
1239 3087 3116 7061 7217 7867 8137
8172 8879 9396
6th Prize Rs.50/-
0136 2434 3487 5653 7231 8648 9561
0164 2543 3617 5721 7268 8691 9570
0186 2574 3705 5726 7437 8727 9766
0216 2716 4221 5902 7487 8760 9835
0227 2863 4332 6005 7497 9112 9885
0458 2897 4375 6073 7528 9121 9926
0598 2916 4441 6128 7720 9136 9953
0653 2973 4583 6273 7768 9245 9956
0761 2992 4587 6421 7782 9247 9978
1005 3060 4606 6507 7828 9249 9992
1039 3086 4617 6746 7964 9263
1164 3167 4685 6813 7965 9339
1245 3172 5069 6841 8243 9386
1425 3441 5612 7091 8423 9395
2046 3468 5639 7183 8601 9451

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:12/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 725788
2nd Prize Rs.7000/- 65830
3rd Prize Rs.3500/-
01693 07063 18781 22501 30342
52829 66710 94330 95286 95529
4th Prize Rs.200/-
0468 0572 0739 0765 1940 3599 5993
6396 8757 8893
5th Prize Rs.100/-
0581 1072 1783 2223 2331 3388 4928
6080 7065 9553
6th Prize Rs.50/-
0155 1501 2843 4724 5845 7659 9178
0188 1521 2945 4803 5910 7707 9330
0228 1537 3132 4854 6188 7788 9390
0245 1651 3182 4879 6336 7792 9401
0271 1748 3375 4925 6590 8040 9559
0619 1985 3387 4943 6649 8068 9653
0648 2028 3590 4958 6732 8144 9690
0714 2059 3689 5262 6816 8246 9712
0749 2110 3894 5296 6991 8366 9775
1019 2136 4104 5311 7025 8736 9898
1045 2300 4179 5331 7038 8747
1199 2391 4398 5357 7124 8760
1227 2466 4616 5468 7274 8826
1261 2534 4671 5579 7352 8931
1340 2673 4708 5795 7620 9174

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 434647
2nd Prize Rs.7000/- 53708
3rd Prize Rs.3500/-
24788 31374 45124 48713 65278
69014 73666 77159 85549 88231
4th Prize Rs.200/-
0481 4170 5734 6010 6690 6917 7296
7551 8800 8834
5th Prize Rs.100/-
0291 0994 1259 3072 3774 4452 7114
8774 8840 8938
6th Prize Rs.50/-
0002 1727 3153 4426 6342 7575 9294
0180 1858 3237 4498 6418 7669 9502
0252 1863 3290 4642 6546 7900 9568
0470 1915 3352 4643 6556 7952 9571
0476 2272 3473 4799 6717 8025 9580
0667 2293 3482 4887 7030 8093 9591
1049 2451 3730 4941 7040 8264 9746
1078 2461 3780 4996 7044 8279 9768
1080 2527 3784 5083 7062 8306 9815
1094 2577 3802 5166 7098 8412 9941
1174 2590 3925 5200 7140 8602
1192 2785 4142 5389 7269 8767
1247 2815 4199 5500 7282 8788
1386 2859 4227 5596 7437 9164
1431 3152 4388 5667 7520 9242

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:12/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 948282
2nd Prize Rs.7000/- 83870
3rd Prize Rs.3500/-
15464 26823 37129 37651 48820
59582 61534 72592 83218 94555
4th Prize Rs.200/-
2456 3928 5159 5214 5319 6758 6770
6927 9319 9385
5th Prize Rs.100/-
0874 0898 1873 2715 3186 5824 5960
7002 8178 8221
6th Prize Rs.50/-
0021 1291 3246 5201 5975 7189 8913
0047 1440 3264 5227 6046 7355 9121
0053 1650 3276 5229 6054 7390 9398
0069 1932 3404 5311 6154 7672 9470
0168 1984 3890 5410 6172 7790 9489
0197 2294 3990 5484 6218 7816 9679
0271 2302 4188 5505 6510 7859 9704
0339 2481 4201 5541 6551 7984 9714
0618 2517 4308 5589 6755 8073 9773
0641 2677 4396 5622 6871 8409 9850
0719 2702 4421 5707 6931 8481
0725 2704 4470 5714 7047 8548
1039 2983 4700 5797 7060 8551
1120 2989 4805 5815 7102 8583
1162 3128 5186 5955 7164 8741

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 647895
2nd Prize Rs.7000/- 58678
3rd Prize Rs.3500/-
14603 25848 36570 47541 58234
69971 71170 82889 93612 93772
4th Prize Rs.200/-
0496 0838 0953 1601 3694 3724 4099
7233 8120 8960
5th Prize Rs.100/-
0333 3061 3783 4118 4367 6560 7281
7846 7978 9708
6th Prize Rs.50/-
0070 1275 3190 4728 5766 7461 8860
0140 1277 3247 4810 5839 7520 8917
0271 1292 3443 4978 6157 7615 9016
0306 1405 3552 5095 6187 7851 9070
0390 1452 3571 5108 6536 7875 9127
0427 1768 3637 5138 6829 8002 9170
0517 1774 3722 5297 7157 8134 9352
0817 1912 3896 5317 7169 8240 9428
0894 2065 3993 5408 7174 8298 9941
0905 2081 4098 5410 7188 8507 9969
0908 2296 4160 5418 7244 8523
0997 2377 4168 5563 7324 8604
1150 2381 4180 5603 7355 8779
1166 2635 4242 5615 7405 8783
1191 3020 4325 5703 7426 8830

# బాండ్ల వివరాల జాబితా సుప్రీంకు ఇచ్చిన ఎస్‌బిఐ

## 15 కల్లా ఇసి వెబ్‌సైట్‌లోకి

**న్యూఢిల్లీ, మార్చి 12:** సుప్రీం కోర్టుస్పష్టమైన ఆదే శాలు జారీచేయడంతో భారతీయ స్టేట్‌బ్యాంకు ఎన్నికల బాండ్ల వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. దీనితో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకల్లా ఎన్నికల సంఘం తన వైబ్‌సైట్‌లో ఈవివరాలన్నింటినీ పొందుపరచాలి. సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఎన్నికల సంఘం కూడా పనిచేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందుకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు పాటించినట్లుగా చెపుతూ ఎలాంటి పిటిషన్ దాఖలుచేయలేదు. అయితేబుధవారం ఇందుకు సంబంధించి పిటిషన్ వేస్తామని ఎస్‌బిఐ వర్గాలు తెలిపాయి. సుప్రీంకోర్టు ముందురోజే ఎస్‌బిఐకి అల్టిమేటమ్ ఇస్తూ 24గంటల్లోపు వివరాలను ఎన్నికల సంఘానికి అందచేయాలని, ఎన్నికల సంఘం కూడా ఆ బాండ్ల వివరాలను వెబ్‌సైట్ లో ప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు ఆదేశాలు పాటిం చకుంటే కోర్టుధిక్కారం కింద పరిగణించాల్సి ఉంటుందని జస్టిస్ డివై చంద్రచూడ్‌తోకూడిన ధర్మాసనం వెల్లడించింది. ఉద్దేశ్యపూర్వకంగానే కోర్టు ఉత్తర్వులు అమలుచేయడంలేదని, కోర్టుధిక్కారం విచారణచేస్తామని హెచ్చరించారు. తొలుత జూన్30వ తేదీవరకూ గడువు కోరినప్పటికీ గత 26 రోజులుగా ఏంచేస్తున్నట్లని సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. బ్యాంకు కోరిన గడువు సార్వత్రిక ఎన్నికలు ముగిసేంత వరకూ కోరింది.

ఎస్బీఐ ముంబయి బ్రాంచ్‌లో ఉన్న సీల్డ్‌కవర్‌ను తెరిచి ఇవ్వడానికి ఇంత గడువు దేనికని 24 గంటల్లో అందచేయాలని హెచ్చరించడంతో బ్యాంకు కదలక తప్పలేదు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల వ్యవస్థ చట్టవిరుద్ధమని, రాజ్యాంగ వ్యతిరేకమని సమాచార హక్కును కూడా కూడా ఉల్లంఘి స్తోందని సుప్రీం బెంచ్ బాండ్ల వ్యవస్థను రద్దుచే యాలని తీర్పునిచ్చింది. అలాగే ఎస్‌బిఐ ఈ బాండ్ల వివరాలను ఈనెల 6వ తేదీలోపు ప్రక టించాలని కోరింది. ఎన్నికల సంఘం కూడా 13వ తేదీకల్లా వెబ్‌సైట్‌లో పొందుపరచాలని కోరింది.

# ఏకకాలంలో అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలు జరగాలి

## జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీల విజ్ఞప్తి

**శ్రీనగర్, మార్చి 12:** జమ్ముకాశ్మీర్‌కేంద్ర పాలితప్రాంతంలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహణకు సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘంప్రతినిధిబృందం రాజకీయ పార్టీల అభిప్రాయాలను సేకరిస్తోంది. అసెంబ్లీతో కూడిన కేంద్ర పాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో ఇతర రాష్ట్రాలతోపాటే ఎన్నికలు నిర్వహిం చేందుకు సాధ్యాసాధ్యాలను ఎన్నికల కమిషనర్‌ప్రతినిధిబృందం పరిశీలనచేస్తోంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర ఎన్నికల అధికారులు శ్రీనగర్ ఇతర ప్రాంతాల్లో మూడోరోజులపాటు పర్యటించారు. నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, బిజెపి, సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీఇతర అధికారులతో కూడా చర్చలుజరిపారు.ఎన్‌సీ నేత నాసిర్ అస్లామ్ వాని మాట్లాడుతూ ఎన్నికలసంఘం పర్యటనను స్వాగతించారు. లోక్‌సభతోపాటు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధతపై చర్చించడం సంతోషకర పరిణామం అన్నారు. పదేళ్లుగా జమ్ముకాశ్మీర్‌ప్రజలు ప్రజాస్వామ్య హక్కులను నష్టపోతు న్నారని, కమిషన్ తమ వాదనను ఎంతో ఓర్పుతో విన్నదన్నారు. పిడిపి నేత గులామ్ నబీ లోనే హం జూరా మాట్లాడుతూ తమ పార్టీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించాలని కోరు తోందని అన్నారు. ఇదే అంశం ఎన్నికలసంఘానికి తెలిపినట్లు చెప్పారు. రాజకీయ పార్టీలతో సమావేశం తర్వాత ఎన్నికలసంఘం ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లను సమీక్షించారు. ఆతర్వాత జమ్ముకాశ్మీర్ సిఇఒ పికె పోల్ ఇతర నోడల్ అధికారులు, రాష్ట్రపోలీస్ అధికారులతో చర్చలుజరిపారు. బుధవారం కూడా జమ్ములో ఇదేవి ధంగా సమీక్షచేస్తారని ఎన్నికల సంఘం ప్రకటించింది. లోక్‌సభతోపాటే జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కూడా నిర్వహించాలని కోరుతున్నట్లురాజకీయ పార్టీలు ఇప్పటికే పట్టుబడుతున్న తరుణంలోఎ న్నికలసంఘం పర్యటనప్రాధాన్యత సంతరించుకుంది.

## వారం - వర్జ్యం

తేది: 13-03-2024,బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
చవితి రా 1:26 , అశ్విని సా 6:24
వ,ము 02:45 -4:13, 2) వ తె 3:24-4:54
దు:ము 12:02 - 12:50,
శుభసమయం ఉ.7:40-8:00,
రాహుకాలం - మ . 12:00-1:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. వస్త్ర లాభం.

**వృషభ:** దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.ధనలాభం పొందుతారు.

**మిథునం:**అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు.మౌనంగా ఉండటం మంచిది. సంగీతం ఆకర్షిస్తుంది.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు . పోటీ పరీక్షల్లో జాగ్రత్త అవసరం.

**సింహం:** మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలలో పూర్తి చేస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**వృశ్చికం:**ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** సంతాన సమస్యల నుండి బయటపడతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**మకరం :**దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం:**ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. పోటీ పరీక్షల్లో జాగ్రత్త అవసరం.

**మీనం :**సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నీ ఓటు నీ భవిష్యత్తు.. ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం

## ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి...
## కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ వీరరాఘవులు



ఓటు విలువను తెలియజేస్తున్న కెసీఎఫ్‌పీ కంపెనీ చైర్మన్ వీరరాఘవులు

**అంబాజీపేట,మార్చి 12,ప్రభాతవార్త.** ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధమని,ఓటు మన భవిష్యత్‌కు మంచి పునాదులు వేయడంతో పాటు,నీతివంతమైన నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పిస్తుందని కృషీవల కోకోనట్ ఫార్మర్స్,ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీరరాఘవులు అన్నారు.అంబాజీపేట కేసీఎఫ్‌పీ కంపెనీ కార్యాలయంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో కార్మిక,పరిశ్రమలశాఖ సహకారంతో కృషీవల కోకోనట్ ఫార్మర్స్,ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యంలో 'నీ ఓటు నీ భవిష్యత్.. ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం' అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కంపెనీ సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజరు పి.కె.పి.ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల నుండి చట్టసభల వరకు మంచి వ్యక్తులను ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశాన్ని ప్రజాస్వామ్యం మనకు కల్పించిం దన్నారు. ఓటుకు వెలకట్టి వక్రమార్గంలో చట్టసభలకు ఎన్నికైన వ్యక్తులు మనకు మంచి పరిపాలన అందించలేరన్నారు.ఓటును అమ్ము కుంటే మనల్ని మనమే అమ్ముకున్నట్లని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని కోల్పో తామన్నారు. ఓటును వినియోగించుకోవడం ప్రతీ పౌరుని హక్కుఅని,అది అవకాశవాదులకు వరంగా మారకుండా చూసుకోవాల్సి భాద్యత మనందరిపై ఉందని ప్రసాద్ అన్నారు.తహశీల్దారు జె.విమలా కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని,18ఏళ్ళు నిండిన యువతకు ఓటు హక్కును కల్పించేందుకు పోలింగ్ బూత్‌ల వారీగా ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహించామన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 70 నుండి 80 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని,పట్టణ ప్రాంతాలలో నివాశముండే ఎక్కువశాతం విద్యావంతులు, ఉద్యోగులు,పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలు పోలింగ్ డేను హాలీ డేగా వినియోగించుకుంటున్నారని, దాంతో పట్టణాలలో 50 శాతం ఓటింగ్ కూడా నమోదు కావడంలేదని పలువురు వక్తలు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమాజానికి మంచి మార్గం చూపాల్సిన విద్యావంతులే ఓటింగ్‌కు దూరంగా ఉండడం ప్రజాస్వామ్యానికి మంచిదికాదన్నారు.ఓటు హక్కు వినియోగంను ఎక్కువశాతం మంది విద్యావంతులే దుర్వినియోగం పరుస్తున్నారని. వారికే అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ఓటును వినియోగించుకునేలా చేయాలన్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు వేసే విదానాన్ని తహశీల్దారు విమలాకుమారి ట్రైల్‌రన్ నిర్వహించారు.కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్,వీవీప్యాడ్‌లు పని చేసే విదానాన్ని వివరించారు. పోలింగ్ బైత్‌లో ట్రైల్‌రన్ నిర్వహిస్తారని పోటీలో ఎంతమంది అభ్యర్థులుంటే అందరిచేతా ఒక్కొక్కరు 50 ఓట్లు వేయిస్తారని,అన్నీ సమానంగా వస్తేనే పోలింగ్ మొదలుపెడతారన్నారు.మన ఓటు ఏ గుర్తుపై వేసామో ఆ గుర్తు బ్యాలెట్ స్క్రీన్‌పై ఏడు సెకండ్ల పాటు కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట లేబర్ కమీషనర్ టి.నాగలక్ష్మి,కృషీవల కంపెనీ వైస్ చైర్మన్ దొంగ నాగేశ్వరరావు,డైరెక్టర్లు మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ,ఉప్పుగంటి బాస్కరరావు,అరిగెల బలరామమూర్తి,బొంతు గంగాధరరావు,నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయారావు,రవణం రాము, గూడాల ఫణి,సుంకర గణపతిరావు,క్రాప నాగ భూషణం, ఏడిద నాగబాబు,డిప్యూటీ తహశీల్దారు నాగ పద్మలక్ష్మి,వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే వారిని చట్టం వదిలి పెట్టదు

### - ఏపి సిఎం జగన్



**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** ఆడబిడ్డల గౌరవ ప్రతిష్టలకు,మర్యాదలకు భంగం కలిగించే వారిని చట్టం వదిలిపెట్టదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.సోషల్ మీడియా ట్రోలింగ్స్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న తెనాలికి చెందిన గీతాంజలి అంశం సీఎం జగన్ తీవ్రంగా స్పందించారు.గీతాంజలి ఇటీవల సీఎం జగన్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబానికి కలిగిన ప్రయోజనాన్ని వివరిస్తూ నేరుగా మీడియా సమావేశాల్లో మాట్లాడారు.దీంతో ఒక రాజకీయ పార్టీకి చెందిన సోషల్‌మీడియాకు చెందిన యువకులు నందిగామ,విజయవాడ కేంద్రాలుగా ఆమె అనుచిత పదజాలంతోను ,చిత్రాలతోను ట్రోలింగ్‌లు పెట్టారు.అత్యంత జుగుప్సకరంగా ఉన్న ఈ ట్రోలింగ్స్‌కు గీతాంజలి మానసిక క్షోభకు లోనయి ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.దాంతో ఆయన తీవ్రంగా స్పందించారు.కొంత భావోద్వేగానికి గురయ్యారు.ఈ ఘటన తనను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.ఈ ఘటనల్లో నిందితులను వదిలిపెట్టకూడదని పోలీసులను,సైబర్ క్రైమ్‌ను ఆదేశించారు.గీతాంజలి కుటుంబానికి ఆయన రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.ఆమె కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులను తక్షణం గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు.

# తిరుమల సమాచారం

## తెప్పోత్సవాలకు ముస్తాబవుతున్న పుష్కరిణి

### - పటిష్టంగా తెప్ప నిర్మాణం - పలు ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,మార్చి 12ప్రభాతవార్త:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయం సంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామ చంద్ర మూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపు చేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరి లాహిరిలో" అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణి నీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవ రోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు
. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుమలలో మార్చినెలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు
సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీ చేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.

## ఆన్‌లైన్‌లో జూన్ నెల ఆర్జితసేవ టిక్కెట్లు

### -19న ఎలక్ట్రానిక్ డిప్,22న వర్చువల్‌గా పంపిణీ

**తిరుమల,మార్చి 12ప్రభాతవార్త:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జూన్‌నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జిత సేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రానున్న జూన్ నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 19వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 21వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జిత సేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తోంది. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేయనుంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది.

## సామాన్యభక్తులకు తిరుపతిలోనే వసతి

### - నిర్మాణాల దిశగా అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలు

**ప్రభాతవార్త, తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ దేశవిదేశాల నుండి లక్షమందివరకు భక్తులు తరలివస్తున్నారు. వస్తున్న భక్తులకు వసతి సౌకర్యం మెరుగ్గా కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కూడా అవసరమైన ప్రణాళికలు రూపొందించుకుంటోంది. ఆ దిశగా వసతి సముదాయాలు నిర్మించేందుకు వడివడిగా అడుగులేస్తోంది. శేషాచలం కొండల్లో సప్తగిరులపై ఇక నూతన నిర్మాణాలు,భవనాల కట్టడాలు నిర్మించడం నిషేధం విధించిన నేపధ్యంలో తిరుపతిలో భక్తులకు అధునాతన సౌకర్యాలతో చక్కటి వసతి కల్పించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం తిరుపతి



రైల్వేస్టేషన్‌కు ఆనుకునే ఉన్న టిటిడి ఉచితసత్రాలు గోవిందరాజస్వామి, కోదండరామస్వామి సత్రాల భవనాలను పూర్తిగా పడగొట్టి వాటి స్థానంలో సుమారు 400కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతి సముదాయాలను నిర్మించాలని ఆలోచన చేశారు. దీనిపై టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ కీలకంగా చర్చించి ఆమోదించారు. తిరుపతిలో ఈ సత్రాలు ఎప్పుడో 70సంవత్సరాల క్రిందట నిర్మించడంతో పాతవి కావడం, కొన్ని గదులు, ప్రాంతం బాగా దెబ్బతినడంతో ఆ స్థానంలో కొత్తవి నిర్మించేందుకు టిటిడి సుముఖత చూపింది. ఒకేచోట దాదాపు 8వేలమంది భక్తులకు వసతి కల్పించేందుకు వసతిసముదాయాలు నిర్మించడం నిజంగా భక్తులకు వసతి కొరత తీరుతుందని భావిస్తున్నారు. పాతసత్రాలను పడగొట్టే పనులు మొదలయ్యాయి. త్వరగా పాతభవనాలను పడగొట్టి కొత్తవసతి సముదాయాల నిర్మాణాలకు పనులు చేపట్టే దిశగా కార్యాచరణ మొదలైంది.

**- రెండు బ్లాక్‌లుగా అచ్యుతం,శ్రీపథం:** తిరుపతిలో టిటిడి నిర్మించనున్న అచ్యుతం,శ్రీపథం వసతి సముదాయాలను రెండు బ్లాక్‌లుగా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. 7.04లక్షల చదరపు అడుగుల స్థలంలో 8 అంతస్థులతో నిర్మాణం చేపట్టనున్న వసతిసముదాయాల్లో మొదటి బ్లాక్‌లో రిసెప్షన్ కౌంటర్లు, ఎస్ఎస్‌డి టోకెన్ల కౌంటర్లు, రెండు రెస్టారెంట్లు, అన్నప్రసాదం ,యాత్రికులకు డార్మిటరీలు, సూట్‌గదులు, 540గదులు వరకు ఉండనున్నాయి. రెండవ బ్లాక్‌లోనూ ఇదే తరహాలో నిర్మాణం కానుంది. దాదాపు 8,200మంది భక్తులు వసతి పొందేలా ఈ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ పనులు మొదలైతే మూడేళ్ళలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి యోచన.



## ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించండి

### సిబిఐ కోర్టులో దస్తగిరి పిటిషన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి సీబీఐ కోర్టులో ప్రొటెక్షన్ పిటిషన్ దాఖలు చేసారు.తనకు ప్రాణ హానీ ఉందని,అందువలన రక్షణ కల్పించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో అభ్యర్ధించారు,తన కుటుంబానికి ఏపీ సీఎం జగన్,ఆయన సతీమణి భారతీ, అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి ,ఆయన కుమారుడు చైతన్యరెడ్డి నుంచి ప్రాణ హని ఉందని పిటిషన్ దాఖలు చేసారు.సీబీఐ కోర్టు విచారణ చేపట్టనుంది. ఇక దస్తగిరే హైకోర్టులో అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు చేయాలని మరో పిటిషన్ వేసారు.దస్తగిరి అప్రూవర్ పిటిషన్‌పై కోర్టులో వాదనలు ముగిసాయి. తనను నిందితునిగా కాకుండా సాక్షిగానే పరిగణించాలని పిటిషన్‌ను దస్తగిరి సీబీఐ కోర్టులో వేసారు. ఈ పిటిషన్‌ను విచారించిన సీబీఐ కోర్టు తీర్పు రిజర్వు చేసింది.

## ప్రతి ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

### - జిజియూలో మెడ్ యునైటెడ్ ఆసుపత్రి ప్రారంభం
### - చైతన్య సంస్థల చైర్మన్ చైతన్య రాజు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త :** తమ విద్యా సంస్థలలో పనిచేసే ప్రతీ ఉద్యోగి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జిజియు)లో మెడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైతన్య సంస్థల చైర్మన్ గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు సోమవారం ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం గైట్ విద్యా సంస్థలో ప్రాంగణంలో జిజియు ప్రో ఛాన్సలర్‌లు కె.శశికిరణ్ వర్మ, కే.రవికిరణ్ వర్మ, గైట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.లక్ష్మీ శశివర్మ పాల్గొన్న సమావేశంలో చైతన్య రాజు మాట్లాడుతూ ఆధునిక పరికరాలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మెడ్ యునైటెడ్ ఆసుపత్రి బలం అని చెప్పారు. తమ సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి ఆరోగ్య సంరక్షణతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కూడా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇక్కడ దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిజియు ఉద్యోగులు, విద్యార్థులు విద్యార్థులతో పాటు ఇతరులు కూడా ఈ ఆసుపత్రి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమలాపురంలోని కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రవికిరణ్ వర్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ యునైటెడ్ ఆసుపత్రిని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ ఆసుపత్రిలో టెలి మెడిసిన్ సదుపాయం అందుబాటులోకి తెచ్చామన్నారు. రోగులు తమ ఆరోగ్య సమస్యలపై అనుభవజ్ఞులైన వైద్యుల సలహాలను టెలిమెడిసిన్ ద్వారా పొందవచ్చని చెప్పారు.భవిష్యత్తులో మరిన్ని వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని రవికిరణ్ వర్మ ప్రకటించారు. జిజియు ప్రో ఛాన్సలర్ శశికిరణ్ వర్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎవరైనా అనుకోకుండా అనారోగ్యం బారిన పడితే ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం మేడ్ యునైటెడ్ ఆసుపత్రిని చైర్మన్ చైతన్య రాజు జనరల్ వార్డును, శశికిరణ్ వర్మ ఫార్మసీని, రవికిరణ్ వర్మ కన్సల్టేషన్ గదులను, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ పిఎంఎంఎస్ శర్మ ప్రత్యేక గదులను డైరెక్టర్ టీవీ ప్రసాద్ ప్రారంభించారు.

## నేటి నుంచి హంపీ ఎక్స్‌ప్రెస్‌కు అనంతలో స్టాపింగ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** తమ అవసరాలకై నిత్యం బెంగుళూరు, మైసూర్‌లకు రాకపోకలు సాగించే అనంతపురం వాసులకు/ప్రయాణికులకు సౌకర్యార్థం రైల్వే శాఖ, హుబ్లీ-మైసూర్-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస రైలు సర్వీసులకు నేటి (ఈ నెల 13 బుధవారం) నుంచి అనంతపురం పట్టణంలో రెండు నిమిషాల పాటు ప్రయోగాత్మకంగా స్టాపింగ్ హాల్టింగ్ కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. హుబ్లీ నుంచి మైసూర్ వెళ్లే నెంబర్ 16591 హంపీ ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో ప్రతిరోజు తెల్లవారుజామున 01-03/05 అనంతపురం నుంచి బయల్దేరి మైసూర్ వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో మైసూరు నుంచి హుబ్లీ వెళ్లే న ఎంబర్ 16592 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి రోజు తెల్లవారు జామున 02-08/10లకు అనంతపురం నుంచి బయల్దేరి హుబ్లీ వెళ్తు ంది. కాగా మిగిలిన రైల్వే స్టేషన్ల వేళల్లో ఎలాంటి మార్పు లేదని రైల్వే వర్గాలు తెలిపాయి.

## కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో వచ్చే విద్యాసంవత్సరానికి దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ.మార్చి12,ప్రభాతవార్త:** ఏపీలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 352 కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో(కేజీబీవీ) 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను దరఖాస్తులు మొదలయ్యాయి. 6,11వ తరగతుల్లో కొత్తగా ప్రవేశాలు,7,889 తరగతుల్లో మిగిలిన సీట్లును భర్తీ చేసేందుకు మార్చి12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. అనాధలు,బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్ (మధ్యలో బడిని మానివేసిన పిల్లలు).పేద, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు,కేజీబీవీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్లు స్వీకరిస్తారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.2 లక్షలు,పట్టణ ప్రాంతాల్లో రూ.1.4లక్షలు మించరాదు. మార్చి12 నుంచి ఏప్రిల్11 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆరు, ఏడు,ఎనిమిది,తొమ్మిదో తరగతుల విద్యార్థుల సెలక్షన్ జాబితా ఏప్రిల్15 నాటికి సిద్దమవుతుంది. ఏప్రిల్ 16 నుంచి 18 వరకు వెరిఫికేషన్ చేసి, ఏప్రిల్ 19న జాబితాను విడుదల చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్‌లో సమాచారం ఇస్తారు. ఏప్రిల్ 19 నుంచి 24 వరకు సంబంధిత కేజీబీవీల్లో ప్రిన్సిపాళ్ళ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేస్తారు.

## బంధుగణానికి శివపార్వతుల వీడ్కోలు

### - గిరిప్రదక్షిణకు పోటెత్తిన భక్తజనం


గిరిప్రదక్షిణకు వెళుతున్న స్వామి అమ్మవార్లు, పాల్గొన్న నాయకులు

**శ్రీకాళహస్తి, మార్చి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గిరిప్రదక్షిణ భక్తిశ్రద్దలతో జరిగింది. ధర్మకర్తల మండలి నియామకం రెండవసారి కూడా జరిగింది. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులతో కలసి నడుస్తుండగా సభ్యులుగా నియమించి పంతులు నాలుగుమాడావీధుల్లో రోడ్డుపై పూలు చల్లుకుంటూ ముందుకు సాగారు.

**పరవశించిన కైలాసగిరులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిసు న్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి మంగళవారం ముక్కంటీశుడు తన కళ్యాణానికి పిలుచుకోని వచ్చిన కైలాసగిరుల్లోని ముక్కోటిదేవతలను మళ్ళీ వదిలిపెట్టడానికి గిరిప్రదక్షిణ నిర్వహించారు.సంక్రాంతి సందర్భంగా కనుమపండుగ రోజు నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణను స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి పిలుపుగా అభివర్ణించారు.అలాగే శివరాత్రి తరువాత గిరిప్రదక్షిణను వివాహానికి వచ్చిన దేవతలను మళ్ళీ తీసుకెళ్ళి వదిలి పెట్టడమని అంటారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను ఎంతో ముచ్చటగా అలంకరించి రుద్రాక్ష పల్లకిలో ప్రతిష్ఠించారు. బోయిలు మోసుకుంటు,మేళాతాళాలు,తప్పెట్ల మోతతో గిరిప్రదక్షిణ ప్రారంభించారు.స్వామి అమ్మవార్లను ఎంతో చక్కగా అలంకరించారు. ఉత్సవాల్లో ప్రత్యేకాకర్షణ గిరిప్రదక్షిణం.ఈ ఉత్సవానికి పట్టణానికి చెందిన పలువురు హాజరౌతారు.సుమారు21 కిలోమీటర్లు దూరం నడిచి వెళ్ళే ఉత్సవానికి వేలాది మంది హాజరౌతారు. మనిషికి నడక ఎంతో ముఖ్య మంటారు. ఈ నేపధ్యం లో స్వామి అమ్మ వార్లతో కొం దరు ముం దు గానే మరి కొందరు కొండ చుట్టు సాగి స్తారు. ఇలా ఉదయం బయలుదేరి సాయంత్రం వరకు కొండల్లోని కోనల్లో గడుపుతూ వస్తారు. ముఖ్యంగా కొండచుట్టులో వేయిలింగాల కోన, దక్షిణకాళిమాత ఆలయానికి సంబందించి విశిష్టత ఉంది. కొండకోనల్లో గాలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందంటారు.ఈ ప్రదక్షిణంలో స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన కుటుంబసభ్యులు,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.వి.నాగేశ్వరరావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, విజయసారధి, సుదర్శనం నాయుడు, ఉభయదారులు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు గిరిప్రదక్షిణం సాగి రాత్రి శ్రీకాళహస్తి చేరుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం గిరిప్రదక్షిణం జరిగింది.ఈ సందర్భంగా అంజూరు వారి మండపం వద్ద ప్రతి ఏడాది మాతయ్య భక్తులకు బోయిలకు భోజనాలు చేశారు.

## రైల్వే అభివృద్ధే కేంద్ర సర్కార్ లక్ష్యం

### - రూ.85 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకు స్థాపనలు.. ప్రారంభోత్సవాలు..


గుంతకల్లులో జరిగిన వందేభారత్ రైళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** భారతీయ రైల్వేల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ పశ్చిమ రైల్వేలోని అహ్మదాబాద్ కేంద్రం ను ంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివృద్ది పనులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపనలు చేయడంతోపాటు వివిధ ప్రాంతాలలో తాజాగా ప్రవేశ పెట్టిన పది వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గంగాభవాని, అదనపు డిఆర్ఎం సుధాకర్, రైల్వే ఉన్నతాధికారులు వంగాచార్యులు, వీరయ్య, వైపి సింగ్, క్యాప్టల్ అరోరా, రామస్వామి, ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, బి.ఎస్.మిశ్రా, మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, బిజేపి నేతలు విశ్వనాథ్, బండారు క్రిష్ణమూర్తి, పసుపుల హరినాథ్, వనగొంది కిరణ్, గుర్రం సూర్య నారాయణ, మంజుల వేంకటేష్, రంగన్న, కేశన్న ప్రభుతులు మాట్లాడుతూ.. 2004-14 దశాబ్ద కాలంలో రైల్వే అభివృద్దిని, 2014-24 దశాబ్దాలకాలంలో రైల్వే శాఖ సాధించిన అభివృద్దిని, పురోగతిని విశ్లేషించాల్సిన పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను దేశ వ్యాప్తంగా ప్రవేశ పెడుతున్నా మన్నారు.

## మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేయాలి

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

### - కష్టపడేవారికి గుర్తింపు, సూపర్‌సిక్స్‌పథకాలకు విస్తృత ప్రచారం చేయాలి !!

**కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా పోటీ చేస్తాయని ఎన్నికల కోసం మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఎన్నికల్లో విజయానికి పని చేయాలని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు సూచించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు సుమారు 36వేలమందితో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తెదేపా,జనసేన, బిజెపి ప్రభుత్వం అధికారంలో రాగానే అమలు చేసే సూపర్ సిక్స్‌పథకాల గురించి మరింత విస్తృత ప్రచారం చేయాలని చంద్రబాబు పార్టీ శ్రేణులను ఆదేశించారు. ప్రజల్లో ఈ పథకాలపై ఎలాంటి స్పందన వస్తోందని అడిగి తెలుసుకున్నారు.

శ్రీ అంకాలమ్మ దేవాలయం
గోనుమూకులపల్లి (గ్రా), వి.యన్.పల్లి (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/312/2024-8 Dt: 26.02.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

వార్త

రేపటి భయాలను గురించి విచారిస్తూ కూచుంటే ఈనాటి ఆనందాలు చేజారిపోతాయి.

-డబ్ల్యు.ఎమర్సన్

# కాందిశీకులకు మేలు!

మేం ఏం చెపుతామో అదే చేస్తాం. నాలుగేళ్లలో మేం ఇచ్చిన హామీల్లో మూడు అమలుచేసాం అన్నట్లుగాఉంది ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ ధోరణులు. ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో రామమందిర నిర్మాణం ఒకటి అయితే జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం రద్దు రెండోది. ఇక మూడోది పౌరసత్వ సవరణ చట్టం అమలుకు తెస్తామని ప్రకటించిన ఎన్డీయే పాలకులు ఎన్నికలకుముందు హఠాత్తుగా అమలుకు తెచ్చారు. ఈవారంలోనే ఇందుకు సంబంధించిన గజిట్‌ను కూడా విడుదలచేసారు. 2014కు ముందు నివసించిన పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌ల నుంచి వలసవచ్చిన ముస్లిమేతర ప్రజలకోసం ఈ సవరణ చట్టాన్ని ఎన్నికలముందు అమలుకు తీసుకురావడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని ప్రత్యేకించి చెప్పాల్సినపనిలేదు. అబ్ కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదంతో ముందుకు పోతున్న ఎన్డీయే కూటమికి ఈ చట్టం అంతో ఇంతో మేలు చేస్తుందని నిస్సందేహంగా చెప్పాలి. పార్లమెంటులో ఆమోదం పొంది నాలుగేళ్లుగా మూలన పడి ఉన్న ఈ చట్టాన్ని హడావిడిగా ఇప్పుడు అమలుకు తెచ్చింది. ఈప్రకారం ఈమూడు దేశాలనుంచి వలసవచ్చి భారత్‌లో స్థిరపడిన కాందిశీకులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అదికూడా ఆన్‌లైన్‌ప్రక్రియ సత్వరమే జారీ చేసేవిధంగా ఏర్పాట్లు పూర్తిచేసింది. దీనివల్ల అధికారంలోని బిజెపి కూటమికి మరింతగా లాభంచేకూరుతుందని విశ్వసిస్తోంది. అక్రమ వలసలు కట్టడిచేయడంతోపాటు సుదీర్ఘకాలంగా ఇక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుని జీవిస్తున్న ముస్లిమేతరులు అంటే హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులకు నివాస అర్హతను కల్పిస్తోంది. వారు ఇకపై భారత పౌరసత్వం లభించడం వల్ల దేశంలో ఎక్కడికైనా రాకపోకలు సాగించుకోవచ్చు. ఆస్తులు కొనుగోలు చేసుకోవచ్చు. భారత్‌లో తప్ప మరెక్కడా ఆశ్రయం లభించనివారికి ఈచట్టం రక్షణ కల్పిస్తున్నట్లు కేంద్రం చెపుతూ వస్తోంది. వాస్తవానికి ఈ పౌరసత్వ సవరణ చట్టం 2019లోనే అమలుకు తీసుకురావాలని భావించారు. పెద్దఎత్తున నిరసనలు పెల్లుబికాయి. బిజెపియేతర రాష్ట్రాల్లోని అధికార పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అయితే పౌరసత్వ సవరణ బిల్లు, జనాభా రిజిస్టరు, జాతీయ పౌరపట్టికలను కూడా నిలిపివేసాయి. భారీఎత్తున నిరసనలు పెల్లుబికి రావడం, పైగా కరోనా మహమ్మారి దేశాన్ని అతలాకుతలం చేసినతరుణం కావడంతో అప్పట్లో ఈ బిల్లును అమలుకు తీసుకురాలేదు. నాలుగేళ్లుగా పెండింగ్‌లోనే ఉంది. ఎన్నికల ముందు ఒక్కసారిగా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం అమలులోకి తీసుకురావడం వెనుక ఓటుబ్యాంకు పెంచుకోడానికేనని విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతున్నా, మేం ఒకటి చెప్పామంటే అదిచేసి చూపిస్తాం అన్నట్లుగా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే సర్కారు అమలుకు తెచ్చింది. ఈదేశాల్లోని పౌరులు తమ దేశరాయబార కార్యాలయం నుంచి ఏదేని ధృవపత్రం. ఆదేశంలో జీవించిన పౌరులుగా ఏ ఒక్కపత్రం ఉన్నా సరిపోతుంది. దశాబ్దాలుగా భారత్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నట్లుగా ధృవీకరణ పత్రం ఉన్నా వారికి భారతీయ పౌరసత్వం లభిస్తుంది. కొత్తచట్టాన్ని ఒకసారి పరిశీలిస్తే పైనపేర్కొన్న మతాలవారు చట్టవ్యతిరేక వలస దారులుగా గుర్తించరు. అంతేకాకుండా భారతపౌరులుగా గుర్తించేందుకు వీలుగా వారిని 1946 విదేశీయుల చట్టం, 1920నాటి పాస్‌పోర్టు చట్టాలనుంచి మినహాయించారు. కొత్తగా తెచ్చిన సవరణ చట్టంప్రకారం చూస్తే వారికి దేశంలోని పౌరసత్వం ఇచ్చేందుకు 30జిల్లాల కలెక్టర్లు, తొమ్మిదిరాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు అధికారాలు ఉన్నాయి. అస్సాం, పశ్చిమబెంగాల్‌లలో పరిస్థితుల దృష్ట్యా అక్కడ అధికారాలు ఇవ్వలేదు. కాగా ఈదరఖాస్తులపై నిర్ణయాధికారం మాత్రం జనాభా గణనవిభాగం డైరెక్టర్‌కే ఉంటాయి. వలసదారులకోసం తెచ్చిన ప్రత్యేక చట్టంగా చెపుతున్న ఈ చట్టంలో ఇప్పటివరకూ 11 ఏళ్లపాటు స్థిరనివాసం ఉండాలి. ఇప్పుడు ఈమూడు దేశాలకు ఈ నిబంధనను కూడా సడలించి ఐదేళ్లకు కుదించారు. ఒకసారి పౌరసత్వం మంజూరైన తర్వాత అక్రమవలస దారులుగా వారిపై నమోదైన కేసులన్నింటినీ రద్దు చేస్తారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో చేర్చిన అస్సాం మేఘాలయ, మిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలు, బెంగాల్ ఈశాన్య సరిహద్దు నియంత్రణ 1973 చట్టం కింద నోటిఫైచేసిన ఇన్నర్‌లైన్‌కు ఈ సిఎఎను వర్తింప చేయబోమని ముందే ప్రకటించినా ఈప్రాంతాల్లో నిరసనలు మాత్రం తగ్గడంలేదు. ప్రత్యేకించి ముస్లిమేతర శరణార్థులు ఈ చట్టం అమలుపై హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ ముస్లిం వర్గాల్లో మాత్రం తీవ్ర నిరసన వ్యతిరేకత వెల్లడవుతుందన్నది నిర్వివాదాంశం. ఎంతభారీ బందోబస్తు ఏర్పాటు చేసినా ఈశాన్యంలోని రాష్ట్రాల్లో సిఎఎ ప్రతుల్ని కాల్చివేసిన సంఘటనలు ఉన్నాయి. హర్తాళ్ పాటించేందుకు బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా విపక్షాలు సిద్ధం అవుతున్నాయి. కేవలం ముస్లిమేతర వర్గాలకోసం మాత్రమే తెచ్చిన ఈచట్టంపై కొన్ని వర్గాలు ఇప్పటికీ ఆగ్రహంతోనే ఉన్నాయి. ఈ మూడు దేశాల నుంచి స్వాతంత్రోద్యమ కాలం నుంచే వలసవచ్చిన ముస్లిం జనాభా పరిస్థితి ఏమిటన్నది వారు ప్రశ్నిస్తున్నారు. మూడుదేశాల్లోని ముస్లిం కాందిశీకులకు కూడా ఈ చట్టాన్ని వర్తింపచేస్తే ఎన్డీయేకు వచ్చిన నష్టమేమిటన్న ప్రశ్నలకు ఇప్పుడు కేంద్రమే జవాబుదారీ అవుతుంది.



సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా, ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.

గోల్డ్‌స్మిత్



సోమరిలా, బలహీనంగా నూరేళ్లు బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.

అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## నమ్మకంపై దెబ్బ

ఎన్నికల ముంగిట్లో ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ తన పదవికి రాజీనామా చేయడంఆశ్చర్యకరం. ఇంకా మూడేళ్ల పదవీకాలం ఉండగా ముమ్మందు ప్రధాన ఎన్నికల అధికారిగా అయ్యే అవకాశం ఉండగా హఠాత్తుగా ఆయన వ్యక్తిగతకారణాలు చెప్పిరాజీనామా చేయడం అనుమానాస్పదం. ఇంకోవారంలో సాధారణ ఎన్నికలప్రక్రియ ప్రకటించబడుతున్న వేళ ముగ్గురు సభ్యుల కమిషన్‌లో ఒక్కరే మిగలడంఅసాధారణం. ఎన్నికల సన్నాహాలు ఊపందుకున్నాయి. ఇప్పుడు కొత్తగా ఇద్దరు సభ్యులుఎంపిక కావాలి. ఇద్దర్నీ ప్రభుత్వమే ఎన్నుకున్నట్ట వు తుంది. ఎందుకంటే ఆ ప్రక్రియలో న్యాయమూర్తి పాత్రను తొలగించి ప్రధాని, మరో కేంద్ర మంత్రి, ప్రతి పక్ష నాయకుడు ఉండేలా పార్లమెంటు చట్టం చేసింది. ముగ్గురు సెలక్టర్లలో ఇద్దరు అధికార పార్టీ వారే కనుక వారి మాట నెగ్గుతుంది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరంజిల్లా

## పివి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం ఒక మహామేధావి, దేశ ఆర్థిక సంస్కరణల ఆద్యుడు మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న పురస్కారంఇచ్చి అపూర్వంగా గౌరవించడం అత్యంత సంతోషదాయకం. ఇదేవిధంగా మన రాష్ట్రప్రభుత్వం ఆ తత్వవేత్త కాంస్య విగ్రహాలను డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ఆవరణలో శాసనసభ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసి గౌరవించాలి. బహుభాషావేత్త పివిని గౌరవించడం అంటే తెలంగాణముద్దుబిడ్డను మనమే గౌరవించుకోవడమే. ఈ విగ్రహాలు ఏర్పాటు చేయడం ద్వారా భవిష్యత్ తరానికి ఎల్లవేళలా గుర్తుగా ఉంటుంది. పి.వి కాంస్య విగ్రహాలను ట్యాంక్‌బండ్‌తోపాటు అన్నిజిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కూడా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయిన పల్లి

## అభివృద్ధి అంటే ఓటుబ్యాంకు కాదు

అభివృద్ధి అంటే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మనుషులను కుల,మత,ప్రాంతాలవారీగా విభజించడం కాదు. లేనివాళ్లకు ఇవ్వడం, ఉన్నవాళ్ల దగ్గర పన్నులు వసూలు చేయడం. కులాలుగా విభజించి, వారి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజలను విభజించి పరిపాలించడం బ్రిటిషువారి నైజం. ముందుగా విద్య,వైద్య, గృహ, సదుపాయాలు కల్పించడం ముఖ్యం.

-వి.వివేక్, విశాఖపట్నం

## వడ్డీల తగ్గింపుతో ద్రవ్యోల్బణం తగ్గదు

కేంద్రప్రభుత్వం ద్రవ్యోల్బణం పెరిగినప్పుడల్లా ధరల నియంత్రణ చర్యలు చేపట్టకుండా ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టు తరచుగా బ్యాంకు, పోస్టాఫీసుల్లో సామాన్యులు దాచుకున్న డిపాజిట్లపై ఇచ్చేవడ్డీలను తగ్గిస్తుంది. ఫలితంగా పెరిగిపోతున్న ధరలు, జీవన వ్యయంతో సతమతం అవుతున్న వీరికి మూలిగే నక్కమీద తాడిపండు పడినట్లుడిపాజిట్లపై తగ్గుతున్న ఆదాయం వల్ల మరొక నష్టం. అసలు ఈ ప్రభుత్వ సంస్థల్లో డబ్బుదాచుకునే వారిలో అత్యధిక శాతం ఎటువంటి ఆదాయం లేని, వ్యాపార వ్యవహారాలు తెలియని, స్థిరమైన ఆదాయం లేని సామాన్యులు, ప్రభుత్వ సంస్థల్లో రిటైరైన వారు, స్వచ్ఛంద పదవీ విరమణలు చేసిన పెన్షన్ సౌకర్యం లేని లక్షలాది మంది సీనియర్ సిటిజన్స్ ఉన్నారు. కనుక అటువంటివి నియంత్రించి, పొదు పుచేసుకునే వారిడిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచాలి.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

## ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాలి

వాతావరణంలో జరుగుతున్న విపరీతమైన మార్పుల కారణంగా కొన్నిదేశాల్లో తుఫానులు, కొన్నిదేశాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. భూమండల ఉష్ణతాపం ప్రమాదకర స్థాయిని దాటిపోయి కొద్ది సంవత్సరాల తర్వాత భూగర్భజలాలు ప్రమాదకర స్థాయికి పడిపోతాయని అంచనా వేస్తున్నారు. ముందస్తు ప్రణాళికలు కరవైదప్పిక అయినప్పుడు బావితవ్వుకునే సంస్కృతి పెరిగి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోలేక భూగర్భజలాల కోసం వంద అడుగులపైన బోర్లు తవ్వినా గుక్కెడు నీటి లభ్యత లేక, సాగునీటికి అవకాశమేలేక చాలాచోట్ల రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు, సామాన్యులు కిలోమీటర్ల కొద్దీ దూరంవెళ్లి తెచ్చుకుంటున్నారు. నీటిపొదుపు గురించి ప్రజలందరికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. నీటి వృధాను అరికట్టాలి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## ఎవరికి ఏదీ శాశ్వతం కాదు

కొన్ని ప్రభుత్వాలు తమపాలనాకాలంలో ఎడతెగని అప్పులు చేసి, ఎడాపెడా అక్రమార్జనలను చేసి, ఎన్నికల్లో పంచేసి మళ్లీ తామే రాజ్యాలు ఏలాలనే వ్యర్థ ప్రయత్నాలు చేస్తూ ప్రజలను గుడ్డి, చెవిటి వారిలా అంచనాలు వేస్తుంటారు. నేటి ఏలికల కన్నా ప్రజలు తెలివిగా ఆలోచిస్తున్నారు. ఎవరికి ఏదీ శాశ్వతం కాదని చాలా మంది తెలియదు. కనుక ప్రభుత్వాలు మనుగడ సాగించాలంటే ప్రజా సమస్యలను ముందుగా పరిష్కరించాలి.

-ఆర్.కె. మూర్తి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# 'నిధుల అవినీతి'కి కళ్లెం వేయలేమా?

**కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్య కర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం.**



డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

సమయం దాటినా ఈరోజువరకు ఎస్‌బిఐపై ఎలక్టోరల్ బాండ్ల వివరాలు అందించనందుకు 'ధిక్కార చర్యలు' తీసుకోవాలని కోరుతూ ఎన్జీవోస్ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ అండ్ కామన్ కాజ్ ప్రత్యేక పటిషన్‌ను దాఖలు చేసింది. దాఖలైన ఈ ప్రత్యేక పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఎలక్టోరల్ బాండ్ వివరాలను వెల్లడించడానికి మార్చి 4న ఎస్బిఐ వివిధ వనరుల నుండి డేటాను తిరిగి పొందడం, క్రాస్ రిఫరెన్స్ చేయడంలో సమయం తీసుకునే ప్రక్రియను ఉటంకిస్తూ ఎన్‌క్యాష్ చేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించడానికి జూన్ 30 వరకు పొడిగింపు కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే ఎలక్టోరల్ బాండ్‌ల విషయమై గత 26 రోజుల్లో మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?అని నిలదీసింది. మార్చి 12న పనివేళలు ముగిసేలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే మార్చి 15సాయంత్రం 5 గంటలలోపు సమాచారాన్ని తన అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచాలని కూడా సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్(ఈసి)ని కోరింది.ఎస్‌బిఐ సీల్డ్ కవర్‌ను తెరిచి, వివరాలను క్రోడీకరించి ఎన్నికల కమిషన్‌కు సమాచారం అందించాలి' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్దీవాలా,మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. లేకపోతే కోర్టు ధిక్కారంగా పరిగణించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్బిఐని హెచ్చరించింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేసిన ఎన్నికల బాండ్ల పథకంపై సుప్రీం కోర్టు కొరడా ఝుళిపించింది. ఆ పథకం రాజ్యాంగ విరుద్ధమని 15 ఫిబ్రవరి 2024న చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించింది. ఈ పథకం సమాచార హక్కును ఉల్లంఘిస్తున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యులుగల రాజ్యాంగ ధర్మాసనం ఏకాభిప్రాయ తీర్పులో స్పష్టం చేసింది.. ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలు ఉన్నాయి. కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా 'స్వచ్ఛందంగా' చెల్లించే చందాల సమాచారం గోప్యంగా ఉంచటం చెందుతుందా? తదనుగుణంగా ప్రజాప్రాతినిధ్య చట్టానికి, ఆదాయపు పన్ను చట్టానికి,కంపెనీల చట్టానికి చేసిన సవరణలు చెల్లుబాటు అవుతాయా? అనేది మొదటిది. ఇక రెండోది కార్పొరేట్లు రాజకీయ పార్టీలకు 'అపరిమితమైన' చందాలు సమర్పించుకోవడానికి సంబంధించి కంపెనీల చట్టానికి చేసిన మరోసవరణ రాజ్యాంగ బద్ధత గురించి, రెండు అంశాల్లోనూ పథకానికి ప్రతికూలంగానే ఈ కోర్టు తీర్పు వెలువడింది. పౌరులు తమ 'ఓటుహక్కును సమర్ధవంతంగా వినియోగించుకోవాలి అంటే రాజకీయ పార్టీలకు అందుతున్న నిధుల సమాచారం తెలుసుకోవడమనేది తప్పనిసరి అని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. కానీ ఈ పథకంలో పారదర్శకత లోపించడాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. రాజ్యాంగాల్లోని 19(1)(ఏ) అధికరణాన్ని ఇది స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది అని ఆయన తేల్చి చెప్పారు. పార్లమెంటు



ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈతీర్పు బిజెపికి పెద్ద చెంపదెబ్బేనని చెప్పాలి. అంతేకాక ఎస్బిఐ ఈ బాండ్ల జారిని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పైగా తీర్పు వెలువడే వరకు నగదుగా మార్చుకోని బాండ్లను పార్టీలు వెనక్కి తిరిగి ఇచ్చివేయాలని కూడా స్పష్టం చేసింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన 2019 ఏప్రిల్ 12 నుంచి మొత్తం అన్నిబాండ్ల వివరాలు సమర్పించాలని ఎస్బిఐని ఆదేశించింది. అదేవిధంగా,ఎలక్టోరల్ బాండ్ల ద్వారా నిధులు పొందిన రాజకీయ పార్టీల వివరాలను తెలపాలని పేర్కొంది. ఈ రెండు మార్చి 6వ తేదీలోగా జరగాలని గడువును కూడా విధించింది. నిర్ణీత పరిస్థితుల్లో కంపెనీలు రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చవచ్చునని కంపెనీల చట్టం (2013)లో 182వ నిబంధన అనుమతిస్తున్నది. అయితే 2017లో 'ఫైనాన్స్ చట్టానికి' సవరణలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం అనేక మినహాయింపులను అమలులోకి తెచ్చింది. వీటి ఆధారంగా 2018 నుంచి ఎలక్టోరల్ బాండ్ల పథకం అమలులోకి వచ్చింది. 2018 నుంచి 2022 మార్చి వరకు జారీ అయిన మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 57శాతం అంటే రూ.5,271 కోట్లు బిజెపికి వెళ్లాయి. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు 951 కోట్లు మాత్రమే దక్కాయి. అంటే పథకంలో ఉన్న మొగ్గను సూచిస్తుంది. రాజకీయ చందాలకు చట్టబద్ధమైన నిధులను నియంత్రిత బ్యాంకింగ్ మార్గాల ద్వారా సేకరించడాన్ని ప్రోత్సహిస్తున్నామని, చందాలు ఇచ్చుకునే వారు రాజకీయ వేధింపులకు గురికాకుండా ఉండేందుకు పేర్లను గోప్యంగా ఉంచడం అవసరమని ప్రభుత్వం చేసిన వాదనను ధర్మాసనం గతంలోనే తోసిపుచ్చింది. కంపెనీలు చందాలు ఇస్తున్నాయి అంటే బదులుగా ఏదైనా లబ్ధి పొందాలని ఆలోచన దాని వెనుక దాగి ఉండే అవకాశాలుంటాయని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అంటే ఇచ్చిపుచ్చుకునే ధోరణి (క్విడ్ ప్రోకో) ఇక్కడ పనిచేస్తుందని స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రక్రియకు ఈ ఇచ్చుకోవడం అనేది గొడ్డలిపెట్టు వంటిదని హెచ్చరించారు. బాండ్లు పారదర్శకతకు మసిపూస్తాయని గతంలో నవంబరులోనే ఈకేసు విచారణ సందర్భంగా ఆయన చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని చెప్పవచ్చు. పాలక పక్షంప్రాపకం కోసం పాకులాడని కార్పొరేట్ సంస్థ ఉంటుందా? అని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వంటి ఆర్థికవేత్తలు సందేహాలు వ్యక్తంచేయడం ఈ సందర్భంగా మనం గుర్తుంచుకోవాలి. కార్పొరేట్ చందాలపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతించదగిన పరిణామమే అయితే అసలు సమస్య ఎన్నికల వ్యయం, దాని వెనుక ఉండేటటు వంటి అవినీతి, వ్యక్తిగత చందాల ద్వారా అవినీతి జరగదనే గ్యారంటీ ఏమీ ఉండదనేది వాస్తవం. ఎన్నికల వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి, రాజకీయ పార్టీలు కార్యకర్తల చందాల మీద మాత్రమే ఆధారపడే రోజులు ఎప్పుడో పోయాయి. అదే విధంగా ఓటర్లందరూ విద్యావంతులై, అవినీతి గురించి చైతన్యం కలిగిన వారైతే పరిస్థితి వేరేగా ఉంటుంది.అటు అవినీతికి కళెం పడుతుంది. ఇటు ఎన్నికల వ్యయం తగ్గిపోతుంది. కానీ ప్రస్తుత నేపథ్యంలో అవినీతికి దారి తీసే లొసుగులను చక్కదిద్దడం తక్షణావసరం. అదే సమయంలో ఎన్నికల వ్యయాన్ని అవినీతిని తగ్గించేందుకు సాంకేతికతను వినియోగించడం తప్పనిసరి. ఆధార్‌కార్డుతో ఓటును అనుసంధానించడం వంటి సాంకేతిక చర్యలద్వారా దీనికి పరిష్కారం లభిస్తుందేమోచూడాలి. తగ్గించిన వ్యయాన్ని కూడా పార్టీలు చట్టబద్ధమైన మార్గంలో పొందేందుకు న్యాయమైన విధానాలను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ●

# మౌలిక సదుపాయాలు పెంచుతున్న ఎల్ఐసి

జి.కిషోర్ కుమార్

మై ఎల్ఐసి మై ఫ్రైడ్' అనే నినాదంతో మెగా బిజినెస్ డే పేరుతో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో మార్చి 13వ తేదీన దేశవ్యాప్తంగా లక్షలాది నూతన పాలసీలను ఒకే రోజు సమీకరించాలని 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంకల్పించింది. 75 సంవత్సరాల భారత గణతంత్ర సంబరాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్ఐసిలో ఉన్న 8 జోనల్ కార్యాలయాల పరిధిలో ప్రతి జోన్‌లో 75వేల నూతన పాలసీలను మార్చి 13వ తేదీన చేయించాలనే కార్యాచరణ చేపట్టడం జరిగింది. భారతదేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని సరళీకరించకపోతే భారతదేశంపై సూపర్ 301 ఆంక్షలు విధిస్తామని యూఎస్ వాణిజ్య ప్రతినిధి కార్లహిల్స్ మూడు దశాబ్దాల క్రితం చేసిన ప్రకటనల నుండి నేటి వరకుప్రభుత్వ బీమారంగాన్ని పరిరక్షించేందుకు, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి, ఆంక్షల నుంచి కాపాడుకునేందుకు సమరశీల పోరాట సంఘంగా 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ఉన్న పరిణతితో కూడిన రాజకీయ అవగాహన, సైద్ధాంతిక నిబద్ధత, ముందు చూపు సంస్థలో సాధించిన అనేక విజయాలకు పునాది. ముఖ్యంగా కేంద్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ బీమా రంగంపై దాడి అధికమైనది. 2014 వరకు 26 శాతానికే పరిమితమైన విదేశీ పెట్టుబడిని 2015 నాటికి 49 శాతానికి పెంచారు. 2021లో బిజెపి ప్రభుత్వం దానిని 74 శాతానికి పెంచింది. గత దశాబ్దకాలంగా జాతీయ బీమారంగాన్ని బలహీనపరిచేందుకు ప్రైవేట్ బీమారంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పూనుకుంది. ప్రతికూల ఆర్థిక పరిస్థితులలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోటీని ఎదుర్కొని ఇప్పటికీ జీవిత బీమా మార్కెట్‌లో పాలసీలలో 71.76 శాతం, ప్రీమియం ఆదాయంలో 62.58 శాతం మార్కెట్ షేర్‌తో లీడర్‌గా కొనసాగుతున్న ప్రభుత్వరంగ ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు ప్రైవేట్ బీమా కంపెనీలను ప్రోత్సహించేవిగా ఉంటున్నాయి. వీటి నుంచి జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రభుత్వ బీమా రంగ ప్రాధాన్యతను, ఎల్ఐసి పాలసీలకున్న ప్రభుత్వ గ్యారంటీను,ప్రజల పొదుపును ఎల్ఐసి కల్పిస్తున్న రక్షణ వంటి అంశాలు మరింత విస్తృతంగా ప్రజలకు వివరించాలి.దేశంలో బ్యాంక్ డిపాజిట్ల తర్వాత ప్రజలు పొదుపు చేసేది అత్యధిక శాతం లైఫ్ ఇన్సూరెన్స్ రంగంలోనే. ఇది దేశీయ మొత్తం పొదుపులో 52లక్షల కోట్లుగా అంటే సుమారు 17.2శాతంగా ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా ప్రభుత్వరంగ ఎల్ఐసి 5.64 లక్షల కోట్లతో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. 2023 సంవత్సరానికి 'ఫార్చ్యూన్ గ్లోబల్-500'జాబితాలో 107వస్థానాన్ని 2024 సంవత్సరంలో అంతర్జాతీయంగా బలమైన బ్రాండ్‌ల జాబితాలో 23వస్థానాన్ని భారతదేశ ఫార్చ్యూన్-500 కంపెనీలలో 3వస్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రపంచంలోనే 4వ అతిపెద్ద లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థగా ఎల్ఐసి ఆవిష్కృతమైంది. 31 మార్చి 2023 నాటికి దేశ ఆర్థికరంగాభివృద్ధికి ప్రజల శ్రేయస్సుకోసం 43,97,204.59 కోట్ల రూపాయల నిధులను పెట్టుబడులుగా ఉంచింది. ఎల్ఐసి మొత్తం పెట్టుబడులలో 17,49,886 కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలుగాను, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల, ప్రభుత్వ ఇతర గ్యారెంటీ 10,68,013 కోట్లు, హౌసింగ్ ప్రాజెక్టుల్లో 73,583 కోట్లు, విద్యుత్ రంగంలో 1,14,329 కోట్లు,నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధికి 696 కోట్లు, రహదారులు, పోర్టులు,బ్రిడ్జిలు,రైల్వేల అభివృద్ధికి 82,136 కోట్లు, టెలికం, ఇతర రంగాల అభివృద్ధికి 48,672 కోట్లు మొత్తంగా 31.03.2023 నాటికి 31,37,315 కోట్లు దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించడం అభినందనీయం.అన్ని వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఉండేలా 38రకాల ఆకర్షణీయమైన పథకాలను కలిగి ఉన్న ఎల్ఐసి, ఇటీవల కాలంలో ప్రజల ఆకాంక్షల మేరకు మరిన్ని నూతన పథకాల రూపకల్పనతో ముందుకు సాగుతోంది. వివిధ రకాల పథకాల కలయిక, పాలసీదారులకు నచ్చేవిధంగా నూతన పథకాలను ప్రవేశపెట్టడం, మెరుగైన సేవలందించడానికి డిజిటల్ టెక్నాలజీ వినియోగం,13 లక్షల74వేల మంది సుశిక్షితులైన ఏజెంట్ మిత్రుల ద్వారా ఎల్ఐసి పథకాల పంపిణీపెట్టుబడులపై నాణ్యతతో కూడిన లాభాలు, నియంత్రణా వ్యవస్థల మార్పుకు తగినట్టుగా ఆర్గనైజేషన్ తీర్చిదిద్దే వ్యూహాలపై దృష్టి పెట్టడం కొనసాగుతోంది. దేశం మొత్తం పొదుపులో జీవిత బీమాను 3వ అతిపెద్ద పొదుపుసాధనంగా తీర్చిదిద్దిన ఘనత ఆరుదశాబ్దాలపైగా ప్రభుత్వరంగ ఎల్ఐసి చేసిన అవిరళ కృషిలో భాగమే. ●





# ఇంకా ఆధిపత్యధోరణి తగ్గని అమెరికా

కనుమ ఎల్లారెడ్డి

ఈ విశ్వంలోనే అమెరికా అత్యంత బలోపేతమైన దేశం అటు సాంకేతిక పరిజ్ఞానం లోను, ఇటు సైనిక సంపత్తిలోనూ తిరుగులేనిది. అంతరిక్షంలో ప్రయోగాలు ఏ దేశానికి సాధ్యం కాని కార్యాలను చేపట్టి విజయం సాధించటం అమెరికా సొత్తు. విశ్వమంతా ఏకమైనా అమెరికా కించిత్ కూడా తొణకదు. ఆ మాటకొస్తే ఏ దేశం కూడా దాని ముందు నిలవడానికి కూడా సాహసించదు. మాటలతో, విమర్శలతో అమెరికాపై దాడిచేస్తుంటాయే కాని ప్రత్యక్షంగా ఏమి చేయజాలవు. ఖండాలు ఏకమైన దుర్భేధ్యమైనా దాని కోట బీటలు వారదు. అమెరికా పౌరులకు కాని ఆమెరికాను సందర్శించడానికి వచ్చిన విదేశీ పౌరులకు కాని నష్టం వాటిల్లితే తగిన చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా అమెరికా పౌరులకు ఇతర దేశాల నుంచి పొరపాటున ఏమైనా జరిగితే మాత్రం దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే పౌరులు భయభక్తులతో నడుచుకుంటారు. దేశాలను పైకి తేవాలన్నా అధఃపాతాళానికి తొక్కాలన్నా అది అమెరికాకే సాధ్యం. అందునిమిత్తం ఏదేశం కూడా అమెరికాతో పోరు సల్పడానికి సిద్ధంగా ఉండవు.ఒకవేళ ఏదైనా అమెరికాకు నష్టం వాటిల్లితే మాత్రం దాని పర్యవసానాలు తీవ్రాతితీవ్రం. ఉదాహరణకు జపాన్ ఉండబట్టలేక అమెరికాలోని పెరల్ హార్బర్‌పై దాడిచేసి చంకలు గుద్దుకుంటుంటే అమెరికా వేచి చూసింది. ఆదేశంలోని హీరోషిమ, నాగసాకి పై బాంబు దాడిచేసి, అమెరికా అంటే ఏమిటో రుచి చూపించింది. ఇప్పటికీ ఆ దాడిని చూసి, ఆ సంఘటన గుర్తుకు వచ్చి,ఆనాటి సన్నివేశాలను చూసి జపాన్ భీతిల్లి పోతోంది. అయితే జపాన్ పునర్నిర్మాణం కష్టం అనుకుంటున్న తరుణంలో, ఎవరికీ సాధ్యంకాని రీతిలో జపాన్ ప్రజలు కష్టపడి, తమ శక్తిసామర్థ్యాలను సాంకేతికతను అందిపుచ్చుకుని జపాన్‌ను ఒక అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దారు. అంటే అక్కడి ప్రజల నేర్పరితనం అటువంటిది. అమెరికా చేసిన గాయాలు ఇంకా మానిపోలేదు. అందుకే ఇప్పటికీ ఆమెరికాను పల్లెత్తు మాట జపాన్ అనదు అనలేదు కూడా. జపాన్ దారిలోనే ఎన్నోదేశాలు ఉన్నాయి. అమెరికాను ఏ దేశం కూడా కలలో కూడా దెబ్బ తీయలేదు. ఆసియా ఖండంలో చైనా, భారత్ పెద్ద దేశాలు అయినా అమెరికాతో సయోధ్యనే పెంచుకుంటున్నాయి.చైనా కొంచెం విర్రవీగి అది మాటల వరకే ఆ కోవలోకి ఉత్తర కొరియా కూడా వస్తుంది. చైనా,ఉత్తరకొరియా ఏకమైనా అమెరికా ముందు నిలవలేవు. ఆ సంగతివాటికి కూడా తెలుసు. అందుకే పాక్ ఈ రెండు దేశాల పంచన చేరుతుంది.అటు అమెరికాతో కూడా స్నేహం పెంచుకుంటుం ది. ఒకప్పుడు అమెరికాను ఎదుర్కోవాలి అంటే సోవియెట్ రష్యానే ధీటు అనే పేరు వినపడింది. అప్పట్లో ఆమెరికా, రష్యా కొన్ని ధీటైన కార్యకలాపాలు చేశాయి.ద్విధ్రువ ప్రపంచం అనేవిధంగా అమెరికాఉంటే, సామ్యవాద దేశంగా కమ్యూనిస్టు దేశంగా రష్యా రూపాంతరం చెందాయి. ఆ తరుణంలో అమెరికా పంచన కొన్ని దేశాలు, రష్యా పంచన కొన్ని దేశాలు చేరడం మొదలు పెట్టాయి. ఇక ఇండియా వంతువచ్చేసరికి అప్పటి నెహ్రూ అలీన విధానం ప్రకటించారు. దీనినే 'నామ్' అంటాం.తటస్థ విధానం అనుసరిస్తాం అన్నాడు.పాక్ విషయానికి వస్తే అది జిత్తుల మారి వైఖరి అనుసరించిందని చెప్పవచ్చు. అమె రికా,రష్యా వత్తిడి చేయడంతో అది గోడమీద పిల్లివాటం ప్రదర్శించింది. అది చూసి ఇండియా పాక్‌కు తెలుపు ఏదో నలుపు ఏదో తెలియని కబోది పాత్రను పోషించింది. అని వ్యంగ్యంగా అనడంతో పాక్ అమెరికా వైపు దూకేసింది. అప్పటినుంచి వాటి స్నేహంమొదలైయింది. ఈ తరుణంలో అంతర్జాతీయ రాజకీయాలు మారిపోయాయి.రష్యా, భారత్‌ల మధ్య అపురూప స్నేహం ఏర్పడటం, రష్యాకు బాసటగా భారత్, భారత్‌కు బాసటగా రష్యానిలిచాయి. ఇదే అదనుగా పాక్, అమెరికా బంధం బలపడింది.అనేక శిఖరాగ్ర సమావేశాలలో కాశ్మీర్‌మాదే అనే తప్పుడు మాటను తీసుకువచ్చి అదే పాట పాడుతోంది. ఇదంతా అమెరికా తన పక్షం ఉందనే మిషతో సాగింది.పాక్‌లో ఉగ్రవాదం పెట్రేగి పోవడంతో అదిభారత్‌పై నెట్టాలి అనిచూసి భంగపడింది. ఇదంతా అమెరికా గమనించింది. పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా అయింది. అప్పుడప్పుడు చైనా, భారత్‌ను కవ్విస్తుండటంతో పాక్, చైనాకు దగ్గర అయింది. ఇప్పుడిప్పుడే ఉత్తర కొరియా, చైనా,రష్యా దగ్గరై అమెరికా ప్రభావం తగ్గించాలని చూశాయి.కాని అది సాధ్యపడలేదు.ఫ్రాన్స్,బ్రిటన్, జర్మనీ, బెల్జియం మొదలగు బలమైన దేశాలు అమెరికాకే మద్దతు.ఒక్క ఆసియాలో మాత్రం చైనా పాక్ దేశాలు ఒకటయితే భారత్, అమెరికా స్నేహం బలపడింది. అమెరికా, భారత్‌కు తోడు అవడంతో పాక్ మెల్లగా అమెరికా దగ్గర చేరింది. ఏనాడూ ఒకటికాని చైనా, ఉత్తరకొరియా,రష్యాలు కొన్నికొన్ని సందర్భాల్లో వాటి వైఖరి నచ్చక మిన్నకుండిపోయాయి.ఈదిశలో రష్యా,ఉక్రెయిన్ యుద్ధం సంభవించడం,ఉక్రెన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా, చేస్తుండటంతో,ఉక్రెయిన్ లొంగక ధీటుగా పోరాటం చేయడం ఆశ్చర్యం కలిగించింది.అమెరికా ఆయుధ సంపత్తి చూసి ఉక్రెన్ రెచ్చిపోతోంది.రష్యాకు అదే మింగుడు పడటంలేదు.అమెరికా ఆయుధాల ముందు రష్యా ఆయుధాలు డీలపడ్డాయి. ఉక్రెయిన్ తీవ్రంగా ప్రతిఘటిస్తూ ఉండటంతో పరోక్షంగా అమెరికాదే పై చేయి అనిపిస్తోంది. ఈ యుద్ధం అంతాచైనా, ఇటు ఉత్తర కొరియా గమనిస్తూ ఉన్నాయి. ఉక్రెన్‌కు అమెరికా క్షిపిణులు,ఆయుధాలు, డ్రోన్లు వచ్చిచేరడంతో యుద్ధం భీకరంగా సాగుతోంది. అందుకే చైనా, ఉత్తర కొరియాలు అమెరికాపై దాడిచేయకుండా కేవలం మాటల తూట ద్వారా దాడి చేస్తూ ఆనందిస్తున్నాయి. అమెరికా తలచుకుంటే ఉక్రెయిన్‌దే పైచేయి అవుతుంది కానీ రష్యాకింద కొన్ని దేశాలుచేరి అమెరికాపై దాడి చేయవచ్చు. కాని అమెరికాతో పెట్టుకుంటే కోలుకోలేని స్థితిలో ఉంటామని ఆయా దేశాలు గ్రహించి ఉండవచ్చు. అందునిమిత్తమే చైనా,ఉత్తర కొరియాలు కూడా మౌనంగా వుండిపోయాయి. అమెరికాతో పెట్టుకుంటే నాశనమే తప్పా ప్రయోజనం ఉండదు. ఎంతసేపు స్నేహ వైఖరితో సాగించాల్సిందే. ఒకవేళ ఆమెరికాను ఏకాకి చేయాలి అన్నా ఏ దేశంముందుకురాదు. ఏదేశానికి లేని క్షిపిణులు, డ్రోన్లు, బాంబులు వీటికితోడు అత్యద్భుత టెక్నికల్ నేపథ్యం, మంచి నెట్‌వర్క్ అమెరికాకు సొంతం. అందరూ అంటారు అమెరికాతో పెట్టుకుంటే వినాశనమేనని. ఇటువంటి వ్యాఖ్యనే అమెరికా అధ్యక్షుడు బైడెన్ కూడా 'అమెరికాపౌరులకు ఎవరైనా,ఏదేశమైనానష్టం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు' ఈమాటలు సత్యం. ●

# హర్యానా సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా

కొత్త సిఎంగా నాయిబ్‌సింగ్ సైనీ ముఖ్యమంత్రిగా రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం

ఒబిసి తెగకు ప్రాధాన్యమిచ్చిన బిజెపి హైకమాండ్



**చండీఘర్, మార్చి 12:** హర్యానాలో బిజెపి రాజకీయాలు హటాత్తుగా మారిపోయాయి. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకతను గమనించిన బిజెపి హైకమాండ్ హటాత్తుగా ముఖ్యమంత్రిని మార్చేసింది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మనోహర్‌లాల్ ఖట్టర్ రాజీనామా చేసారు. ఆయన మంత్రివర్గం కూడా రాజీనామాలను గవర్నర్‌కు అందచేసింది. రైతు ఆందోళనలు సర్దుబాటుచేయడంలో వైఫల్యంతో పాటు దుష్యంత్ చౌతాలతో పొడసూపిన అభిప్రాయ బేధాలు, ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండటాన్ని బిజెపి హైకమాండ్‌తీవ్రంగా పరిగణించింది. ఈపరిణామాలు రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తాయని భావిస్తూ వెంటనే ముఖ్యమంత్రిని మార్చేసింది. హర్యానాలో ఎనిమిదిశాతం జనాభా ఉన్న సైని తెగను ఆకట్టుకునేందుకు బిజెపిలోనే ఉన్న ఒబిసి నేత, హర్యానా బిజెపి అధ్యక్షుడు నాయిబ్‌సింగ్ సైనీని ఎంపికచేసింది. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఆయన మంత్రివర్గం తమతమ రాజీనామాలు సమర్పించిన తర్వాత ఈపరిణామాలు వేగంగా ముందుకు కదిలాయి. సైనీ సాయంత్రం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు. సైనీ ప్రస్తుతం కురుక్షేత్ర ఎంపిగా ఉన్నారు. రాష్ట్ర బిజెపి శాసనసభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు సుభాష్ సుధా, జెపి దలాల్‌లు నాయకుని ఎంపిక సమాచారం మీడియాకు వెల్లడించారు. మనోహర్‌లాల్ ఖట్టర్‌కు అత్యంత సన్నిహితుడిగా సైనీకి పేరుంది. ఈ ఏడాది అక్టోబరులోనే ఖట్టర్ పదవీకాలం పూర్తి కానుంది. అయినా కూడా బిజెపి హైకమాండ్ సీఎంనున బదలాయించాలని బలంగా విశ్వసించింది. గత ఏడాది అక్టోబరులోనే బిజెపి హైకమాండ్ ఒబిసి నాయకుడిగా ఉన్న సైనిని పార్టీ యూనిట్ చీఫ్‌గా నియమించింది. ఓప్రకాష్ ధంకర్‌స్థానంలో సైనీ బిజెపి రాష్ట్రచీఫ్‌గా పని చేసారు. బిజెపి, జెజెపి కూటమిలో అభిప్రాయ బేధాలు పెరిగాయి. సీట్ల ఎంపికపరంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అభిప్రాయబేధాలు మరింతపెరిగాయి. రాష్ట్రంలో బలీయంగా ఉన్న జాట్ మద్దతుతోనే బిజెపికి ఇప్పటివరకూ సానుకూలం అయింది. అయితే వీరి ఓట్లు ఇపుడు కాంగ్రెస్; జెజెపి, ఐఎన్‌ఎల్‌డిలమధ్య చీలిపోయాయి. అందువల్లనే సైనీ తెగకు చెందిన ఒబిసి నేతను ఎంపికచేసి ఆ చీలిక ప్రభావం రాకుండా జాగ్రత్తపడింది. హర్యానాలోని ఉత్తర జిల్లాలు అంబాలా, కురుక్షేత్ర, హిసార్ మరికొన్ని జిల్లాల్లో సైనీ తెగ ప్రభావం అధికంగా ఉంటుంది. ఖట్టర్‌కేబినెట్‌లోకూడా సైనీ 2014, 2019 మధ్యకాలంలో మంత్రిగాపనిచేసారు. 2019లో లోక్‌సభకు కురుక్షేత్రనుంచి ఎన్నికయ్యారు. బిజెపిలో సైనీ అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చారు. జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర బిజెపి కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శిగా చేసారు. బిజెపి జిల్లా యూత్‌వింగ్‌కు 2002లో ప్రధాన కార్యదర్శిగాపనిచేసారు. అంబాలా జిల్లాకు అధ్యక్షుడుగా ఎక్కువ కాలం కొనసాగారు. 2014లో నారాయణ్‌ఘర్ అసెంబ్లీ స్థానం నుంచి గెలిచారు. మొదటిసారి బిజెపి రాష్ట్రంలో పాలన పగ్గాలుచేపట్టిన ప్రభుత్వంలో సైని ఉన్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో సైనీ తన కాంగ్రెస్ ప్రత్యర్థి నిర్మల్‌సింగ్‌పై కురుక్షేత్ర స్థానంలో పోటీచేసి 3,84,591 ఓట్ల తేడాతో గెలిచారు.

అనంతరం రాష్ట్రగవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరడం, రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో సైనీ ముఖ్యమంత్రిగాప్రమాణం చేయడం జరిగిపోయాయి. బిజెపి నాయకులు కన్వర్‌పాల్, మూల్‌చంద్‌శర్మలు కూడా హర్యానా మంత్రులుగా ప్రమాణం చేసారు. మొత్తం నలుగురు బిజెపి ఎమ్మెల్యేలు ఒక స్వతంత్ర ఎమ్మెల్యే మంత్రులుగా ప్రమాణంచేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ మంత్రి అర్జున్ ముండా, బిజెపి జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్‌లు కూడా పాల్గొన్నారు.

# నేను అధికారంలోకి రాగానే.. ఆ 'బందీ'లను విడిపిస్తా: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 12:** 2021లో కేపిటల్ హిల్‌పై జరిగిన దాడిలో భాగమై జైలుకెళ్లిన వారిని విడిపిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మరోసారి ఎన్నికైతే తాను తీసుకునే మొదటి చర్యల్లో అదీ ఒకటని వెల్లడించారు. ఈ సందర్భంగా జైలు శిక్ష అనుభవిస్తోన్న వారిని బందీలు అని అభివర్ణించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. 'సరిహద్దులను మూసివేయడం, అన్యాయంగా జైల్లో ఉంచిన జనవరి 6 బందీలను విడిపించడం మీ తదుపరి అధ్యక్షుడిగా నేను తీసుకునే తొలి నిర్ణయాలు' అని ప్రజలనుద్దేశించి పేర్కొన్నారు. 2021 జనవరి 6న ట్రంప్ తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించిన కొద్ది గంటలకే అమెరికా కేపిటల్ భవనంపై భీకర దాడి జరిగిన విషయం విదితమే. బైడెన్ విజయాన్ని ధ్రువీకరించేందుకు కాంగ్రెస్ సమావేశమైన వేళ, వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు భవనంలోకి దూసుకెళ్లారు. ఈ ఘటన యావత్ ప్రపంచాన్ని దాగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కేసులో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. కానీ ట్రంప్ వాటిని తోసిపుచ్చారు. ఉద్దేశపూర్వకంగానే డెమోక్రాట్లు తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఆ రోజు దాడిలో పాల్గొన్నవారిని విడిపిస్తానని ట్రంప్ వెల్లడించడం ఇదే తొలిసారి కాదే. గతంలో కూడా ఈ తరహా వాగ్దానాలు చేశారు.

# హైతీలో సంక్షోభం.. ఆ దేశ ప్రధాని రాజీనామా!



**హైతీ, మార్చి 12:** హైతీలో గత కొన్ని వారాలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ గ్యాంగుల ఒత్తిడికి దేశాధినేత తలొంచారు. ప్రధాని పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు అరియల్ హెన్రీ ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సలహాదారు జోసఫ్ జూనియర్ ధ్రువీకరించారు. సరికొత్త తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడే వరకు మాత్రం ఆయనే పదవిలో కొనసాగుతారని వివరించారు. సోమవారం గయానా అధినేత, కరేబియన్ కమ్యూనిటీ చైర్మన్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ హెన్రీ పదవిని వీడతారని వెల్లడించారు. కరేబియన్ దేశాల సమూహారమైన 'కారికామ్' భేటీ అయింది. హైతీలో ఎన్నికల కోసం అధికార మార్పిడికి కౌన్సిల్ ఏర్పాటు చేయడం, ఎన్నికల నిర్వహణపై చర్చించింది. అదే సమయంలో తాత్కాలిక ప్రధాని ఎవరన్న అంశంపై చర్చించారు. హైతీలోని సాయుధ ముఠాలతో పోరాడేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా కార్యక్రమం సాయం తీసుకునేందుకు ప్రధాని అరియల్ హెన్రీ ఇటీవల కెన్యాకు వెళ్లారు. ఆ దేశం నుంచి వెయ్యి మంది పోలీసు అధికారు లను రప్పించి హైతీలో సాయుధ గ్యాంగులను అణచివేసేలా ఓ ఒప్పందంపై సంతకం చేశారు.

సరిగ్గా అదే సమయంలో దేశ రాజధాని పోర్ట్ ఓ ప్రిన్స్‌లో ఒక్కసారిగా అల్లర్లు చెలరేగాయి. ప్రధాన కారాగారంపై దాడి చేసి దాదాపు 4వేల మంది కరుడుగట్టిన ఖైదీలను సాయుధ గ్యాంగులు విడిపించాయి. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. వీరంతా కలిసి రాజధానిని పూర్తిగా తమ గుప్పిట్లోకి తీసుకొన్నారు. ప్రధాని రాజీనామా చేయాలని దుండగులు డిమాండ్ చేస్తున్నారు. జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ అనే మాజీ పోలీస్ అధికారి ఈ అల్లలర్లకు ప్రధాన కారకుడని అనుమానిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ప్రధాన రహదారు, పోలీసు స్టేషన్‌పై సాయుధుల దాడులు పెరిగిపోయాయి. దీంతో ప్రధాని హెన్రీ అమెరికాలో నిలిచిపోవాల్సి వచ్చింది. మరోవైపు సుదీర్ఘకాలంగా దేశంలో ఎన్నికలు జరగనీయకుండా ఆయన వాయిదా వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# సిఏఏకు కొత్త పోర్టల్, వెబ్‌సైట్

## దరఖాస్తుల కోసం ఏర్పాటు

**న్యూఢిల్లీ, మార్చి 12:** సార్వత్రిక ఎన్నికలకు ముందు పౌరసత్వ సవరణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మనదేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ క్రమంలోనే సిఏఏ కింద దరఖాస్తుల స్వీకరణ కోసం కేంద్ర హోం మంత్రిత్వశాఖ మంగళవారం కొత్త వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీంతోపాటు సిఏఏ 2019 పేరుతో మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్రం ఈ చట్టం తెచ్చింది. 2014 డిసెంబర్ 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మనదేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఇవి వర్తిస్తాయి.

**పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలంటే..** ఇందుకోసం కొత్తగా ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌కు వెళ్లాలి. ఇందులో సిఏఏ, 2019 కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తుల సమర్పణ బటన్‌పై క్లిక్ చేయాలి. మొబైల్ నంబరు, క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేస్తే తదుపరి పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ పేరు, ఈ మెయిల్ ఐడి ఇతర వివరాలను నమోదు చేసి సెక్యూరిటీ కోడ్‌ను ఎంటర్ చేయాలి. వివరాలన్నీ సరిచూసుకున్న తర్వాత సబ్మిట్ బటన్‌ను క్లిక్ చేసే ఈ మెయిల్, మొబైల్‌కు ఓటిపి వస్తుంది. ఓటిపిని వెరిఫై చేసిన తర్వాత అదనపు వెరిఫికేషన్ కోసం క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. వెరిఫికేషన్ పూర్తయిన తరువాత పేరుతో లాగిన్ అయి కొత్త దరఖాస్తు బటన్‌పై క్లిక్ చేయాలి. అక్కడ మీ బ్యాక్‌గ్రౌండ్, ఏదేశానికి చెందినవారు, భారత్‌కు ఎప్పుడు వచ్చారు? ఎప్పటి నుంచి ఇక్కడ ఉంటున్నారు? వంటి ప్రశ్నలకు సమాధానమిచ్చి పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలి. అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ప్రభుత్వాలు జారీ చేసిన పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం లేదా ఇతర గుర్తింపు పత్రాలను పౌరులు సమర్పించాల్సి ఉంటుంది. దీంతోపాటు 2014 డిసెంబర్ 31కి ముందే భారత్‌లోకి ప్రవేశించారని రుజువు చేసే డాక్యుమెంట్లను ఇవ్వాలి. అంటే, దేశానికి వచ్చిన సమయంలో వీసా కాపీ, ఇమ్మిగ్రేషన్‌స్టాంప్, భారత్‌లో జారీ చేసిన రేషన్‌కార్డ్, ఇక్కడే జన్మిస్తే జనన ధృవీకరణపత్రం, రిజిస్టర్ రెంటల్ అగ్రిమెంట్, పాన్‌కార్డు, విద్యుత్ బిల్లులు, బీమా పాలసీలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ, మ్యారేజీ సర్టిఫికేట్ ఇలాఏదైనా గుర్తింపు కార్డును సమర్పించాలి.

# సిఏఏ అమలుపై సుప్రీంకోర్టులో సవాల్

పిటిషన్ వేసిన ఐఎంయూఎల్

పలు రాష్ట్రాలలో నిరసనలు



**న్యూఢిల్లీ, మార్చి 12:** మోడీ సర్కార్ వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం అమలుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడాన్ని ముస్లిం సంస్థ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పిటిషన్ వేసింది. సిఏఏ అమలును తక్షణమే నిలిపివేయాలని, ఇది రాజ్యాంగ విరుద్ధమైందని, ముస్లిం సమాజంపట్ల వివక్షతను చూపుతుందని పేర్కొన్నారు. డిసెంబరు 31, 2014లోపు బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేసవరణ బిల్లును 2019లో పార్లమెంట్ ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది. దీని ప్రకారం ఆ దేశాల్లో మైనార్టీలైన హిందూ, సిక్కు, పార్శీ, బౌద్ధ, జైన్, క్రైస్తవులకు భారత పౌరసత్వం లభిస్తుంది. అయితే ఈ సవరణ చట్టాన్ని 2019లో సవాల్ చేసిన పార్టీల్లో ఐయుఎంఎల్ ఒకటి. ఈ చట్టంలో ముస్లింలను చేర్చలేదని, రాజ్యాంగంలో సమానత్వపు హక్కు కల్పించే ఆర్టికల్ 14కు విరుద్ధమని వాదించింది. ఇంతకు ముందు చట్టం అమలులోకి రాదని కోర్టుకు కేంద్రం తెలిపింది. చట్టం రాజ్యాంగ చెల్లుబాటుకు వ్యతిరేకంగా పెండింగ్‌లో ఉన్న 250 పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేవరకు సిఏఏ అమలు నిలిపివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగపీఠిక భారత్‌లౌకిక దేశమని, అందువల్ల ఆమోదించిన ఏదైనా చట్టం మతానికి, తటస్థంగా ఉండాలని పిటిషన్‌లో పేర్కొంది. సిఏఏ అమలుపై కేంద్రం ప్రకటనతో దేశంలోని పలు ప్రాంతాల్లో వేడుకలు, నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ప్రకటన తర్వాత బెంగాల్‌లోని మతువా కమ్యూనిటీ సభ్యులు, భోపాల్‌లో నివసిస్తున్న సింధీ శరణార్థులు వేడుకలు నిర్వహించారు. అయితే మరికొన్ని ప్రాంతాల్లో ప్రజలు భిన్నంగా స్పందించారు. సరిహద్దు రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున వలసలకు దారితీస్తుందనే కారణంతో సిఏఎను వ్యతిరేకిస్తూ అసోంలో నిరసనలు చెలరేగాయి. దేశంలోని ఇతర ప్రాంతాల్లో, ముస్లిం సమాజంపై చట్టం వివక్ష చూపుతుందని నిరసనకారులు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈ చట్టాన్ని అమలు చేస్తుండడంతో అధికార బిజెపిపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. అసోం, పశ్చిమబెంగాల్‌లో ఓటర్లను చీల్చడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆరోపించారు. బిల్లును డిసెంబర్ 2019లో ఆమోదించిన సర్కార్ మూడు నుంచి ఆరు నెలల్లో అమలు చేయాలి. కానీ 4 సంవత్సరాల మూడు నెలలు తీసుకుంది. ఈ కాలంలో సుప్రీంకోర్టు నుంచి మోడీ ప్రభుత్వం తొమ్మిదిసార్లు పొడిగింపు కోరింది. గత రాత్రి నిబంధనలను విడుదల చేసింది అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్ ట్వీట్ చేశారు.

# జైసల్మేర్‌లో కూలిపోయిన తేజాస్ యుద్ధవిమానం

## సురక్షితంగా బయటపడిన పైలట్



**జైసల్మేర్/న్యూఢిల్లీ, మార్చి 12:** శిక్షణ సమయంలో భారత వైమానిక దళానికి చెందిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ రాజస్థాన్‌లో జైసల్మేర్‌లోని ఓ విద్యార్థి హాస్టల్ కాంపౌండ్‌లో కుప్పకూలింది. అయితే ఆ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని పైలెట్ మాత్రం పారాచూట్ సాయంతో సురక్షితంగా బయట పడ్డారు. పైలట్‌కు ఏమయినా గాయాలైన విషయం తెలియరాలేదు. 23 యేళ్ల క్రితం దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించి పరీక్షించిన తేజాస్ జెట్ ఎయిర్‌క్రాఫ్ట్ కూలిపోవడం ఇదే తొలిసారి. ఈ తేలికపాటి యుద్ధవిమానం తేజాస్‌ను 2016లో భారత వైమానిక దళంలో ప్రవేశపట్టారు. ఈ తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంగళవారం మధ్యాహ్నం జైసల్మేర్‌లోని లక్ష్మీచాంద్ సన్వాల్ కాలనీ సమీపంలో ఉన్న విద్యార్థుల వసతిగృహం ఆవరణలో కూలిపోయిందని భారత వైమానిక దళం తెలిపింది. అయితే ఈ ప్రమాదంలో పైలెట్ సురక్షితంగా బయట పడ్డాడని తెలిపింది. కాగా, ఈ సంఘటనపై వైమానిక దళం దర్యాప్తునకు ఆదేశించింది. జైసల్మేర్‌లో మంగళవారం శిక్షణ సమయంలో తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ గాలిలో చక్కర్లు కొడుతూ కూలిపోయిందని, ఈ ప్రమాదం నుంచి పైలెట్ సురక్షితంగా బయటపడ్డారని ఇండియన్ ఎయిర్ ఫోర్సు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై కనుగొనేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వయిరీని ఏర్పాటు చేసినట్లు ఆ పోస్టులో పేర్కొంది. ఇదిలా ఉండగా కుప్పకూలిన తేజాస్ ఎయిర్‌క్రాఫ్ట్ మంటలను ఆర్పివేశారు. రాజస్థాన్‌లో జరుగుతున్న యుద్ధ విన్యాసాల్లో భాగంగా ఈ యుద్ధ విమానాన్ని తీసుకెళ్లారా అనే విషయం స్పష్టం కావాల్సి ఉందని ఎయిర్‌ఫోర్సు తెలిపింది. ఓ ప్రత్యక్ష సాక్షి కథనం ప్రకారం.. తాను ఈ పక్కనే నిలబడి ఉన్నానని, అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్ నుంచి పారాచూట్ తెరుచుకురని పైలట్ సురక్షితంగా బయట పడ్డాడని అన్నారు. ఆ యుద్ధ విమానం భూమిపై పెద్ద శబ్దంతో కూలిపోయిందన్నారు. 45వ స్క్వాడ్రన్ అయిన తేజాస్ తేలికపాటి యుద్ధవిమానం 2016లో భారతవైమానిక దళంలో చేరింది. దీన్ని 'ఫ్లయింగ్ డాగర్స్'గా వ్యవహరిస్తారు. అలాగే నం. 18 స్క్వాడ్రన్ రెండో ఐఎఎఫ్ తేజాస్‌ను 2020లో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం 40 తేజాస్ ఎంకె-1 యుద్ధవిమానాలు భారత వైమానిక దళంలో ఉన్నాయి. రూ. 46వేల కోట్ల విలువైన ఒప్పందంలో భాగంగా 83తేజాస్ యుద్ధ విమానాలు భారత వైమానిక దళానికి సమకూరనున్నాయి.

# ఢిల్లీలో గ్యాంగ్‌స్టర్ల పెళ్లి.. 250 మంది పోలీసుల బందోబస్తు!



**న్యూఢిల్లీ, మార్చి 12 :** గ్యాంగ్‌స్టర్ సందీప్ అలియాస్ కాలా జాతేడి, మహిళా క్రిమినల్ అనురాధ చౌదరి అలియాస్ 'మేడమ్ మింజ్'ల వివాహం మంగళవారం ఢిల్లీలో జరిగింది. ద్వారకా సెక్టార్-3లోని సంతోష్ గార్డెన్, బాంక్వెట్‌హాల్ వీరి పెళ్లి వేదికగా మారింది. సందీప్ తరఫు న్యాయవాది రూ.51 వేలు చెల్లించి ఈ హాల్‌ను బుక్ చేశాడు. ఈ వివాహానికి సందీప్ కుటుంబం 150 మంది అతిథులను ఆహ్వానించారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఓ గ్యాంగ్‌స్టర్, బెయిల్‌పై ఉన్న ఓ మహిళా క్రిమినల్‌కు వివాహం నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఢిల్లీ పోలీసులు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించారు. గ్యాంగ్‌స్టర్‌కు ఉన్న నేరచరిత్ర, కేసులను దృష్టిలో పెట్టుకుని గ్యాంగ్‌వార్ జరిగే అవకాశం, లేదా కస్టడీ నుంచి నిందితుడు తప్పించుకునేందుకు తావివ్వకుండా ఢిల్లీ పోలీసులు పకడ్బందీ ఏర్పాటు చేశారు. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్, స్పెషల్ స్టాఫ్, క్రైమ్ బ్రాంచ్‌ల బృందాలు రంగంలోకి దిగాయి. డ్రోన్లు, సిసిటివి కెమెరాలు, మెటల్ డిటెక్టర్లు, సాయుధ బలగాలు మోహరించాయి. 250 మందికిపైగా పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. వేదిక వద్ద రెండు డోర్‌ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్‌లను ఏర్పాటు చేశామని, వివాహానికి హాజరైన ప్రతిఒక్కరూ దాని గుండా వెళ్లాల్సి ఉంటుందని ఢిల్లీ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. కాగా హర్యానాలోని సోనిపట్‌కు చెందిన సందీప్ ఒకప్పుడు అతని తలపై రూ. 7 లక్షల రివార్డుతో వాంటెడ్ క్రిమినల్. తీహార్ జైలులో ఉన్న సందీప్.. పెళ్లి కోసం ఢిల్లీ కోర్టు ఆరు గంటల పెరోల్ ఇచ్చింది. ఇక 'రివాల్వర్ రాణి'గా పేరొందిన అనురాధ చౌదరి అనేక కేసుల్లో నిందితురాలిగా ఉంది. ప్రస్తుతం ఆమె బెయిల్‌పై ఉన్నారు. నాలుగేళ్లుగా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు సందీప్ అత్యంత సన్నిహితుడు. ఇతడిపై దోపిడీ, హత్య, హత్యాయత్నం వంటి కేసులున్నాయి.

ఎన్నికల్లో తప్పుడు సమాచారానికి చెక్

# ఇసితో గూగుల్ జట్టు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. ఎన్నికల సమయంలో తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకోవడంలో భాగంగా కొన్ని నిబంధనలు రూపొందించింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చేపట్టటంతోపాటు ఏఐని వినియోగించిన రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదృకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఓటరు పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టుకట్టినట్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్ మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్‌లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన ఏఐజెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం ఇవ్వకుండా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

# బాల్యవివాహాల రద్దును స్వాగతించిన ముస్లిం రాష్ట్రీయమంచ్



**గువాహతి, మార్చి 12:** రాష్ట్రంలోనిముస్లిం సంఘం ప్రభుత్వం బాల్యవివాహాల రద్దుకు మద్దతు పలికింది. వివాదాస్పదంగా మారిన అస్సాం ముస్లిం వివాహాలు, విడాకుల రిజిస్ట్రేషన్ చట్టం రద్దుకు ముస్లిం రాష్ట్రీయమంచ్ ఇందుకు పూర్తిగా మద్దతునిచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్‌కు అనుబంధంగా ఉన్న ఈ సంస్థ దశాబ్దాలుగా కొనసాగుతున్న బాల్యవివాహాలకు ఈ చట్టం రద్దుతో తెరపడిందని పేర్కొంది. ముస్లిం బాలబాలికలు ఒక ప్రమాదంనుంచి బయటపడినట్లయిందని మంచ్ అస్సాం యూనిట్‌కన్వీనర్ అల్కాస్ హుస్సేన్ అన్నారు. ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని, ఐదారేళ్ల వయసున్న బాలికల వివాహాలను రద్దుచేయడం మంచినిర్ణయమన్నారు. 2026 నాటికి పూర్తిగా నిర్మూలన జరగాలనే ఆశిస్తున్నట్లు తెలిపారు. కొందరు ముస్లిం ఎమ్మెల్యేలు తమ బ్రాండ్ రాజకీయాలకోసం తపనపడుతున్నారని, ముస్లిం పిల్లలపట్ల వారంతా ఏనాడూ శ్రద్ధచూపించలేదని పేర్కొన్నారు. అయితే ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ మాత్రం ఈ చట్టరద్దుపట్ల ఎలాంటి ప్రకటన చేయలేదు. విజయావకాశాలను బట్టే అస్సాంలోని 11 స్థానాలకు లోక్‌సభ అభ్యర్థులు ఎంపిక జరిగిందని, రాష్ట్రంలో మూడోవంతు జనాభా ఉన్నప్పటికీ ముస్లింలకు కేటాయించకపోవడం అనేది ఎంతమాత్రం సముచితం కాదని, విజయావకాశాలు బట్టే ఛాన్స్ లభిస్తుందన్నారు. బిజెపి మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషద్ ముస్లిం మెజార్టీ ఉన్న నియోజకవర్గం ధుబ్రిలో ఒక ముస్లిం అభ్యర్థినే పోటీకి దించింది.

# రైలుపట్టాలపైనే జీవితాన్ని ప్రారంభించా.. ఆ కష్టాలు తెలుసు : ప్రధాని మోడీ




**గాంధీనగర్, మార్చి 12:** రైలు పట్టాలపై తన జీవితాన్ని ప్రారంభించానంటూ ప్రధాని నరేంద్రమోడీ గతాన్ని గుర్తు చేసుకున్నారు. అందుకే అక్కడ ఉండే కష్టాల గురించి బాగా తెలుసన్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రూ.85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు మంగళవారం మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. దేశం కోసమే తప్ప, రానున్న ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకోవడం కోసం మా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. ఓట్ల కోసమే బిజెపి సర్కార్ ఈ చర్యలను చేపట్టిందంటూ కొందరు తప్పు పడుతున్నారు. అవన్నీ ఆరోపణలు మాత్రమే, నా జీవితాన్ని రైలు పట్టాలపైనే ప్రారంభించా. గతంలో మన రైల్వేల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉండేది. అందుకే ఆ కష్టాల గురించి నాకు బాగా తెలుసు. గత తరాలు అను భవించిన బాధలను భవిష్యత్తు తరాలకు ఇవ్వకుండా ఉండడమే మోడీ గ్యారెంటీ అని అన్నారు. పదేళ్లుగా రైల్వేల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం ఎంఓ కృషి చేసిందన్నారు. గతంతో పోలిస్తే ఆరింతల అధిక మొత్తాన్ని ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కేవలం రెండు నెలల్లోనే రూ.11 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశామని మోడీ పేర్కొన్నారు. ప్రత్యేక రైల్వే బడ్జెట్‌ను నిలిపివేసి కేంద్ర బడ్జెట్‌లో చేర్చామని దీని వల్ల ప్రభుత్వ నిధులు రైల్వేల అభివృద్ధికి వినియోగించేలా తోడ్పడుతుందని అన్నారు. అయోధ్య కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 350 ఆస్తా రైళ్ల ద్వారా ఇప్పటి వరకు 4.5 లక్షల మందికి శ్రీరాముడి దర్శనం కల్పించామని అన్నారు.

# రూ. 480 కోట్ల డ్రగ్స్ పట్టివేత..ఆరుగురు పాకిస్థానీల అరెస్టు!

**అహ్మదాబాద్, మార్చి 12:** అరేబియా సముద్రంలో ఇండియన్ కోస్ట్‌గార్డ్, గుజరాత్ ఏటీఎస్ ఎటీఎస్ ఎన్‌సీబీ సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఈ జాయింట్ ఆపరేషన్‌లో ఆరుగురు పాకిస్తానీ పౌరులను అదుపులోకి తీసుకోవడంతోపాటు పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని ఎన్‌సీబీ అధికారులు సమాచారం అందించారు. అయితే, అరస్టయిన పాకిస్తానీల నుంచి రూ. 480 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భారత్‌కోస్ట్ గార్డ్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, గుజరాత్ యాంటీ టెర్రరిజం స్వాడ్ సంయుక్తంగా అంతర్జాతీయ సముద్ర సరిహద్దురేఖకు సమీపంలోన అరేబియా సముద్రంలో జాయింట్ ఆపరేషన్ నిర్వహించనట్లు తెలిపారు. 11,12 మధ్యన రాత్రి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. పోరుబందర్‌కు 350 కిలో మీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో భారత తీర రక్షణదళనౌకలు డోర్నియర్ ఎయిర్‌క్రాఫ్ట్ సమన్వయంతో సీ-ఎయిర్ ఆపరేషన్ పడవలను అడ్డగించినట్లు తెలిపారు. బోటు నుంచి ఆరుగురు సిబ్బంది, 80 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దాని విలువ 480 కోట్లు ఉందని తెలిపారు. గత నెలలో అరేబియా సముద్ర ఎజెన్సీ నిర్వహించిన రెండో అతిపెద్ద యాంటీ నార్కోటిక్ ఆపరేష్ అన్నారు. ఫిబ్రవరి 26న పోరుబందర్‌లో ఐదుగురు విదేశీయుల మషీన్‌తో సహా 3,300 కిలోల మాదక ద్రవ్యాలతో పట్టుబడిన విషయం తెలిసిందే.

# ఉగ్రవాదుల రక్షణకు వీటోనా? ఇవేం ద్వంద్వ ప్రమాణాలంటూ నిలదీసిన భారత్!



**న్యూఢిల్లీ, మార్చి 12:** ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న దుండగులను ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా అడ్డుకునేందుకుభద్రతామండలిలోని కొన్ని శాశ్వత సభ్యదేశాలు వీటోను వినియోగించడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో భారత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతూ ఉగ్రవాదులకు సంబంధించి సరైన ఆధారాలు సమర్పించిన సమయంలో ఉగ్రవాదుల జాబితాలో చేర్చకుండా ఏవేవో కారణాలతో అడ్డుపడుతూ ఉగ్రవాద నిరోధంపై కట్టుబడి ఉన్నట్లు మాట్లాడటం రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అని దుయ్యబట్టారు. గతేడాది పాక్ ఉగ్రవాది సాజిద్ మిర్‌ను ఐక్యరాజ్యసమితి 1267అల్‌ఖైదా ఆంక్షల కమిటీ జాబితాలో చేర్చాలని అమెరికా ప్రతిపాదించింది. చైనా సాంకేతిక కారణాలను చూపుతూ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ లిస్టింగ్ చేసిన నిర్ణయాలు తెలుస్తాయని, కానీ నిరాకరించిన ప్రతిపాదనల వివరాలు మాత్రం బహిర్గతం కావడం లేదని కాంబోజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళంలో అత్యధికంగా బలగాలను పంపిస్తున్న దేశం భారత్ అని కాంబోజ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. శాంతి పరిరక్షక బలగాలను సమ కూర్చేదేశాల ఆందోళనలను పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. భద్రతామండలి అజెండాను పునఃసమీక్షించాల్సిన అవసరముంది. సంబంధంలేని అంశాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థలు కొందరికి అనుకూలంగా పని చేయడం, సంస్థ ప్రమాణాలకు విరుద్ధమన్నారు.

# రాష్ట్రంలో ఇళ్ల పట్టాల పంపిణీ చరిత్రాత్మకం

## ప్రతి కుటుంబంలో జరిగిన అభివృద్ధి చూసి వైఎస్సార్సీకి ఓటెయ్యండి : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అడ్డాగా మారిందని, రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయని, ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఒక చారిత్రాత్మక



అందరికి ఇండ్లు పథకం లబ్ధిదారుల స్థలాలకు భూహక్కు పత్రాలను పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

విషయమని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సోమవారం రాత్రి జరిగిన ఉత్తమ వాలంటీర్లకు పురస్కారాల బహూకరణ, నవరత్నాలు అందరికి ఇండ్లు పథకం లబ్ధిదారుల స్థలాలకు భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. పట్టణంలో ఎల్పిఎస్ లేఅవుట్లో 1,471 కుటుంబాలకు, ఎల్పి 1, ఎల్పి 2 జగనన్న కాలనీలో 728 మందికి సొంత ఇండ్లు భూహక్కు పత్రాలను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేటను సుందరీకరణ చేయటం, పట్టణ ఊరచెరువు గౌతమ సరోవరం అభివృద్ధి, టిటిడి కళ్యాణ మండప నిర్మాణం, హైవేపై ప్రత్యేక ఆర్టీసి బస్టాండ్, జాతి గర్వించే తిరంగా పార్కులో 150 అడుగుల ఎత్తున జాతీయ పతాకావిష్కరణ, చిల్లకల్లు జగ్గయ్యపేట ఫోర్లైనర్ రహదారి నిర్మాణం, అతి త్వరలో జగ్గయ్యపేటకు పాసింజర్ రైలు ఏర్పాటు, రోడ్డు-రహదారుల నిర్మాణాలు, నిరుపేదలకు సొంత ఇండ్లు వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి దశలవారీగా పూర్తిచేస్తున్నామన్నారు. దశాబ్దంపాటు ఎంఎల్ఏగా ఉన్న శ్రీరాం తాతయ్య అభివృద్ధి పనుల గురించి ఏమీ పట్టించుకోలేదని తాను నిరంతరం అభివృద్ధి గురించే ఆలోచిస్తూ, పనులు చేపట్టి పూర్తిచేయటం నిత్యం ప్రజలు గమనిస్తున్న విషయమేనని అన్నారు. కాగా సభలో విప్ ఉదయభాను-విమలాభాను దంపతులు, ఆర్టీసి జోనల్ ఛైర్మన్ పిన్నెల్లి మహేష్, నెడ్ కాప్ ఛైర్మన్ వేల్పుల రవికుమార్, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైస్‌ఛైర్‌పర్సన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, యార్డు ఛైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, తహసీల్దార్ శేషగిరి, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల బాజీ, లాహోరి బద్దూనాయక్, వైఎస్ఆర్‌సిపి మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

**గీతాంజలి ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి :** తెనాలి మహిళ గీతాంజలి మరణ సంఘటనపై మంగళవారం తీవ్ర విచారం వ్యక్తంచేసిన ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ సోషల్ మిడియా వేదికలపై వెంటాడి వేధించిన టిడిపి, జనసేన మూకలను గుర్తించి అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. గీతాంజలి మరణానికి కారకులైన వారిని అరెస్ట్ చెయ్యాలని నినాదాలుచేశారు.

**విజయవాడ-హైదరాబాద్ హైవే బస్టాండ్ ప్రారంభం :** జగ్గయ్యపేట ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా నిరీక్షిస్తున్న విజయవాడ-హైదరాబాద్ హైవే బస్టాండ్‌ను కోటి రూపాయల నిధులతో నిర్మాణం కాగా సోమవారం ఆర్టీసి ఎండి ద్వార తిరుమలరావు చేతుల మీదుగా ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ప్రారంభించిరు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంధ్ర, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆకుల శ్రీకాంత్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఫలపుష్పాలతో శ్రీకాళహస్తీశ్వరుని గుడిలో అలంకరణ

# సమయపాలన, సమయస్ఫూర్తితో ప్రధాన ఉత్సవాలు విజయవంతం

**శ్రీకాళహస్తి,మార్చి 12 ప్రభాతవార్త** ఉత్సవాల్లో సమయపాలన,పరిపాలనలో సమయస్ఫూర్తితో శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు విజయవంతం అయ్యాయి. కృషి,పట్టుదల,జవాబుదారి తనం ఉంటే ఎంతటి క్లిష్ట కార్యక్రమాల్ని అయినా సునాయాశంగా విజయవంతం చేయవచ్చునని ఆలయ కార్యనిర్వహాణాధికారి వి.యస్.నాగేశ్వరరావు నిరూపించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు నెల ముందు వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఆయన తన పట్టుదల,క్రమశిక్షణతో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లోని ప్రధాన ఉత్సవాల్ని ఆయన ముందుగా ప్రకటించినట్లే 'నభూతో అన్నట్లు' నిర్వహించి పట్టణంలో శభాష్ నాగేశ్వరరావు అనిపించుకున్నారు. 'ఎట్టా జరుగుతాయబ్బా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలని బెంగపడిన వారు ఊపిరి పీల్చుకున్నారు.సిబ్బందిలో ఓ సందిగ్ధత చోటు చేసుకుంది. అయితే ఏ పని ఆలస్యం జరగకుండా చక చకా ఇంజనీరింగ్ విభాగం పనులు నిర్వహించారు. ఉత్సవాలకు సంబంధించిన ప్రతిదీ పూర్తి చేశారు. అయితే ఇటకు దిశా దెశ నిర్దేశం చేస్తూ ఉత్సవాల్ని విజయవంతం చేసుకోవటంలో సహకరించారు..

**సంస్కరణలు సక్సస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వల్పవ్యవధిలో ఆయన తీసుకున్న సంస్కరణలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోని ప్రధాన ఉత్సవాల విజయానికి సహకరించాయి.ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన సుమారు 2 లక్షమందికి పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా 'సుదర్శనం' ఏర్పాటు చేశారనే మంచిపేరు వచ్చింది. ఇందుకు ఆయన తీసుకున్న నిర్ణయం ప్రతి భక్తుడూ క్యూలైన్లలో వెళ్ళటం. . సామాన్యభక్తుడైనా విఐపి,వివిఐపిలు ఎవరైనా ఒక్కటే అని ఆయన సుదర్శనంకు అవకాశం కల్పించి శభాష్ అనిపించుకున్నారు.అలాగే శివరాత్రి పర్వదినాన ప్రత్యేకంగా నిర్వహించే 'లింగోద్భవ అభిషేకంలో' కొందరు పోలీసుల అత్యూత్సహంతో గందరగోళంగా మారింది. ఇట డౌన్,డౌన్ అనే నినాదాలకుఅ వకాశం కల్పించింది. ఇక్కడ ఆయన ప్రదర్శించిన సమయపాలన,సమయస్ఫూర్తి ఎంతో ఉపకరించాయి.స్వామి అమ్మవార్లు నంది సేవ నుంచి వచ్చిన వెంటనే శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి భక్తుల్ని లోపలకు అనుమతించారు.దాంతో విఐపిలకు,సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్గింది.ఇక రథోత్సవం సందర్భంగా లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయనే స్వయంగా సమీక్షించారు.రథోత్సవం సాగిన మూడు గంటల పాటు ఆయన ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షించారు. చివరకు రోడ్డుపైకి విస్తరించిన విద్యుత్ యాంగిల్స్‌ను కూడా ఆయన పర్యవేక్షించుకుంటూ ఉత్సవాన్ని సాగించారు. . స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా రాత్రంతా జాగరణ చేసి విమర్శలు ఆరోపణలకు ఫుల్‌స్టాప్ పెట్టారు.

**ఉత్సవాల నిర్వహణలో సమయపాలన:** ఉత్సవాల నిర్వహణలో ఆయన ప్రధానంగా బాధ్యతల్ని అప్పగించారు. ఆ బాధ్యతలో తప్పు జరిగితే జవాబుదారి తనం అప్పగించారు.దాంతో ఎవరి పరిధిలో వారు వ్యవహారించారు.ముఖ్యంగా ఉత్సవాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉత్సవం ఉదయం పదిగంటలకు రాత్రి తొమ్మిది గంటలకు ప్రారంభించేందుకు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ చర్యలు తీసుకున్నారు. పూల కాంట్రాక్టర్, అలంకార గురుకుల్,ఉత్సవ మోత కూలీలకు టైం ఇవ్వటంతో వారు తమ పరిధిలో పని చేశారు. . సిబ్బందిలో జవాబుదారి తనం పెరిగింది.అన్ని శాఖల అధికారులు,సిబ్బంది తమ ఇంటి కార్యక్రమాలుగా నిర్వహించారు.

# ఎపి ట్రాన్స్‌కోకు అంతర్జాతీయ గోల్డెన్ పీకాక్ అవార్డు

## ట్రాన్స్‌కోఅధికారులను అభినందించిన సిఎం జగన్



అంతర్జాతీయ గోల్డెన్ ఫీకాక్ అవార్డును సాధించిన ఏపీ ట్రాన్స్‌కో అధికారులను అభినందిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,మార్చి12, ప్రభాతవార్త:** కృతిమ మేధో సంపత్తిని(ఎఐ సాంకేతికత)ని ఉపయోగించి విద్యుత్తును డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసే డిమాండ్ ఫోరాకాస్టింగ్ మోడల్‌ను ఏపీ ట్రాన్స్‌కో రూపొందించింది.ఈ మోడల్‌కు అబుదాబిలో జరిగిన అంతర్జాతీయ వేదికపై గోల్డెన్ ఫీకాక్ అవార్డు లభించింది.ఈ మోడల్ ద్వారా ఏపీ ట్రాన్స్‌కో భారీగా విద్యుత్తును ఆదా చేసింది.ఈ అవార్డుతో అందుకున్న అధికారులు ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, ట్రాన్స్‌కో జెఎండీ కెవిఎస్ చక్రధరబాబు తదితర అధికారులు మంగళవారం సీఎం జగన్‌ను కలుసుకున్నారు.అంతర్జాతీయ అవార్డు మన రాష్ట్రానికి రావడం పట్ల సీఎం జగన్ అధికారులను అభినందించారు.ఏ విజయమైన అంకితభావం,సమిష్టి కృష్టితోనే జరుగుతుందన్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని,అధికారులను సీఎం జగన్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జననమరణ నమోదు సవరణ చట్టంపై అవగాహన ఉండాలి : సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ, మార్చి 12, ప్రభాతవార్త :** జనన మరణ రిజిస్ట్రేషన్‌కు సంబందించి సవరణ చట్టం పక్కాగా అమలు చేసేందుకు సంబందిత అధికారులు సిబ్బంది సదరు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి సూచించారు. వెలగపూడిలోని సచివాలయంలో మంగళవారం జనన మరణ నమోదు సవరణ చట్టం-2023 అమలుపై అధికారులతో సిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన మరణాల నమోదులో అక్రమాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నకిలీ ధృవీకరణ పత్రాలను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో గ్రామ, మున్సిపల్, వైద్యశాలల్లో జరిగే జనన, మరణ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. నకిలీ పత్రాలను నిరోధించేందుకు పాత రికార్డుల డేటాబేస్ అంతా డిజిటలైజేషన్ చేయాలని అదేశించారు. ఈచట్టానికి సంబందించిన నిబంధనలు, మర్గదర్శకాలపై అధికారులకు అవగాహన కోసం పూర్తిసమాచారాన్ని అందించాలని సూచించారు. జననాలతోపాటు మరణాలను కూడా గ్రామ మున్సిపాలిటీస్థాయిలో ప్రభుత్వ ప్రయివేటు వైద్యశాలలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయివేటు, నెట్‌వర్క్ వైద్యశాలల్లో ఆరోగ్యమిత్రల ద్వారా జనన మరణాలు నమోదుకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను సిఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి యం.టి.కృష్ణబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవరించిన జనన మరణ రిజిస్ట్రేషన్ చట్టం-2023 గురించి వివరించారు. ఈచట్టం గత ఏడాది అక్టోబర్ 1వతేదీ నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈనూతన చట్టం ప్రకారం విద్యాసంస్థల్లో ప్రవేశానికి, డ్రైవింగ్‌లైసెన్స్, ఓటుహక్కు పొందేందుకు, వివాహ రిజిస్ట్రేషన్, పాస్‌పోర్టు, ఆధార్‌కార్డు, కేంద్ర,రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాలకు, స్థానిక సంస్థల్లో ఉద్యోగానికి పుట్టినతేదీ ధృవీకరణ పత్రం తప్పనిసరి అన్నారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, గ్రామవార్డు సచివాలయాల అదనపు డైరెక్టర్ అభిషేక్‌గౌడ, న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు,అధికారులు పాల్గొన్నారు.

# కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారులకు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆర్థికసాయం



చిన్నారుల తల్లిదండ్రులకు ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, మార్చి 12 ప్రభాతవార్త** చిన్నతనం నుంచే కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు చిన్నారుల వైద్య ఖర్చుల కోసం ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ తనవంతు సాయంగా ముప్పైవేల రూపాయలను అందించారు. కుప్పం మున్సిపల్ పరిధి తంబిగానిపల్లికి చెందిన సత్తి, నందిని అనే దంపతులకు ప్రవీణ్ (4), పవన్ (4) అనే కవలలు ఉన్నారు. ఈ చిన్నారులు చిన్నతనం నుంచే కేన్సర్ బారిన పడి చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ బాధిత కుటుంబానికి వారి ఇంటికెళ్లి పరామర్శించారు. తక్షణ సాయంగా ముప్పైవేల రూపాయలు అందించారు. సమస్యను తెదేపా అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్య సౌకర్యాలు పిల్లలకు అందేలా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ తెదేపా అధ్యక్షుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్ సెల్వరాజ్ పాల్గొన్నారు.

# ఏలూరులో గూడ్స్‌షెడ్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ సజీర్

ఏలూరు, మార్చి 12:ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం దేశంలో పలు రైల్వే ప్రాజెక్టులకు వర్చువల్ రీతిలో శంఖుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏలూరు రైల్వే స్టేషన్ లోని గూడ్స్ షెడ్ ఆధునికీకరణ పనులకు కూడా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా శంఖుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఏలూరు రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్బుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర గవర్నర్ ను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్,ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్‌కుమార్, జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి, విజయవాడ రైల్వే డీఆర్ఎం నరేంద్ర,ఏ పాటిల్, ప్రభృతులు మర్యాద పూర్వకంగా కలిసి రవీంద్రనాద్,దక్షణ మధ్యరైల్వే ఏజిఎం ఆర్ ధనుంజయులు,ఏలూరు ఆర్డీవో ఎస్ ఎస్ కె ఖాజావలి ఉన్నారు.

# రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత: సిఎం జగన్

## - జువ్వెలదిన్నెలో రూ.239 కోట్లతో నిర్మించిన షిఫింగ్ పోర్టును వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి




మత్స్యకారులకు ఓఎన్‌జీసీ అయిదవ విడుత నష్టపరిహారం నకలు చెక్కును ఆవిష్కరించిన సీఎం జగన్

**విజయవాడ,మార్చి12,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పలు ప్రయోజనకర కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాత్రనక,పగలనక సముద్రంపై కాలం గడిపే మత్స్యకార కుటుంబాల జీవన ప్రమాణం పెంచుతూ. పలు అభివృద్ధికార్యక్రమాలు అందు బాటులోకి తెచ్చిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. నెల్లూరు జిల్లా లోగోలు మండలంలో రూ.239 కోట్లుతో జువ్వెల దిన్నెలలో ఫిషింగ్ హర్బర్‌ను ఏపీ ప్రభుత్వం నిర్మించింది.దీని వలన 25వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధిపరంగా ప్రయోజనం లభిస్తోంది. ఈ హర్బర్‌ను మంగళవారం సాయంత్రం తన మజిలీ కార్యాలయం నుంచి సీఎం జగన్ ప్రారంభించారు.దీంతో పాటుగా భారీ పైపులైన్ ఏర్పాటుతో నష్టపోయినవారికి ఓఎన్‌జీసీ ద్వారా అయిదవ విడుతగా ఒకొక్కక్కరికి నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకుగాను రూ.69000లను కంప్యూటర్ బటన్ నొక్కి మత్స్యకార లబ్దిదారుల ఖాతాల్లో మొత్తంగా రూ.161.86కోట్లు ఆర్థిక సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమచేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఎన్‌జీసీ పైపు లైను ద్వారా ఉపాధి కోల్పోయిన ఇప్పటి వరకు నేడు అందించిన అయిదవ విడుత సహాయం కలిపి రూ.647.44కోట్లు సాయం అందించామన్నారు. మత్స్యకారులు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో మత్స్యకారుల ప్రయోజనాల కోసం 10 ఫిషింగ్ హర్బర్లును నిర్మిస్తున్నామన్నారు.ఇవన్ని అందుబాటులోకి వస్తున్నాయన్నారు. సముద్రంపై వేటకు వెళ్ళే మత్స్యకారుల స్దితిగతులను మెరుగుపరిచి,వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లుతో ప్రపంచ స్దాయి ప్రమాణాలతో 10 ఫిషింగ్ హర్బర్లు,6 ఫిష్ లాండింగ్ కేంద్రాల నిర్మాణాన్ని చెపట్టామన్నారు.మత్స్య ఎగుమతులకు మరింత ఊతమిస్తూ సుమారు రూ.16,000కోట్లు వ్యయంతో 4పోర్టుల నిర్మాణం చేపట్టామన్నారు. శరవేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. పోర్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున ఉపాధి తక్కువ రవాణా ఖర్చుతో ఎగుమతులు జరుగుతాయన్నారు. మత్స్యరంగానికి తమ ప్రభుత్వం గత 58 నెలల్లో రూ.4,193 కోట్లు వ్యయం చేసిందన్నారు.అందుబాటులోకి వచ్చిన జువ్వల దిన్నె ఫిషింగ్ హర్బరుతో 1250 మోటరైజ్డ్,.మెకనైజడ్ బోట్లు నిలుపుకునేందుకు అవకాశం ఉందన్నారు.ఏడాదికి 41,.250 టన్నుల మేర సముద్ర మత్స్య ఉత్పత్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కోల్డ్‌చైన్,.ఐస్‌ప్లాంట్లు, చిల్డ్ రూములు వంటి మౌలిక సదుపాయాల కల్పన,బోట్ రిపేర్ వర్కుషాపులు,గేర్‌పెడ్‌లు,నెట్ మెండింగ్ షెడ్ల ద్వారా మత్స్యకారులకు మెరుగైన లబ్ది కలుగుతుందన్నారు.మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాన గోపాలకృష్ణ(వేణు), పెద్ది రెడ్డి రామచంద్రరెడ్డి పాల్గొన్నారు.

# దేవునిపై భక్తిభావంతోనే చిన్నపీట మీద కూర్చున్నా

## యాదాద్రి వివాదంపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివరణ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట వివాదంపై డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందిచారు. యాదాద్రి ఆలయంలో తాను కావాలనే చిన్న పీట మీద కూర్చున్నాననీ, దేవునిపై భక్తిభావంతోనే అలా చేశానని స్పష్టం చేశారు. యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో మంగళవారం భట్టి విక్రమార్క స్పందించారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన సింగరేణి అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా భట్టి మాట్లాడుతూ యాదాద్రిలో ఫోటో చూసి తనకు అవమానం జరిగిందని కొంత మంది భావించారనీ, తనను ఎవరూ అవమానించలేదని స్పష్టం చేశారు. తనను ఎవరూ అవమానించలేదనీ, తాను ఎవరికీ తల వంచే వాడిని కాదన్నారు.

# కరవు జిల్లాలో అడుగిడిన తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, మార్చి 12 ప్రభాతవార్త** నిత్యం కరువు కాటకాలతో తల్లడిల్లే కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రంలో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం చేరుకుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ నుంచి వర్చువల్ ద్వారా జరిగిన కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అదనంగా మరో 10 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించారు. ఇందులో భాగంగా గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య ప్రారంభమైన తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ఉండటం విశేషం. గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే ప్రారంభోత్సవ వందేభారత్ రైలుకు గుల్బర్గా నుంచి గుంతకల్లు వరకు లోకో పైలెట్‌లు డిహెచ్ఎం బాబా, అరుణ్‌లు విధులు నిర్వహించగా, గుంతకల్లు నుంచి బెంగుళూరు మధ్య రవికాంత్‌కుమార్, అజాద్ నయీమ్‌లు తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నడిపిన లోకో రన్నింగ్ సిబ్బందిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు. రైలు మధ్యాహ్నం గుంతకల్లుకు చేరుకోగానే అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్ డిపిఓ క్యాప్రియల్ అరోరా, స్టేషన్ మేనేజర్ ఎంఎల్ మీనా, స్థానికులు ఘనస్వాగతం పలికారు.

# సికిందరాబాద్-విశాఖ.. మరో 'వందే భారత్' ఆరంభం

## రైలును జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 12, ప్రభాతవార్త:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వార మంగళవారం సికిందరాబాద్...విశాఖపట్నం మధ్య రెండవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాన మంత్రి నరేంద్రమోది లాంఛనంగా ప్రారంభించారు. రూ. 1.06,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేసి దేశానికి అంకితం చేశారు. ఆ తరువాత కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రెండవ ఎక్స్‌ప్రెస్‌ను జెండా ఊపి పారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వార ప్రధాన మంత్రి నరేంద్రమోది మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బహుళ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలతో విక్షిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో కీలకమైన ముందడుగు వేశామని చెప్పారు. అభివృద్ధి పనులు నిరంతరం విస్తరిస్తున్నాయని తెలిపారు. సుమారు రూ. 1లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో సుమారు రూ. 85,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను రైల్వేలకు అంకింతం చేయడం జరిగిందని చెప్పారు. 2014 సంవత్సరానికి పూర్వ ఈశాన్య రాష్ట్రాలలోని 6 రాజధానులకు రైల్వే అనుసంధానం లేదని 10వేల కంటే ఎక్కువ మానవ రహిత రైల్వే క్రాసింగ్‌లు ఉండేవని, కేవలం 35 శాతం రైల్వే లైన్లు ఉండేవన్నారు. నేడు రైల్వేల అభివృద్ధి ప్రధాన ప్రాధాన్యతలో ఒకటి అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలల్లో రైల్వేల భారి పరివర్తన ఊహకు మించి ఉంటుందని హామి ఇస్తున్నానని చెప్పారు. వందేభారత్ వ్యవస్థ దేశంలోని 250 జిల్లాలకు విస్తరించిందని,ప్రజల ఆంకాంక్షలకు అనుగుణంగా మార్గాలను పొడగించడం జరుగుతుందన్నారు. 1300 కంటె ఎక్కువ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి, భావి తరాల రైళ్లయిన వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లను ప్రారంభించడం, ఆధునీకరించడం, కోచ్ ఫ్యాక్టరీలను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే రైళ్లు, ట్రాక్‌లు, స్టేషన్ల నిర్మాణం మేడ్ ఇన్ ఇండియా పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. శ్రీలంక, మొజాంబిక్, సెనెగల్, మయన్మార్, సుడాన్ వంటి దేశాలకు మేడ్ ఇన్ ఇండియా లోకో మోటివీలు, కోచ్‌లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. భారతీయ రైల్వేలు ఆధునికత వేగంతో ముందుకు సాగుతూనే ఉంటాయని ఇది మోది హామి అన్నారు. అభివృద్ధి వేడుకలను కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో రైల్వేలు పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించాయని చెప్పారు. నేడు ప్రధాని రూ.85,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను ప్రారంభిం చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్రం లో మూడు వందేభారత్ రైళ్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 9 పీఎం గతి శక్తి కార్గో టెర్మినళ్లు, 11 గూడ్స్ షెడ్లు, రెండు జన ఔషధి కేంద్రాలు, 3 రైల్వే కోచ్‌లు రెస్టారెంట్లను ప్రారంభిం చామని చెప్పారు. రూ. 700 కోట్లతో సికిందరా బాద్, రూ. 500 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్, ఎంఎంటీఎస్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. త్వరలో చర్లపల్లి టెర్మినల్‌ను అందు బాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో విడియో కాన్ఫ రెన్స్‌ద్వార సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, జీఎం అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్ పాల్గొన్నారు.

# ప్రధాని మోడీని మూడోసారి గెలిపించండి

## కాంగ్రెస్, బిఆర్ఎస్ అనివీతి పార్టీలే : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అవినీతికి పాల్పడ్డాయని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. సికిందరాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లకాలంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. అవినీతిని అంతం చేసిందన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే ముచ్చటగా మూడో సారి మోడీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి సోషల్ మీడియా కార్యకర్త నిరంతరం ఎంతో అప్రమత్తంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5 వందల యేళ్ల కలను సాకారం చేసిన ఘనత మోడీ సర్కార్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయలేని పనిని ప్రధాని నరేంద్రమోడీ చేసి చూపించా రన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఘనత కూడా తమదేనన్నారు. త్రిపుల్ తలాక్ తీసేసిన వ్యక్తి కూడా మోడీనే అన్నారు. మహిళా రిజర్వేషన్, సిఎఎ నిర్ణయాలు చారిత్రాత్మకమన్నారు. సిఎఎను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిం దన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలేనని ఆయన ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయన్నారు. 12లక్షల కోట్ల అవినీతి కాంగ్రెస్ పార్టీ చేసిందని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే మోడీతోనే సాధ్యమన్నారు. రాహుల్‌బాబా విశ్రాంతి కోసం విదేశాలకు వెళతాడని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 2లక్షల కోట్లు ఖర్చుపెట్టారు.తెలంగాణకు మోడీ రూ 2లక్షల కోట్లకుపైగా ఖర్చు పెట్టారని గుర్తు చేసారు. సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదం భరతం పట్టినట్లు తెలిపారు. ఇండియా అలయన్స్, బిఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసినా బిజెపి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. 400 స్థానాల్లో 12కంటే ఎక్కువ స్థానాలను తెలంగాణ నుంచి గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న అమిత్‌షా రాత్రికి ఢిల్లీకి వెళ్లనున్నారు.

### అమిత్‌షాకు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం పలికిన కిషన్‌రెడ్డి

కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు మంగళవారం మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయంలో కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు స్వాగతం పలికారు. అమిత్‌షా బేగంపేట విమానాశ్రయానికి గం 2.04నిలకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు తరుణ్‌చుగ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, డి.కె.అరుణ, బండి సంజయ్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, గరికపాటి రామ్మోహన్‌రావు, ఈటల రాజేందర్, మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వెంకటనారాయణరెడ్డి, రాంచందర్ రావు, రవికుమార్, సునీల్‌బన్సల్ ఘనస్వాగతం పలికారు.

# మహాలక్ష్మితో ఆర్టీసి కళకళ

100 శాతం ఆక్యుపెన్సీ పెరిగింది

కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం

ఆర్టీసిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది : డిప్యూటీ సిఎం భట్టి

ఆర్టీసితో ప్రతీరోజూ లక్షలాది మంది క్షేమంగా గమ్యస్థానాలకు : మంత్రి కోమటిరెడ్డి



మంగళవారం హైదరాబాద్‌లోని డా.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్టీసి తొలి విడత మహాలక్ష్మి సిటీ ఎలక్ట్రిక్ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొన్నం, కోమటిరెడ్డి

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ కళకళలాడుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పది సంవత్సరాలుగా నిర్వీర్యమైన సంస్థలో బాండ్లు, కారుణ్య నియామకాలు, పీఆర్సీ, కొత్త నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు మహాలక్ష్మి పథకంతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ డా.అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం టీఎస్ఆర్టీసీ తొలి విడత మహాలక్ష్మి సిటీ ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం జరిగింది. తొలి దశలో 25 ఎలక్ట్రిక్ బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ఆర్టీసీ మహాలక్ష్మి ద్వారా కొత్తగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించుకోవడం శుభ పరిణామమన్నారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ విషయంపై సీఎం రేవంత్‌తో మాట్లాడ టానికి కేరళ వెళ్లాననీ, ఆ తరువాత జగ్జీవన్‌రాం భవనాన్ని ప్రారంభించుకోవడానికి వెళ్లిన సమయంలో ఈ విషయాన్ని తిరిగి గుర్తు చేశానన్నారు. ఆర్థిక మంత్రి ఒప్పుకుంటే తనకు అభ్యంతరం లేదని సీఎం రేవంత్ చెప్పారనీ, దీంతో ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీ సమస్య పరిష్కారమైందన్నారు. ఆర్టీసీని గత ప్రభుత్వం పట్టించుకోలేదనీ, మహాలక్ష్మి పథకం వచ్చిన తరువాత ప్రతి ఇల్లు కళకళలాడుతోందనీ ఆర్టీసీ కార్మికులు కష్టపడుతున్నారు, వారికి అభినందనలు తెలిపారు.

ఆర్టీసీకి సీఎం రేవంత్ సహా మంత్రులంతా సహకరిస్తున్నారనీ, ఆపరేషన్ లాస్ నుంచి బయటపడి పాత బకాయిలు కూడా తీర్చుకుంటామన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మొదటిసారి ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయనీ, కొత్త ఆలోచనలతో ఆర్టీసీ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళతామన్నారు. కాగా ఇదే కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఏరియర్ బాండ్స్ చెక్కులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులకు అందించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకంతో గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ ప్రస్తుతం లాభాల్లోకి వెళ్లడం గర్వకారణమని అన్నారు. తమ దైనందిన జీవితంలో మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవడం వల్ల ఆర్టీసీ బస్సులన్నీ నిండుగా వెళుతున్నాయనీ, మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణకు తలమానికమైన ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఆర్టీసీ సిబ్బంది పడుతున్న కష్టాన్ని శ్రమను గుర్తించే వేతన సవరణ చేసి 21 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని చెప్పారు. టీఎస్ఆర్టీసీని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనీ, మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. టీఎస్ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రతీ రోజూ లక్షలాది మందిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నారని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఇలాగే పనిచేస్తూ దేశంలోనే టీఎస్ఆర్టీసీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ మాట్లాడుతూ తమ ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు 25 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.879 కోట్ల డబ్బును ఆదా చేసుకున్నారని తెలిపారు. రాబోయే ఐదారు నెలల్లో ప్రభుత్వ సహకారంతో 2515 బస్సులను వాడకంలోకి తీసుకొచ్చేలా ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసిందని వెల్లడించారు.

# మహిళల భద్రతకు టి.పోలీసు మరో యాప్

క్యాబ్‌ల్లో ప్రయాణించే మహిళల కోసం 100తో అనుసంధానం

సచివాలయంలో ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** మహిళల భద్రతకు సంబంధించి రాష్ట్ర పోలీసు శాఖ మరో యాప్‌ను రూపకల్పన చేసింది. క్యాబ్‌లలో ప్రయాణించే మహిళల కో సం తయారు చేసిన ఈ యాప్‌ను డయల్ 100కు అనుసంధానం చేశారు. దీనిని సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం నాడు సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర భంగా సిఎం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణతో పాటు మహిళల రక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రగామిగా వున్నారని అన్నారు. మహిళల రక్షణ కోస ం మహిళా భద్రతా విభాగం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఇవన్నీ మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే క్యాబ్‌ల తో పాటు కార్లలో ఒంటరిగా ప్రయాణాలు సాగించే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారికి రక్షణగా వుండేందుకుగానూ కొత్తగా టి.సేఫ్ (ట్రావెల్ సేఫ్) పేరిట కొత్త యాప్‌ను పోలీసు శాఖ రూపొందించిందని సిఎం తెలిపారు. పోలీసు శాఖలో అత్యవసర సమయాలలో వాడే 100కు దీనిని అనుసంధానం చేయడం జరిగిందని ఆ యన తెలిపారు. మహిళలు ప్రయాణాలు సాగించే సమయంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినపుడు తమ సెల్‌ఫోన్‌లలోని ఎస్‌ఓఎస్ యాప్ బటన్‌పై ఒక క్లిక్ చేస్తే స మీపంలోని పోలీసులకు వెంటనే సమాచారం అంది వారు సహాయం కోసం వస్తారని సిఎం తెలిపారు. దేశంలో ఈ తరహా వ్యవస్థ ఏర్పాటవడం ఇదే తొలిసారి అని ఆ యన వెల్లడించారు. ఈ తరహా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు పోలీసు శాఖను సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజ నరసింహ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవి గు ప్తా, హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, నిఘా విభాగం అధిపతి శివధర్ రెడ్డి, మహిళా భద్రత విభాగం, సిఐడి విభాగం అధిపతి శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో భారీగా మాల్‌ప్రాక్టీస్ కేసులు

నేటితో ముగియనున్న మొదటి సంవత్సరం పరీక్షలు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ .. మంగళవారం జరిగిన సెకండియర్ పరీక్షల్లో భారీగా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. ఇంటర్ పరీక్షలు మొదలై 10 రోజులు అవుతున్నాయి. 10వ రోజైన మంగళవారం జరిగిన పరీక్షల్లో అత్యధికంగా 57 కేసులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. నేడు(బుధవారం) జరిగే కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలతో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగియనున్నాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్ పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-2 పరీక్షలు జరిగాయి. 57 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాగా.. వాటిలో జయశంకర్ భూపాలపల్లిలో 27 కేసులు, నిజామాబాద్ జిల్లాలో 26 కేసులు నమోదు కాగా.. పెద్దపల్లిలో మూడు, హైదరాబాద్‌లో ఒక కేసు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతిఓజా తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 96.9 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో జరిగిన పరీక్షలకు 4,65,403 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,50,625 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.9 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా .. 14,778 మంది గైర్హాజరు అయ్యారు. ఇంటర్ పరీక్షల పరిశీలనకు ఇంటర్ బోర్డు నుంచి జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, నిజామాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు అబ్జర్వర్స్‌ను పంపించినట్టు బోర్డు కార్యదర్శి తెలిపారు.

# జూన్ 30న డిఎఒ పరీక్షలు

24న హాస్టల్ వార్డెన్ పరీక్షలు

తేదీలను ప్రకటించిన టిఎస్‌పిఎస్సీ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్వహిస్తున్న పోటీ పరీక్షల్లో మరికొన్నింటికి పరీక్షల నిర్వహణ తేదిలను కమిషన్ ప్రకటించింది. డైరక్టర్ ఆఫ్ వర్క్స్ శాఖలోని 53 డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్(డీఏవో) పోస్టుల భర్తీ కోసం 2022 ఆగస్టు 4న జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 8/2022కి సంబంధించి పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహించాలని.. పరీక్షలను జూన్ 30న నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల్లోని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మాట్రిన్, వార్డెన్ తదితర 581 పోస్టుల భర్తీ కోసం జూన్ 24న సీబీఆర్‌టీ విధానంలో పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

# రైతన్న సంక్షేమానికి సర్కారు కృషి

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), మార్చి 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్.జిల్లెల చిన్నారెడ్డి సన్మాన సభ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాన్ని తెలుసుకుని రైతుల సంక్షేమం కోసం పని చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని తెలిపారు. ప్రభుత్వం ఆశయాలను, లక్ష్యాలను వ్యవసాయ శాఖఅధికారులు, క్షేత్ర స్థాయిలో ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని సంకల్పంతో డాక్టర్.చిన్నారెడ్డి నలభై ఒక్క మంది ఎమ్మెల్యేలతో ఆనాడు సోనియాగాంధీకి వినతి పత్రం అందజేశారని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించిన పరిశోధనలను రైతులకు క్షేత్ర స్థాయిలో అందించి రైతులకు అండగా ఉండవలసిన బాధ్యత అధికారులు, శాస్త్రవేత్తలపై ఉందని ఆయన తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్.చిన్నారెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భారీ గజమాలతో సన్మానించారు.

# 16న పెళ్లి.. అంతలోనే అదృశ్యం

ఎస్సారెస్పీ కాల్వలో మృతదేహం లభ్యం



భూక్యా కృష్ణ తేజ (ఫైల్)

**వరంగల్, ప్రభాతవార్త :** మరో ఐదు రోజుల్లో పెళ్లి.. అంతలోనే వరుడు అదృశ్యమయ్యాడు.. పెళ్లి కార్డులు పంచడానికి వెళ్లిన అతడి బైక్ హసన్‌పర్తి మండలం పలివేల్పుల ఎస్సారెస్పీ కాల్వ వద్ద లభ్యం కాగా, వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో అతడి మృతదేహం లభ్యమైంది. వివరాలు.. బాధితుడి తల్లి శకుంతల సోమవారం కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హనుమకొండ పట్టణంలోని గోకుల్‌నగర్‌కు చెందిన భూక్యా కృష్ణ తేజ వివాహం ఈ నెల 16న నర్సంపేటకు చెందిన యువతితో పెళ్లి నిశ్చమైంది. ఈ క్రమంలో పెళ్లి పత్రికలు పంచడానికి ఈనెల 10వ తేదీన వెళ్లిన కృష్ణతేజ తిరిగిరాలేదు. దీంతో కుంటుబసభ్యులు ఆందోళనకు గురై బంధువులు, మిత్రుల ఇళ్లలో గాలించారు. ఎక్కడా ఆచూకీ లభ్యం కాలేదు. కాగా, పలివేల్పుల ఎస్సారెస్పీ కాల్వ కట్ట వద్ద రెండు రోజుల నుంచి ఓ బైక్ పార్క్ చేసి ఉందనే సమాచారం మేరకు స్థానికి ఎస్సై రాజ్‌కుమార్ ఘటనా స్థలికి వెళ్లారు. బైకు పరిశీలించగా అందులో పెళ్లి పత్రికలు లభ్యమయ్యాయి. వెంటనే బాధితుడి కుటంబ సభ్యులకు సమాచారం అందించారు. కాగా, వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం శివారు ఎస్సారెస్పీ కెనాల్‌లో కృష్ణ తేజ మృతదేహం లభ్యమైంది. మృతుడి కుటుంబు సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కృష్ణ తేజ.. బైక్ పార్క్‌చేసి ఎస్సారెస్పీ కాల్వలో కొట్టుకుపోయాడా ? లేక పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వైద్య కళాశాలల్లో 4,356 టీచింగ్ పోస్టులకు గ్రీన్‌సిగ్నల్

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ : మంత్రి దామోదర రాజనరసింహ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో అధ్యాపకులు, సిబ్బంది కొరతను తీర్చడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా 26 ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 2021 అక్టోబర్ నుంచి ఖాళీగా ఉన్న 4356 టీచింగ్ పోస్టులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డి పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో భాగంగా 4356 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ జీవో 98 విడుదల చేసిందని మంత్రి దామోదర పేర్కొన్నారు. ఇందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1459, ట్యూటర్లు 412, సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ 1201 పోస్టులను భర్తీ చేయడానికి సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి పోస్టుల భర్తీకి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతీ ఏటా రూ.634 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6958 స్టాఫ్ నర్సుల నియామకాల్లో భాగంగా మెడికల్ కాలేజీల్లో నియామకాలు చేపట్టామన్నారు. వైద్య కళాశాలలకు అనువైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన వైద్య విద్యను రాష్ట్రంలో అందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నదని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో నేషనల్ మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో ఆధార్ బేస్డ్ అటెండెన్స్ మానిటరింగ్ సమస్యలను అధిగమించబోతున్నామన్నారు. ఈ నియామకాలు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని డిస్ట్రిక్ట్ కమిటీ సత్వరమే చేపట్టాలని హెల్త్ సెక్రటరీని మంత్రి దామోదర ఆదేశించారు.

# ర్యాంకింగ్‌లో అట్టడుగున తెలంగాణ డిస్కంలు

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) పనితీరులో తెలంగాణ పంపిణీ సంస్థలు వెనుకబడిపోయాయి. వివిధ విభాగాల్లో కనపరచిన పనితీరు ఆధారంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి జాతీయ విద్యుత్ ఆర్థిక సంస్థ (పీఎఫ్‌సీ) తాజాగా ర్యాంకులను విడుదల చేసింది. ఈ ర్యాంకుల ఆధారంగానే ఆర్థిక సంస్థలు, బ్యాంకులు విద్యుత్ పంపిణీ సంస్థలకు రుణాలు మంజూరు చేస్తాయి. దేశ వ్యాప్తంగా వివిధ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇచ్చిన ఈ ర్యాంకుల్లో తెలంగాణలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)కు సి గ్రేడ్ లభించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 44వ ర్యాంకు, వరంగల్ కేంద్రంగా కలిగిన ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 46వ ర్యాంకు లభించింది. దేశంలోని మొత్తం 53 విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరును జాతీయ స్థాయిలో మదింపు చేస్తే ముంబాయి, ఢిల్లీ, గుజరాత్, ఒడిశా, హరియాణా రాష్ట్రాల్లోని 14 విద్యుత్ పంపిణీ సంస్థలకు మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ లభించింది. మరో 4 విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏ గ్రేడ్, 7 డిస్కంలకు బి గ్రేడ్, 13 డిస్కంలకు బి మైనస్ గ్రేడ్, 11 విద్యుత్ పంపిణీ సంస్థలకు సి ర్యాంకు మిగిలిన వాటికి సి మైనస్ ర్యాంకులు వచ్చాయి.



మాదిగ, మాదిగ ఉపకులాల సమావేశంలో ప్రసంగిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ

# మెజారిటీ స్థానాలు గెలవాల్సిందే

నేతలకు దిశానిర్దేశం చేసిన కేంద్రహోంమంత్రి

అమిత్‌షాను కలిసిన మందకృష్ణమాదిగ, అరూరి రమేష్

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు గెలవాల్సిందేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతలకు దిశానిర్దేశనం చేశారు. రాష్ట్ర పర్యటనలో అమిత్ షా మంగళవారం సాయంత్రం రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, నేతలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటల రాజేందర్, డికె అరుణతో పాటు రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా మెజారిటీ స్థానాలు గెలిచే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా కలిసి కట్టుగా పనిచేయాలని నేతలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్ర నుంచి 12 స్థానాలు గెలవాల్సిందేనని నేతలకు టార్గెట్ విధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పెరిగిన ఓటు బ్యాంకు అనుగుణంగా మరింత ఓటు బ్యాంకును ఈ సారి ఎన్నికల్లో పెంచాలన్నారు. ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదులకోవద్దని సూచనలు చేశారు. ప్రచారం ఉధృతంగా నిర్వహించాలంటూ నేతలకు సూచించారు. కాగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణమాదిగతో పాటు ఆరూరి రమేష్‌లు కలిసారు.

### మాదిగలను నమ్మించి మోసగించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 12, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ ఉంటేనే మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు మేలు జరుగుతుందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న మాదిగ, మాదిగ ఉపకులాల సమావేశంలో భాగంగా మంగళవారం ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సంజీవయ్యనగర్ బస్తీలో మాదిగ, మాదిగ ఉపకులాల సమావేశం ఎంఎస్‌పి అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మందకృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో మాదిగలకు వర్గీకరణ విషయంలో అండగా ఉన్న ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని, ఆ పార్టీకి మాత్రమే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ మద్దతు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మాదిగలను నమ్మించి మోసం చేశాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో వర్గీకరణ సాధించి తీరుతామని, ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంలో మాదిగలకు అండగా ఉంటూ ఎనలేని కృషి చేస్తున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి మాదిగ ప్రజలంతా రాజకీయంగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# చేర్యాల మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ సస్పెన్షన్



మున్సిపల్ కమిషనర్ రమేష్

**చేర్యాల, మార్చి 12, ప్రభాతవార్త: చేర్యాల మున్సిపల్** కమీషనర్‌గా నెల రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన తన్నీరు రమేష్‌ను సంబంధిత అధికారులు సస్పెండ్ చేసినట్లు మంగళవారం ఉత్తర్వులు జారిచేశారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం మున్సిపాలిటీలో కమీషనర్‌గా విధులు నిర్వహించిన ఆయన ఫిబ్రవరి 13న బదిలిపై చేర్యాలకు వచ్చారు. బదిలీపై వచ్చిన మరుసటి రోజు ఫిబ్రవరి 14న నస్పూర్‌లో అక్రమంగా 9 బిల్డింగ్‌లకు పర్మిషన్లు ఇచ్చాడని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి సస్పెండ్ చేశారు. చేర్యాలలో బాధ్యతలు చేపట్టి నెల రోజులు గడుస్తుంది. ఫిబ్రవరి 13న బదిలిపై చేర్యాల మున్సిపాలిటికి వచ్చిన ఆయన మార్చిలో12లో సస్పెండ్ అయ్యారు.

# 'ప్రజావాణి'కి పోటెత్తిన జనం

## వివిధ సమస్యలతో ముఖ్యమంత్రికి వినతులు



రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడికి సమస్య వివరిస్తున్న సమగ్రశిక్ష అభియాన్ మండలస్థాయి అకౌంటెట్స్ అసోసియేషన్ సభ్యులు

**బేగంపేట, మార్చి 12, ప్రభాతవార్త :** తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పంజాగుట్టలోని మహాత్మా జ్యోతిబాపూలే భవనంలో వారంలో రెండురోజులు మంగళవారం, శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంది. మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. వివిధ జిల్లాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను నేరుగా వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ప్రజావాణికి 1,470 దరఖాస్తులు రాగా, వీటిలో రెవెన్యూ సమస్యలపై 327, హౌసింగ్ 251, పిఆర్ అండ్ ఆర్‌డి 200, మైనార్టీ వెల్ఫేర్ 145 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన దరఖాస్తులు వివిధ రకాలైన సమస్యలపై వచ్చాయి.

రంగారెడ్డి జిల్లా కట్టంగూర్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన దండు గౌతమ్ కాళ్లు, చేతులు పనిచేయనిస్థితిలో బాలునికి ఫించన్ ఇప్పించాలని, బాలుని విద్యాభ్యాసానికి సహాయం అందించాలని కోరేందుకు మహాత్మా జ్యోతిబా పూలే భవనానికి వచ్చి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. తనకు ఇద్దరు కుమారులని పెద్దవాడు ఇలా నడవలేనిస్థితిలో ఉన్నాడని, ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నాడని, రెండవ కుమారుడు దండు భానుప్రసాద్ 2వ తరగతి చదువుతున్నాడని, తాను పేదకుటుంబానికి చెందిన వ్యక్తినని తన కుమారుడిని ఆదుకోవాలని బాలుని తండ్రి, మేనమామ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు.

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్‌కు చెందిన ఎండి అబ్దుల్ రజాక్ తన కుమారుడు ఎండి రియాజ్ హీమోఫీలియా వ్యాధి పీడితుడని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా 1200 మంది ఉన్నారని, మూడు నెలలుగా ఫ్యాక్టర్ 8, 9, 7 ఇంజక్షన్ల సరఫరా నిలిచిపోయిందన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్యాక్టర్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు.

గిరిజన నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని, ఎస్‌టి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్‌నాయక్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువకులు తరలివచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. సమగ్ర శిక్షా అభియాన్‌లో మండల స్థాయి అకౌంటెంట్స్ నియామకాలు చేపట్టాలని కోరుతూ సమగ్ర శిక్షా అభియాన్ మండలస్థాయి అకౌంట్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. యదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం టి రాపాక గ్రామానికి చెందిన 26 కుటుంబాలు సర్వే నెంబర్ 316-ఎలో 10.16 గుంటలు మొత్తం 54.36గుంటలు భూమిని తాము 1992 డిసెంబరు 28న కోనుగోలు చేసుకున్నామని, జనవరి 6 1993లో రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నామని 1992-93 నుంచి 2000-2001వరకు పహాణిలో అనుభవ కాలంలో నమోదయి ఉన్నామని, తర్వాత కాలంలో వక్ఫ్‌బోర్డు భూమిగా నమోదైందని, వక్ఫ్‌బోర్డు యాక్ట్ 1995ను రద్దు చేసి మా పట్టాదారు పాసుబుక్కులు ఇప్పించాలని సత్తయ్య, రాములు, మూల నర్సయ్య, సాయిలు తదితరులు ప్రజావాణిలో ఫిర్యాదు నమోదు చేసుకున్నారు.

ఉప్పల్‌కు చెందిన వృద్ధురాలు కె.లలిత నవంబరు నెల నుంచి తనకు పెన్షన్ నిలిచిపోయిందని, జీడిమెట్లకు చెందిన ఎం.కృష్ణవేణి తనకు పెన్షన్ అసలు లేదని ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.

# ఆ ఒక్కటీ అడక్కు..ఎంజాయ్ చేసేలా ఉంటుంది: 'అల్లరి' నరేష్

హీరో అల్లరి నరేష్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఆ ఒక్కటీ అడక్కు.. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చికల నిర్మిస్తున్నారు., భరత్ లక్ష్మీపతి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఫారియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం వేసవిలో విడుదల కానుంది.. టైటిల్ గ్లింప్స్, సినిమా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇచ్చారు.. ఫ్లాట్‌లైన్ చాలా చాలా ఆసక్తికరంగా ఉంటుందని తెలిపారు. పాన్ ఇండియా లాంటి సమస్య పెళ్లిని ఎంచుకుని మల్లి అంకం దీన్ని వినోదాత్మకంగా రూపొందించారు..



అల్లరి నరేష్ తన అల్లరితో మళ్లీ అలరించారు.. తన కామిక్ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు.. నరేష్ గర్ల్ ఫ్రెండ్‌గా ఫరియా అబ్దుల్లా కూల్‌గా కన్పించారు.. వెన్నెల కిశోర్ , వైవా హర్ష వంటి హాస్యనటులు మరింత వినోదానర్ని పంచారు.. సూర్య క్యాప్సర్ చేసిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, నాన్నగారి ఆ ఒక్కటీ అడక్కు సినిమాకు ఈ సినిమాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఇది ఎలాంటిసీక్వెల్ కాదని అన్నారు నాన్నాగారి సినిమాలో జీవితంలో సెటిల్ కాకుండా పెళ్లిచేసుకునేవాడి కథ .. అనిచెప్పారు. . ఇందులో సెటిల్ అయినా పెళ్లి కాని వాడి కథ అన్నారు. చాలా హిలేరియస్‌గా సినిమాను చేశామన్నారు. వింటేజ్ నరేష్ రావాలని చాలా మంది అడుగుతున్నారని అన్నారు.. మళ్లీ కామెడీ సినిమాలు చేయాలని కోరారు. చాలా ఆరోగ్యకరమైన కామెడీ చేయాలనే ఉద్దేశ్యంతోనే కథపై చాలా శ్రద్ధ తీసుకుని సినిమాచేశామన్నారు. నా బలం. కామెడీ, ఈసారి మరింత నవ్వించేలా ఈ సినిమాను చేశామన్నారు. మంచి కంటెంట్ ఉన్న కామెడీ ఎంటర్ టైనర్ అని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత రాజీవ్ చిలక, దర్శకుడు మల్లి అంకం, అబ్బూరి రవి తదితరులు మాట్లాడారు.

# 'ఓం భీమ్ బుష్' ఫన్ లైడర్‌గా ఉంటుంది

ఓ0 భీమ్ బుష్ క్రేజీఫన్ రైడర్.. హీరో శ్రీవిష్ణు , ప్రియదర్శి, రాహుల్ తదితరులు నటించారు. వి.సెల్యూలాయిడ్ సునీల్ బలుసు కలిసి నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది. ఈ నేపథ్యలో యూనిట్ మీడియాతో మాట్లాడింది. సన్నీ ఎంఆర్ గతంలో స్వామిరారా.. ఉయ్యాల జంపాలా..లతోపాటు నా హుషారు సినిమాకు కూడాచేశారన్నారు.



నిర్మాతలువంశీ, విక్రమ్ సునీల్ గార్లు వ్యవహరించారని తెలిపారు. కథ చెప్పగానే ఓకే చేశానని అన్నారు. ఇప్పటి వరకు సినిమా చూసిప వానంతా. చాలా పాజిటివ్‌గా స్పందిచారని తెలిపారు. తప్పకుండా మ్యాజిక్ క్రియేట్ అవుతుందని తెలిపారు.

# 'రోటీ కపడా రొమాన్స్' సాంగ్ రిలీజ్

హుషారు వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన లక్కీమీడియా అధినేత బెక్కం వేణుగోపాల, సృజన్ కుమార్ బొజ్జలతో నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్ నటించారు. ఈచిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు ఏప్రిల్ 12న ఈచిత్రం విడుదలకానుంది. తాజాగా



ఈ చిత్రం నుంచి ఓ మై ఫ్రెండ్ అనే లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. బిగ్ బాస్‌ఫేం

# ఆ సమయంలో ఇబ్బంది పడకుండా ఉండాలంటే..



నేషనల్‌క్రష్ రష్మిక మందన్న ఇటీవల సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటోంది.. తాజాగా తన పీరియడ్స్ బాధ గురించిషేర్ చేసింది.. ఆ సమయంలో వచ్చేనొప్పిని తట్టుకోవాలంటే ఏంచేయాలి? ఆ నొప్పి నుంచి కాస్త అయినా ఉపశమనం పొందాలి..అంటే ఏం చేయాలి? అంటూ నెట్టింట ఒక పోల్‌ను పెట్టటం ద్వారా తన బాధను చెప్పుకొచ్చింది.. ఐస్‌క్రీమ్, చాక్లెట్స్ తినా? ఎవరైనా కొట్టాలా? ఏదైనా సినిమా చూడాలా? ఏడుస్తూ కూర్చోవాలా? అంటూ ప్రశ్నించి తనకు ఒకసమాధానం చెప్పండి..అంటూ రష్మిక ఇన్‌స్టా స్టోరీలో పేర్కొంది.. ప్రస్తుతం ఈపోస్ట్ తెగ వైరల్ అవుతోంది.. నెట్టింట ఆమె ఫాలోవర్స్ తోచిన సలహాలు ఇవ్వటం మొదలెట్టారు.. అమ్మడు కెరీర్‌విషయానికొస్తే,, ప్రస్తుతం పుష్ప2 సినిమాలో నటిస్తోంది.. ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లోని సినిమాలో కూడా నటిస్తోంది.. ఇంకా రెండు లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో కన్పించనుంది.ఇదిలా ఉండగా, యానిమల్ చిత్రం తర్వాత ఈ భామ బాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారింది.



న్యూ ఫోటో లుక్: శ్రద్ధా కపూర్

# నా దేశం కోసం.. నా ప్రజల కోసమే 'రజాకార్'

బాబీ సింహా. వేదిక, అనుష్య త్రిపాఠి , ప్రేమ తదితరులు నటించిన చిత్రం రాజాకార్.. మార్చి 15న విడుదల కానుంది. దక్షిణాది భాషల్లో ప్రేక్షకులను అలరించనుంది. నిర్మాత గూడూరు నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే... నాచులర్‌గా జరిగిన కథ అని



అన్నారు. ఎవరు వ్యతికేస్తున్నారు.. రజాకార్ల వారసులువ్యతిరేకిస్తారు. అనేఅంశాలుంటాయని తెలిపారు. 2022 జనవరి 27న రేణిగుంట ఎయిర్‌పోర్టులో దిగాను నా పొలిటికల్ కెరీర్ అయిపోయిందని అన్నారు. ప్రతి పాత్రకు అరుదైన న్యాయం జరిగిందని తెలిపారు.

# 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' లుక్

తెలుగు ప్రేక్షకులు మెచ్చిన నటుడు రావు రమేష్., తండ్రి రావుగోపాలరావుకు తగ్గ తనయుడిగా పేరుతెచ్చుకున్న నటుడు..ఇపుడు ఆయన హీరోగా , టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం మారుతి నగర్ సుబ్రహ్మణ్యం. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. రావు రమేష్ సరసన ఇంద్రజ



నటిస్తోంది.. అంకిత్ కొయ్య,రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ కీలక పాత్రల్లో నటించారు. పీబీర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై ఈసినిమా రూపొందుతోంది. ఇందులో రావు రమేష్ పాత్ర చూస్తే హైలెట్‌గా నిలిచిందిన. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మాతలు. ప్రేక్షకులే ముఖ్యఅతిథులుగా పిబిఆర్ సినిమాస్ లోకమాత్రే సినిమాటిక్స్ , సంస్థలపై ఈసినిమా రూపొందుతోంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహేన్ కార్య నిర్మాత్కలు.మారుతి సుబ్రహ్మణ్యం టీం చేసిన కొత్త ప్రయత్నానికి మంచి స్పందన వస్తోందన్నారు. దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ, ఇప్పటి వరకు రావు రమేష్ చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రలో ఉంటుందన్నారు. రావు రమేష్ తదితరులు మాట్లాడారు.

# ఫ్యామిలీ స్టార్ నుంచి సెకండ్ సింగిల్ రిలీజ్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీస్టార్ సినిమా నుంచి సెకండ్ సింగిల్ కళ్యాణి వచ్చా వచ్చా.. రిలీజైంది.. వెడ్డింగ్ సెలబ్రేషన్స్ సందర్భంగా వచ్చే ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. గోపీసుందర్ సంగీతం అందించారు. ఈపాటలో విజయ్, మృణాల్ ఠాకూర్ అప్పీరియన్స్ బ్యూటిఫుల్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. కళ్యాణి వచ్చా వచ్చా... లిరికల్ సాంగ్



ఆకట్టుకుంది. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు. ప్రొడ్యూసర్ వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఈసినిమా ఏప్రిల్ 5న తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది.

# 'మార్కెట్ మహాలక్ష్మి' ట్రైలర్ లాంచ్

మార్కెట్ మహాలక్ష్మ ట్రైలర్ ఒక తండ్రి తన కొడుక్కి పెళ్లి కట్నంకోసమే చేయాలనుకోవటంతో స్టార్ట్ అవుతుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఎంతో విభిన్నంగా అందరినీ ఆకట్టుకునేలా ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్నాయి..తండ్రి కొడుకుకి తీసుకురావటం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన పార్వతీశం వాటిని తిరస్కరించటం,. ఇలా ఉండగా, ఒక రోజు మార్కెట్‌లో




మహాలక్ష్మి ని చూసి ప్రేమలో పడతాడు హీరో. ఆ తర్వాత ఇంప్రస్ చేయటానికి జరిగిన సిచువేషన్స్ , కష్టాలు, చివరికి వీరెలా కలిశారన్నదే చిత్రమన్నారు,. ఈ చిత్రం త్వరలో విడుదల కాబోతోంది.

# త్రిషకి 'విశ్వంభర' కానుక



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ భారీ సోషియో ఫాంటసీ సినిమాలో హీరోయిన్‌గా సీనియర్ స్టార్ భామ త్రిష నటిస్తోంది.. ఈచిత్రంలో జాయిన్ అయినప్పటి నుంచి త్రిష చాలా విషయాలను సోషల్‌మీడియాలో ఆసక్తికరంగా పోస్టుచేస్తోంది..ఈసినిమాతో ఆమె ద్విపాత్రాభినయం అంటూ టాక్ విన్పిస్తోంది. ఇదిలా ఉంటే, తాజాగా త్రిష సోషల్‌మీడియాలో షేర్ చేసిన పోస్ట్ ఆసక్తికరంగా మారింది.. గత కొన్ని రోజులుగా విశ్వంభర సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్న ఆమెకు మెగాస్టార్ చిరంజీని నుంచి చిరుబహుమానం అందింది.. ఆ విషయాన్ని ఈ భామ సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది.. చిరు సార్ తనకు టెంపరేచర్ కంట్రోల్స్ మగ్‌నుబహుమతిగా ఇచ్చారంటూ పేర్కొంది.. చిరు ఇచ్చిన అరుదైన ఫ్యాన్సీ మగ్‌ను త్రిష సోషల్‌మీడియా ద్వారాషేర్ చేసి కృతజ్ఞతలు తెలుపుతూ, తన ఆనందాన్ని పంచుకుంది.. ఇక విశ్వంభరసినిమా విషయానికొస్తే, యూవీ క్రియేషన్స్ సంస్థలో భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# బాలయ్య సినిమా అదిరిపోయే లెవల్లో ఉంటుంది: ఊర్వశి రౌతేలా




నందమూరి నటసింహం నందమూబారి బాలకృష్ణ హీరోగా, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. బాలకృష్ణ కెరీర్‌లో 109వ చిత్రంగా ఇది రాబోతోంది.. ఈచిత్రం నుంచి రీసెంట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ ట్రీట్ ఫస్ట్ గ్లింప్స్ తో మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రంతో బాలకృష్ణ పాన్‌ఇండియా ఎంట్రీ ఇస్తున్నట్టుయంగ్ బ్యూటీ ఊర్వశి రౌటేలా రివీల్ చేసింది.. తాను ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నానని చెప్పుకొచ్చింది.. మరి తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో బాలయ్య109 పాన్‌ఇండియా సినిమా అంటూ కన్ఫర్మ్ చేసేసింది.. తన తదుపరి బిగ్గెస్ట్‌మూవీ పాన్‌ఇండియా సినిమా అంటూ, బాలయ్య 109 చిత్రమని, గ్లింప్స్ యూట్యూబ్‌లో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతోందని రివీల్ చేసింది.. ఈచిత్రానికి థమన్

# వేసవిలో ఇవి పాటిస్తే అందం..



వేసవికాలం వచ్చిందంటే, చెమట, ఉక్కపోత సమస్యలు మొదలు. విపరీతమైన ఎండ, చెమట కారణంగా చర్మ సమస్యలు, మొటిమలు, ముఖం ట్యాన్ మార్పులు కూడా చుట్టుముడతాయి.

**రోజంతా అధిక వేడి కారణంగా, తేమ తగ్గిపోతుందని చర్మ సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పాటించాలంటారు స్కిన్ కేర్ నిపుణులు.**



వాటర్ బేస్ట్ కూరగాయలు, పుచ్చకాయ, ద్రాక్ష లాంటి సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చ, దోస, టమోటా వంటి నీరు అధికంగా ఉండే కూరగాయల వల్ల చర్మం తేమగా మృదువుగా ఉంటుంది ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. అలాగే కొబ్బరి నీళ్లు, పల్చని మజ్జిగ లేదా లస్సీ తీసుకుంటే దాహార్తిని తీర్చడమే కాదు, ఆరోగ్యానికి మంచిది.

వేసవిలో వచ్చే అత్యంత సాధారణ సమస్య మొటిమలు చర్మంలోని బాక్టీరియా, నూనెలు చెమటతో మిళితం కావడం వల్ల రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు ఏర్పడటం వల్ల జిడ్డు చర్మం ఉన్నవారు వీటితో ఎక్కువగా బాధపడతారు. హానికరమైన యువి కిరణాలకు గురైనప్పుడు, మెలనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. మెలనిన్ ఫోటోప్రొటెక్టివ్ లక్షణాలను కలిగి ఉంది. దీంతో చర్మం టాన్డ్‌గా మారుతుంది. ఇంకా దురద, దద్దుర్లు, చెమట పొక్కులు ప్రిక్లీ హీట్, సన్ బర్న్ లాంటి సమస్యలొస్తాయి.

**.. ఫేస్ ప్యాక్స్ :** పాలు, తేనె, ఆలోవెరా, పుచ్చ, బప్పాయి, టమాటా, పసుపు లాంటి సహజమైన పదార్థాలతో ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖంపై 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై మృదువుగా చేతులతో మసాజ్ చేయండి. కొద్ది సేపటి తర్వాత సాధారణ నీళ్లతో ముఖాన్ని కడుక్కుంటే మెరిసే చర్మాన్ని పొందవచ్చు.

.. నీళ్లు, నీరు ఎక్కువగా ఉండే కూరగాయలు, పండ్లు... వీటితోపాటు వేసవిలో అన్ని సమయాల్లో నీరు ఎక్కువగా తాగాలి. ఎండలోకి వెళ్లేడపుడు సన్ స్క్రీన్ వాడాలి. కనీసం వారానికి రెండుసార్లు ఫేస్ స్క్రబ్ ఉపయోగించండి. హెవీ మేకప్‌కు దూరంగా ఉండాలి. జిడ్డులేని మాయిశ్చరైజర్ వాడాలి. కళ్లు, పెదవులు, పాదాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. హానికరమైన సన్‌రేస్ నుండి కళ్లను కాపాడుకునేందుకు ఎప్పుడూ సన్ గ్లాసెస్ ధరించండి. ఇంకా పెదాలు ఎండిపోకుండా ఉండాలంటే రాత్రిపూట పెదాలకు నెయ్యి, పగలు లిప్ బామ్, కళ్లు పొడిబారకుండా సురక్షితమైన జెల్ వాడాలి.

# మహిళలు సొంతకాళ్లపై నిలబడాలనే..

**పారిశ్రామిక వేత్తల కుటుంబంలో పుట్టలేదు. కానీ, ఓ కంపెనీని సమర్థంగా నిర్వహించే స్థాయికి ఎదిగారు. గ్రామీణ నేపథ్యమూ లేదు. అయితేనేం, సేంద్రియ వ్యవసాయం చేపట్టారు. చదివింది అకౌంటెన్సీ అయినా.. పాటలు కడతారు. సంగీతం సమకూరుస్తారు. రేపటితరం అంత్రప్రెన్యూర్స్‌కు దిశానిర్దేశం చేస్తారు. సామాజిక సేవకూ సమయం కేటాయిస్తారు. ఏకశిల కెమికల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ గొడవర్తి బహుముఖ ప్రజ్ఞకు మూలాలేమిటి? ఆమె మాటల్లోనే ఆ విజయ రహస్యం తెలుసుకుందాం.**

నాన్న వ్యవసాయ రంగంలో పనిచేశారు. దీంతో జగిత్యాల, మెట్‌పల్లి, నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విద్యాభ్యాసం చేశాను. కామర్స్‌లో మాస్టర్స్ చదివాను. డిగ్రీ చదువుతున్నప్పుడే.. టైపిస్ట్ ఉద్యోగంలో చేరాను. క్రమంగా సీనియర్ అకౌంటెంట్ స్థాయికి వెళ్లాను. పారిశ్రామిక నేపథ్యం ఉన్న కుటుంబం కాకపోయినా.. అంత్రప్రెన్యూర్‌షిప్ గురించి చర్చించుకునే వాతావరణంలో పెరిగాను. ఆడపిల్లల నాలుగు గోడలకు పరిమితం కాకూడదనేవారు అమ్మానాన్న. మహిళల అభిప్రాయాలకు పెద్దపీట వేసే కుటుంబానికి కోడలిగా వెళ్లడం నా అదృష్టం. అప్పటికే మా వారు హైదరాబాద్‌లో ఏకశిల కెమికల్స్ పేరుతో పరిశ్రమ ప్రారంభించారు. ఆయనకు చేదోడుగా నిలవాలనే ఉద్దేశంతో నేనూ ఫ్యాక్టరీకి వెళ్లేదాన్ని. నా నైపుణ్యాలు, అకౌంటింగ్ సామర్థ్యాలను గుర్తించి కంపెనీలో ముఖ్య బాధ్యతలు అప్పగించారు. ఆయన మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నప్పటికీ ఇండస్ట్రీ వ్యవహారాల్లో అన్నిటికీ నేనే అన్నట్టుగా బాధ్యతలు భుజాన వేసుకున్నాను. అప్పటికే ఉన్న మల్లాపూర్ యూనిట్‌కు అదనంగా వైజాగ్‌లో కొత్త శాఖ ప్రారంభించాం. దేవరయాంజల్ ప్రాంతంలో ఆర్గానిక్ ఫార్మింగ్ చేపట్టాం. అదే సమయంలో ఓ గృహిణిగా ఇంటి వ్యవహారాలనూ చక్కబెట్టుకుంటాను.

**మహిళలకే సాధ్యం...**

ఇంటికి ఇల్లాలిగా, బిడ్డకు తల్లిగా, ఆఫీసులో ఉద్యోగినిగా.. ఇలా అన్ని బాధ్యతలనూ ఏకకాలంలో చక్కబెట్టే నైపుణ్యం ఆడపిల్లకు పుట్టుకతోనే అబ్బుతుంది. పుట్టినింట, మెట్టినింట ప్రోత్సాహం దొరికితే నాయకురాలుగా ఎదుగుతుందామె. ఆ అనుభవసారాన్ని మరింత మందికి అందించాలని అనిపించేది. ఆ ప్రయత్నంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ అంత్రప్రెన్యూర్స్‌తో అనుబంధం ఎంతో ఉపకరించింది. అప్పటికే నా క్లాస్‌మేట్ రమాదేవి..కొవె ప్రెసిడెంట్‌గా ఉండటంతో నేనూ ఈ సంస్థలో అడుగుపెట్టాను. నిజానికి ఇక్కడికి వచ్చిన తర్వాతే నాలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఎంతోమంది అంత్రప్రెన్యూర్ల స్ఫూర్తితో ఏకశిల కెమికల్స్‌ను పూర్తి స్థాయిలో భూజన వేసుకునే ధైర్యం వచ్చింది. ఆమె నేతృత్వంలో మహిళా సాధికారతకు పనిచేస్తూనే, బంజారాహిల్స్ రోటరీ క్లబ్ సెక్రటరీగానూ సేవలు అందిస్తున్నాను.



**చిన్నతనంలోనే గజ్జెకట్టి.....**

భరతనాట్యం అంటే తెలియని రోజుల్లోనే మా అమ్మ గాత్రానికి నృత్యం చేసేదాన్ని దీంతో పాఠశాల దశలో నృత్యకారిణిగా గుర్తింపు వచ్చింది. ఆటపాటల్లోనూ ప్రతిభ చూపేదాన్ని. ఇవన్నీ నాకు నాయకత్వ పాఠాలే. కర్ణాటక సంగీతమూ నేర్చుకున్నాను. సొంతంగా రాసుకున్న పాటలకు బాణీకట్టడం ఇష్టమే. కాబట్టే, ఐదుపదుల వయసులోనూ ఉత్సాహంగా ఉండగలుగుతున్నా. ఒక కళాకారిణిగా, సేంద్రియ రైతుగా, సాహితీ వేత్తగా గుర్తింపు సాధించాను. గత ఏడాది డా. సరోజినీ నాయుడు ఇంటర్నేషనల్ అవార్డునూ గెలుచుకున్నాను.

**సవాళ్లెన్నో.....** మహిళలు పారిశ్రామిక రంగంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారు. సాధారణ గృహిణి కనుక ఈ మార్గాన్ని ఎంచుకుంటే మరింత శ్రమించాలి. సొంతకాళ్లపై నిలబడాలనే కృతనిశ్చయం ఉన్న మహిళలకు నా వంతుగా ప్రోత్సహిస్తాను. అందుకే, బంజారాహిల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంత్రప్రెన్యూర్లుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపడుతున్నాం. విద్యార్థి దశలోనే యువతులను అంత్రప్రెన్యూర్‌షిప్ దిశగా నడిపించే ప్రణాళిక రూపొందిస్తున్నాం.

**చెలి చిట్కా**

కరెంటు పోయినప్పుడు ఎక్కువవెలుగు కావాలంటే వెడల్పయిన గిన్నెలో కొవొత్తిని అంటించి నిలబెట్టిన తర్వాత నీళ్లుపోయండి. ఆ గిన్నెను అద్దం దగ్గర ఉంచండి.

# చర్మం నిత్య యవ్వనంగా..



చర్మం ఎప్పటికి కాంతి మంతంగా ఉండాలంటే మన ఇంట్లో మనం నిత్యం ఉపయోగించే వాటితో ఈజీగా పొందొచ్చు. ముఖ్యంగా కాల్షియం కోసం తాగే పాలతో ముఖాన్ని నిత్య యవ్వనంగా ఉండేలా చేసుకోవచ్చు. అంతేగాదు వార్థకధ్యపు లక్షణాలకు కూడా చెక్ పెట్టొచ్చు. పాలతో చర్మ సౌందర్యం పెంచుకునే సింపుల్ చిట్కాలేంటంటే..

**.. పాలతో చర్మ సౌందర్యం .**

- ◆. చర్మం కాంతిమంతంగా మెరవాలంటే క్రీమ్‌లు లోషన్‌లకు బదులు ఇంట్లో ఉండే పాలతో ప్రయత్నించి చూడండి.
- ◆. పచ్చి పాలలో దూదిని ముంచి మెడ, గొంతు, ముఖాన్ని తుడిస్తేచర్మం మీద పట్టేసిన మురికి (సబ్బుతో శుభ్రం చేసినప్పటికీ వదలని మురికి) వదిలిపోతుంది.
- ◆ రెండు టీ స్పూన్‌ల పచ్చిపాలలో టీ స్పూన్ శనగపిండి, రెండు చుక్కల తేనె కలిపి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత కొద్దిగా నీటిని చల్లి వలయాకారంగా మసాజ్ చేస్తూ శుభ్రం చేయాలి.
- ◆ ముఖం మీద సన్నని గీతలతో చిన్న వయసులోనే వార్థక్యపు లక్షణాలు కనిపిస్తుంటే రోజూ మిల్క్ ప్యాక్ చేయాలి. ముఖాన్ని సబ్బుతో శుభ్రం చేసిన తర్వాత పచ్చిపాలలో దూదిని ముంచి ముఖం మీద అద్దాలి. పాలు ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేసి పెసరపిండి ప్యాక్ చేయాలి.
- ◆ రెండు టీ స్పూన్‌ల పెసర పిండిలో రెండుచుక్కల తేనె వేసి తగినంత నీటితో కలిపి ముఖానికి పట్టించి ఆరిన తర్వాత చన్నీటితో శుభ్రం చేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తుంటే చర్మం నిత్య యవ్వనంతో ఉంటుంది. వార్థక్య లక్షణాలు దూరమవుతాయి.

# పిసిఓఎస్ పరిష్కారానికి దాల్చిన చెక్క!


**సుగంధ ద్రవ్యాల్లో కీలకమైనది దాల్చిన చెక్క వంటకాలకు రుచినీ, చక్కటి ఆరోమానూ అందించే దీని వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలతో పాటు ఔషధగుణాలూ ఎక్కువే. మరి దీన్ని తీసుకుంటే కలిగే ప్రయోజనాలు తెలుసుకుందామా..**



- .దాల్చిన చెక్క వాతాన్ని తగ్గిస్తుంది. అజీర్తిని అదుపులో ఉంచుతుంది. ఇందుకోసం రోజూ ఉదయాన్నే కొద్దిగా తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి కలిపి తినండి. అజీర్తి తగ్గి, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.
- . ఓ గ్లాసు గోరువెచ్చని నీళ్లలో చెంచా నిమ్మరసం, చెంచా తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి తాగితే బరువు అదుపులో ఉంటుంది. వయసు పైబడిన మహిళల్లో ఎక్కువగా కనిపించే ఆర్థరైటిస్ సమస్య అదుపులో ఉంటుంది. కీళ్లనొప్పులూ తగ్గుతాయి.
- . దాల్చిన చెక్క శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. దీన్ని రోజువారీ ఆహారం లో కొన్నాళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే సరి. గుండె ఆరోగ్యంగానూ ఉంటుంది.
- మధుమేహంతో బాధపడేవారు ఆహారంలో దాల్చిన చెక్కను వాడితే మంచిది. ఇది రక్తంలోని చక్కెర నిల్వల్ని అదుపు చేస్తుంది. ఇందులోని అలనిన్ అనే ఎంజైమ్ ఆహారం తిన్న వెంటనే శరీరం గ్లూకోజ్‌ను గ్రహించకుండా చేయగలదు. ౭ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు జలుబుని తగ్గిస్తాయి.
- దాల్చిన చెక్కలో ఉండే కౌమారిన్ అనే కాంపౌండ్‌కి సహజంగా రక్తాన్ని పలుచబరిచే గుణం ఉంది. దీన్ని తీసుకోవడం వల్ల రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే సమస్యలు అదుపులోకి వస్తాయి. నోట్లోని సూక్ష్మ క్రిముల్ని నాశనం చేసి దుర్వాసనను అరికడుతుంది.
- . పిసిఓఎస్ సమస్యతో బాధపడేవారు దీన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే వికారం, కడుపునొప్పి వంటివి తగ్గుతాయి. నెలసరి సక్రమంగా వస్తుంది. ఆ సమయంలో వచ్చే వికారం, కడుపు నొప్పి వంటివి తగ్గుముఖం పడతాయి. ముఖ్యంగా మహిళల్లో సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. ఇందుకోసం రోజూ ఆహారంపై పొడిలా చల్లుకుని తిన్నా మంచిదే.

# బంగారు బ్లౌజు

**అపర కుబేరుడు ముఖేష్ అంబానీ ఇంట్లో.. పెళ్లంటే మాటలా? పెళ్లే కాదు..** ఆ ముందు జరిగే వేడుకలూ అంతే వైభోగంగా జరిగాయి మరి. ఈ కార్యక్రమంలో వధూవరుల సంగతి అంటుంచితే, అంబానీల యువరాని.. ఈషా ధరించిన నవరత్నాల పసిడి బ్లౌజు అందరినీ భలే ఆకట్టుకుంది. ఇదేదో గోల్డ్‌కలర్‌లో ఎంచుకున్న డ్రెస్ అనుకునేరు. సన్నటి దారపు పోగులతో చేసిన ప్రత్యేక వస్త్రం మీద బంగారంతో చేసిన పెండెంట్లను పేర్చి హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేసిన డిజైనర్ ఇది. దీన్ని ప్రముఖ డిజైనర్లు అబుజానీ-సందీప్ ఖోస్లారూపొందించారు. గోల్డ్ జరీ ఎంబ్రాయిడరీ లెహెంగాకు ఎరుపు రంగు బ్లౌజుని జత చేశారు పోల్కీ, రూబీ, వజ్రాలు, పచ్చలు, కెంపులు పొదిగిన పెండెంట్లను ఎంబ్రాయిడరీకోసం వాడారు. వీటిల్లో ఎక్కువ శాతం ఈషా వద్ద ఉన్నవే. మిగిలినవి రాజస్థాన్, గుజరాత్‌ల నుంచి తెప్పించి వినియోగించారు. ఆర్ట్‌వర్క్‌ని ముందుగా పేపర్‌పై గీసుకుని తుదిరూపు వచ్చాక బ్లౌజుపై ఉంచి గోల్డ్, సిల్వర్ జరీతో జర్దోసీ వర్క్ చేశారు. దీంతో దాని అందం రెట్టింపు అయ్యింది. భలే ఉంది కదూ!



# కలిసి నడుద్దాం..

**భార్యాభర్తల అనుబంధానికి ప్రత్యేక నిబంధనలంటూ ఉండవు. పరిస్థితులకు అనుగుణంగా సర్దుకోవాలి. ఒకరి ఇష్టాలను ఒకరు పంచుకోవాలి. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే జీవితం ప్రశాంతంగా ముందుకు నడుస్తుంది.**



- ✦ ఇరువురినీ వేరువేరు నేపథ్యాలు. భిన్న అలవాట్లు, అభిరుచులు ఉండొచ్చు. అలా అని నాకు నచ్చినట్లే ఉండాలంటే దాంపత్యంలో అవ్వదు. ముఖ్యంగా ఆర్థిక విషయాల్లో ఎక్కువ వివాదాలు జరుగుతుంటాయి. ఇద్దరి మధ్యా అలాంటివి రాకూడదంటే కలిసి ప్రణాళిక వేసుకోవాలి. అంటే.. అవసరం, ఆడంబరాల మధ్య తేడాలను గుర్తించి ఖర్చుల విషయంలో జాగ్రత్త పడాలి. అప్పుడు మాత్రమే చిన్న చిన్న సమస్యలను సులువుగా అధిగమించ గలుగుతాం. దీంతో ఆర్థిక అంశాలపై క్రమశిక్షణా పెరుగు తుంది.
- ✦ నమ్మకం, భరోసా.. ఒకరికొకరు జీవితాంతం ఈ రెండిటినీ సమన్వయం చేసుకుంటూ సాగాలి. కొన్నిసార్లు మనకు చిన్న విషయమే అనిపించొచ్చు. కానీ ఎదుటి వారిలో నమ్మకానికి భంగం కలిగే ప్రమాదం లేకపోలేదు. అందుకే పారదర్శకంగా ఉండాలి. అపార్థాలను అపోహలనూ తొలగించే ప్రయత్నం చేయాలి.
- ✦ కొన్నిసార్లు కోపంలో ఏవేవో నిర్ణయాలు తీసుకుంటా. అవి తీవ్ర అనర్థాలకు దారితీస్తాయి. కొన్ని విషయాలను ప్రేమతో మాత్రమే సాధించగలం. భాగస్వామిలోని తప్పులను చెప్పాలనుకుంటే కోపం, ఆవేశంతో కాకుండా సున్నితంగా చెప్పడానికి ప్రయత్నించండి. లేనిపోని పంతాలకు పోతే ఇద్దరి మధ్యా మరింత దూరం పెరుగుతుంది. ఇరువురు ప్రేమను పంచుకంటూ, అర్థం చేసుకుంటూ అడుగులేస్తే జీవితం ఆనందంగా సాగిపోతుంది.

# దైవం తోడుంటే..




**ఒక ధనికుడు తనకొక** మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్యపోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోసిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదలచాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్టవంతుని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడాయన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులిచ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్నమాట అన్నాడు.

ఆధ్యాత్మికం

# మనతో మనం..

**మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్.** చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి వీటన్నింటినీ జయించాలంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బందీ లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగి, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం.



# కిడ్డీపూల్ శుభ్రం చేయాలంటే..

స్విమ్మింగ్ పూల్ తరహాలోనే కొంతమంది పిల్లల కోసం కిడ్డీపూల్‌ని ఉపయోగిస్తుంటారు. వేసవికాలంలో పిల్లలు వేడి నుంచి తట్టుకోవడానికి, రకరకాల ఆటలు ఆడుకొని సేదతీరడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ క్రమంలో నీటిలో బ్యాక్టీరియా, పాచి పెరగకుండా పూల్స్‌ని శుభ్రం చేయడం చాలా అవసరం. లేదంటే ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావాన్ని చూపుతాయి.

పూల్‌ని శుభ్రం చేయకపోతే అందులో ఉండే క్రిములు, బ్యాక్టీరియా, నీటిలో ఉండే పాచి, చెత్త, దోమ గుడ్లు.. మొదలైనవి పిల్లల ఆరోగ్యానికి హాని కలగజేస్తాయి. అంతేకాకుండా చంటిపిల్లలు విసర్జించే వాటివల్ల కిడ్డీపూల్ అపరిశుభ్రంగా తయారవుతుంది. కాబట్టి పూల్‌ని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి.

**బ్లీచ్‌తో క్రిములు నాశనం..**



కిడ్డీపూల్‌ని బ్లీచ్, బోరాక్స్‌తో శుభ్రం చేయవచ్చు. బ్లీచ్ దుస్తులపై ఉండే జిడ్డు మరకల్ని పోగొట్టి వాటిని తెల్లగా చేస్తుంది. దీన్ని బాత్‌రూమ్స్, కిచెన్‌ని కడగడానికి కూడా ఉపయోగిస్తారు. బ్లీచ్‌లో బలమైన బ్యాక్టీరిసైడల్ ధర్మాలుంటాయి. ఇవి కిడ్డీపూల్‌లో ఉండే హానికరమైన క్రిములను నాశనం చేస్తాయి. అవసరమైతే క్లోరిన్, ఆల్గేసైడ్ మొదలైనవి కలపచ్చు.

ప్రతివారం కిడ్డీపూల్‌ని శుభ్రపరచి, ఎండబెట్టి, తిరిగి నీరు నింపాలి. పెద్ద కిడ్డీపూల్స్‌లో అయితే.. నీరు నింపడానికి వాటి అవసరాన్ని బట్టి ఒక పంపు, ఫిల్టర్‌ను ఏర్పాటు చేయవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

- శుభ్రం చేయడానికి వాడే రసాయనాలను తగు మోతాదులో వాడాలి. పూల్ సరఫరా చేసే కంపెనీల సూచనలు పాటిస్తే మంచిది.
- పిల్లలు పూల్‌లో ఆడుకుంటున్నప్పుడు మీ పర్యవేక్షణ చాలా అవసరం.
- స్విమ్మింగ్ సీజన్‌కు ముందు పూల్‌ని చక్కగా శుభ్రపరచాలి. అలాగే పూల్‌లో అడుగుపెట్టే ముందు పిల్లల పాదాలను కూడా శుభ్రంగా కడగాలి.
- ఒకవేళ నీరు మరికిగా ఉంటే..ఆ నీటిని పారబోసి, పూల్‌ని ఎండబెట్టి మళ్లీ నీరు నింపాలి.



# భారత్ జట్టు పాకిస్థాన్ వెళుతుందా?

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ జట్టు క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ వెళుతుందా లేదా అనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ విషయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తొందరలో ఒక క్లారిటీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వచ్చే వరాం దుబాయ్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 2025లో పాకిస్థాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడుతుందా లేదా అనే విషయం గురించి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జైషాను పీసీబీ చైర్మన్ అడగనున్నట్లు సమాచారం. ఐసీసీ షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది.

ఇప్పటికే దీనిపై ఐసీసీ స్పష్టతనిచ్చింది. పాకిసాథన్‌లోనే ఈ టోర్నీని నిర్వహిస్తామని తేల్చిచెప్పింది. అయితే బీసీసీఐ మాత్రం పాక్‌లో పర్యటించేది లేదని తెగేసి చెబుతోంది. ప్రధానంగా సరిహద్దు సమస్యలు ఒక కొలిక్కి వచ్చేంత వరకూ దాయాది పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని ఖరాకండీగా చెప్తోంది. దీంతో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. టీమిండియా జట్టు లేకపోతే టోర్నీ కళ తప్పడమే కాకుండా, లాభాల్లో భారీగా గండి పడే అవకాశం ఉండటంతో ప్రత్యమ్నాయ ఏర్పాట్ల దిశగా దృష్టిసారించింది. 2023 ఆసియా కప్ టోర్నీ సమయంలోనూ భారత్, పాకిస్థాన్ దేశాల క్రికెట్ బోర్డుల మధ్య ఇదే గొడవ జరిగింది. పాక్ వేదికగా ఆసియా కప్ నిర్వహిస్తే భారత్ జట్టు పాల్గొనేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పింది. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో భారత్ మ్యాచ్‌లన్నీ శ్రీలకం వేదికగా జరిగాయి. అచ్చం 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ కూడా అలాగే జరుగుతుందా అనేది ఉత్కంఠత కలిగిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగా జరుగుతాయని సమాచారం. మొత్తం టోర్నీని తరలించడం కంటే భారత్ మ్యాచ్‌లు మాత్రమే దుబాయ్‌లో నిర్వహిస్తే సరిపోతుందని పాకిస్థాన్ క్రికెట్ బోరుడన భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## మరో ఘనత సాధించిన భారత్ యువ ఓపెనర్ జైస్వాల్



**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో ఇరగదీసిన ఈ చిచ్చర పిడుగు ఫిబ్రవరి నెలకు గాను ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఐసీసీ అవార్డును అందుకున్నాడు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా క్రికెటర్ అనాబెల్ నథర్‌లాండ్ విజేతగా నిలిచింది. దక్షిణాఫ్రికాతో జరిగిన ఏకైక టెస్టులో నథర్‌లాండ్ డబుల్ సెంచరీతో చెలరేగింది. దాంతో ఆమె యూఏఈ క్రికెటర్లను దాటేసి అవార్డును అందుకుంది. ఇక ఇండ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో 22 ఏండ్ల యశస్వీ పరుగుల వరద పారించాడు. రెండు డబుల్ సెంచరీలతో ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఓటింగ్‌లో కేన్ విలియమ్సన్, శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంకలను వెనక్కి నెట్టి మరీ యశస్వీ విజేతగా అవతరించాడు. కాగా యశస్వీ ఈ మధ్యే టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. తద్వారా చిన్న వయస్సులోనే ఈ మైలు రాయికి చేరిన రెండో భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఈ చిచ్చర పిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా, మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి రన్స్ కొట్టాడు. నయా వాల్‌గా పేరొందిన ఛతేశ్వర్ పూజారా 18 ఇన్నింగ్స్‌లో వెయ్యి పరుగులతో మూడో స్థానానికి పడిపోయాడు.

# ఐపిఎల్ నుండి సూర్య ఔట్

### రిషభ్ పంత్ రీ ఎంట్రీ

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ప్రారంభం కాకముందు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. మ్యాచ్‌లకు దూరంగా ఉన్న రిషభ్ పంత్ భారత జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తుండగా, ఇదే సమయంలో టీ 20ల స్పెష లిస్ట్ సూర్యకుమార్ యాదవ్ వైదొలగుతున్నాడు. టీ 20 నెంబర్ వన్ బ్యాటర్, టీమిండియా సూపర్ స్టార్ సూర్యకుమార్‌యాదవ్ ప్రారంభ ఐపీఎలన మ్యాచ్‌లకు దూరం కానున్నారు. మొదటి రెండు మ్యాచ్‌కు ఈ టీ20 స్పెషలిస్ట్



అందుబాటులో ఉండదని తెలుస్తోంది. దీని ప్రకారం 24న గుజరాత్ టైటాన్స్‌తో తొలి మ్యాచ్, 27న సన్ రైజర్స్ హైదరాబాద్‌తో రెండో మ్యాచ్‌కు బెంచ్‌కు పరిమితం కాక తప్పదు. ఈ రెండు మ్యాచ్‌ల తర్వాత సూర్య అందుబాటులో ఉంటాడా అంటే అదీ చెప్పలేని పరిస్థితి. ఐపీఎల్ తర్వాత జూన్ 1 నుండి టీ 20 వరల్డ్ కప్ జరగనుంది. ఈ మెగా టోర్నీని దృష్టిలో పెట్టుకుని ఈ ముంబై బ్యాటర్‌కు రెస్ట్ ఇచ్చే అవకాశాలు లేకపోలేదని తెలుస్తోంది. అదే జరిగితే ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయంగా కనిపిస్తోంది. చీలమండ గాయంతో ఇబ్బంది పడిన సూర్య 2024 జనవరిలో సర్జరీ చేయించుకున్నాడు. ప్రస్తుతం ఎన్‌సిఎలో పునరావాసం పొందుతున్నాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్ ఆడుతూ సూర్య గాయపడ్డాడు. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టీ20 సరీస్‌కు దూరమయ్యాడు. మరోపక్క భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రీ ఎంట్రీ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకోవడంతో బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకూ అతని ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తూ కాలయాపన చేస్తూ వచ్చిన బీసీసీఐ ఎట్టకేలకు రీ ఎంట్రీకి అవకాశం కల్పించింది. పంత్ ఫిట్‌నెస్ విషయమై నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సిఎ) వైద్య బృందం ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకుంది. ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌కు ఇచ్చిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌ను ఆధారంగా చేసుకుని ఇండియన్ ప్రీమియల్ లీగ్‌లో భారత్ జట్టులో స్థానం కల్పించింది. దీంతో పంత్ త్వరలోనే విశాఖపట్నంలో జరిగే ఢిల్లీ శిక్షణా శిబిరంలో టీమిండియా జట్టుతో కలువనున్నాడు.



# ఐపిఎల్ 2025కు మారనున్న జట్ల రూపురేఖలు

### 22 నుండి ఐపిఎల్ 2024 ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17 ప్రారంభానికి ముందు ఐపీఎల్ 2025కు సంబంధించి కీలక పరిమాణం చోటు చేసుకోబోతోంది. ఈ మ్యాచ్‌ల్లో అన్ని జట్ల రూపు రేఖలు మారనున్నాయి. ఐపీఎల్ 2025లో రిటైన్ చేసేది కేవలం నలుగురినే కావడం విశేషం. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధ్యక్షుడు అరుణ్ ధుమాల్ ధృవీకరించారు. ఐపీఎల్ 2025 కోసం మెగా ప్లేయర్ వేలం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే మెగా వేలానికి ముందు ఒక్కో ఫ్రాంచైజీకి ముగ్గురు లేదా నలుగురు ఆటగాళ్ల రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంటే మొత్తం 25 మంది ఆటగాళ్లలో 21 మందిని జట్టు నుండి తప్పించాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా రిటైన్ చేసుకోవడానికి కొన్ని నియమాలు వర్తిస్తాయి. గతంలో ఉన్న ఐపీఎలన మెగా వేలం నిబంధనల ప్రకారం ఒక జట్టు నలుగురు ఆటగాళ్లను ఇక్కడ ఉంచుకోవాలంటే 42 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ముగ్గురుని రిటైన్ చేసుకోవాలంటే 33 కోట్ల రూపాయలు ఖర్చు తప్పనిసరి అవుతుంది. కేవలం ఇద్దరు ప్లేయర్లఉ మాత్రమే రిటైన్ చేసుకుంటే 24 కోట్ల రూపాయలు వ్యయం చేయాలి. ?ఇలా ఒక్కో ఆటగాడిని రిటైన్ చేసుకుంటే 14 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే జాతీయ జట్టులో ఆడని ఆటగాడిని అట్టిపెట్టుకుంటే 4 కోట్ల రూపాయలు తప్పనిసరిగా ఇవ్వానే నిబంధన ఉంది. తదుపరి మెగా వేలానికి కూడా ఇదే నిబంధన వర్తించే అవకాశం ఉంది. ఇక్కడ నలుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుంటే మొదటి ఆటగాడికి 16 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 12 కోట్ల రూపాయలు, 3వ ఆటగాడికి 8 కోట్ల రూపాయలు, నాల్గవ ఆటగాడికి 6 కోట్ల రూపాయలు లభిస్తాయి. దీని ప్రకారం మొత్తం 42 కోట్ల రూపాయలు అవుతుంది. అలాగే ముగ్గరు ఆటగాళ్లను రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 15 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 11 కోట్ల రూపాయలు, మూడో ఆటగాడికి 7 కోట్ల రూపాయలు దక్కుతాయి. దీని ప్రకారం మొత్తం 33 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే ఇద్దరు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకుంటే మొదటి ఆటగాడికి 14 కోట్ల రూపాయలు, రెండో ఆటగాడికి 10 కోట్ల రూపాయలు, చొప్పున మొత్తం 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అతేకాకుండా జాతీయ జట్టులో ఆడని ఒక్క ఆటగాడిని రిటైన్ చేసుకుంగే 4 కోట్ల రూపాయలు ఇస్తారు. అట్టిపెట్టుకున్న ఆటగాళ్లకు అందచేసిన మొత్తం వేలం నుండి తీసివేస్తుంటారు. అందువల్ల ఈ సారి ఐపీఎల్ ప్రదర్శనను బట్టి వచ్చే ఏడాది జట్టు నుండి ఎవరు ఎలిమినేట్ అవుతారనేది తెలిపోయే అవకాశం ఉంది.

**ఈ నెల 22 నుండి ఐపీఎల్ 2024**

కాగా ఈ నెల 22వ తేదీ నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ ఆరంభం కానుండగా, తొలి పోరు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఆర్సీబీ, సీఎస్‌కే జట్ల మధ్య జరగనుంది. ఐపీఎల్ 2024 ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. తదుపరి ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి. ఢిల్లీ జట్టు ఈ నెల 23న పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. తదుపరి 28న రాజస్థాన్ రాయల్స్‌తోను, 31న చెన్నై సూపర్ కింగ్స్‌తోను, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్‌తోను, 7వ తేదీన ముంబై ఇండియన్స్‌తోను మ్యాచ్‌లు జరగనున్నాయి.

# పేటీఎం బ్యాంకు సేవలకు కొన్ని రోజులే గడువు

**ముంబై, మార్చి 12:** పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షలు మార్చి 15 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో కొన్ని రకాల సేవలు నిలిచిపోనున్నాయి. ఈ గడువును పొడిగించే ఉద్దేశమేదీ లేదని ఇప్పటికే ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. ఒకవేళ మీరు ఇప్పటికే పేటిఎం పేమెంట్స్ బ్యాంకు సేవలను వినియోగిస్తుంటే, గడువు ముగియనున్న వేళ త్వరపడాల్సిందే. మార్చి 15 తర్వాత పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతాలో గానీ, వాలెట్‌గానీ నగదును జమ/లోడ్ చేయలేరు. క్యాష్‌బ్యాక్‌లు, రిఫండ్లు కాకుండా ఇతరుల నుంచి నగదును కూడా అందుకోలేరు. ఒకవేళఎవరైనా శాలరీ కోసం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఇచ్చి ఉంటే, మార్చి 15 తర్వాత జమ చేయడం వీలుపడదు. కాబట్టి గడువులోగా మీ యజమానికి కొత్త బ్యాంకు ఖాతా ఇవ్వడం మంచిది. ఎల్‌పిజి సబ్సిడీ లేదా ఇతర ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు పేటిఎం పేమెంట్స్ ఖాతాను ఇచ్చి ఉంటే వెంటనే మార్చుకోండి మార్చి 15 తర్వాత రాయితీలు, నగదు బదిలీలుఅందుకోవడం వీలు పడదు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకులో ఒకవేళ ఏదైనా నగదు ఉంటే మార్చి 15 తర్వాత కూడా విత్‌డ్రా లేదా ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. డెబిట్ కార్డును కూడా వినియోగించుకోవచ్చు. రిఫండ్లు, క్యాష్‌బ్యాక్‌లు, పార్టనర్ బ్యాంకుల నుంచి స్వీప్-ఇన్ సేవలు, వడ్డీ మొత్తాలు మార్చి 15 తర్వాత కూడా అనుమతిస్తారు. మీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు ఖాతా ఆటో డెబిట్‌కు లింక్ అయి ఉంటే అందులో ఉన్న బ్యాలెన్స్ పూర్తయ్యే వరకు వినియోగించుకోవచ్చు. మార్చి 15 తర్వాత కొత్తగా డిపాజిట్లు మాత్రం అనుమతించరు. కాబట్టి ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిందే. ఒటిటి సబ్‌స్క్రిప్షన్‌కూ ఇదే నియమం వర్తిస్తుంది.



బ్యాలెన్స్ ఉన్నంత వరకు మాత్రమే ఆటో డెబిట్‌కు అనుమతిస్తారు. మార్చి 15 తర్వాత కొత్తగా లోడ్ చేయడం కుదరదు కాబట్టి ఆటో డెబిట్‌లు నిలిచిపోయే ప్రమాదం ఉంది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వాలెట్‌లో ఒకవేళ నగదు ఉంటే దాన్ని వినియోగించుకోవచ్చు. కావాలనుకుంటే విత్‌డ్రా లేదా వేరే బ్యాంకు అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు జారీచేసిన ఫాస్టాగ్‌లను కూడా బ్యాలెన్స్ ఉన్నంతవరకు వినియోగించుకోవచ్చు. ఆ తర్వాత ఫాస్టాగ్ చెల్లుబాటు కాదు. కాబట్టి కొత్త ఫాస్టాగ్ తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ ఫాస్టాగ్‌ను మూసివేయాలని భావిస్తే పేటిఎం పేమెంట్స్ బ్యాంకును అభ్యర్థించొచ్చు. రిఫండ్ కోరవచ్చు.

## ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరోసారి గడువు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్‌చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి 15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడి, కిసాన్ ఫోటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టిసి, మార్క్ సీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్,నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.



# బైజూస్ ఉద్యోగుల వర్క్‌ఫ్రమ్ హోం!

**న్యూఢిల్లీ, మార్చి 12:** ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ ఆర్థిక కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ నెల ఉద్యోగుల వేతనాలు కూడా పూర్తిగా చెల్లించలేకపోయింది. అద్దె భారం భరించలేక తాజాగా దేశ వ్యాప్తంగా ఆఫీసులను కూడా ఖాళీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దాదాపు 15వేల మంది ఉద్యోగులను పూర్తిగా ఇంటి నుంచి పనిచేయమని ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి బెంగళూరులోని ప్రధాన కార్యాలయం మాత్రమే పనిచేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కంపెనీ వర్గాలు వెల్లడించాయి. నిధుల కొరతతో సతమతమవుతున్న బైజూస్ గత కొన్నినెలలుగా అదే ఒప్పందాలను పునరుద్ధరించడం లేదని తెలుస్తోంది. క్రమంగా ఆఫీసులన్నింటినీ ఖాళీచేస్తూ వస్తోందని సమాచారం. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం కేటాయించిన ట్యూషన్ సెంటర్లు మాత్రం యథావిధిగా పనిచేస్తాయని వెల్లడించాయి. గత కొన్ని నెలలుగా బైజూస్ నిధుల కొరత ఎదుర్కొంటున్న విషయం విదితమే. దాదాపు 1.2 బిలియన్ డాలర్ల లోన్ విషయంలో రుణ దాతలతో న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు కంపెనీ



ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ దిగజారుతుండడంతో పలువురు ఇన్వెస్టర్లు తమ వాటాలను ఉపసంహరించుకుంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లుగా సిఇఒ రవీంద్రన్, ఆయన కుటుంబ సభ్యులను తొలగించేందుకు గత నెల ఇజిఎంలో మెజార్టీ వాటాదార్లు ఓటేశారు. మరోవైపు రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆంక్షలు విధించింది.

# టాప్‌గేర్‌లో ప్యాసింజర్ వాహనాల సేల్స్


**ముంబై, మార్చి 12:** స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండడం వల్ల ఫిబ్రవరి నెలలో దేశీయ ప్యాసింజర్ వాహన అమ్మకాలు సంవత్సరానికి 11 శాతం పెరిగాయని సియామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత యేడాది ఇదే నెలతో పోలిస్తే 3.7లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయని ఇది 10.8శాతం వృద్ధి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేష్ మీనన్ అన్నారు. ఫిబ్రవరి నెలలో డీలర్లకు మొత్తం 3,70,786 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను అందించగా, గత యేడాది కాలంలో ఇది 3,34,790 యూనిట్లుగా ఉంది. ద్విచక్ర వాహనాల విషయానికి వస్తే గత నెలలో అమ్మకాలు 35శాతం పెరిగి 15,20,761 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది గత యేడాది ఫిబ్రవరి నెలలో 11,29,661 యూనిట్లుగా నమోదైంది. మూడు చక్రాల వాహనాల పంపిణీ గత యేడాది ఫిబ్రవరిలో 50,382 యూనిట్లు కాగా, ఇప్పుడు అది 54,584 యూనిట్లకు పెరిగింది. పెరుగుతున్న ఆదాయ పరిస్థితులకు అనుగుణంగా వాహనాల అమ్మకాల్లో వృద్ధి కనిపిస్తుంది. 2023-24 మూడవ త్రైమాసికంలో దేశం మొత్తం బలమైన జిడిపి వృద్ధి ఆటో రంగానికి సహాయపడింది. ప్యాసింజన్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాల అమ్మకాలు గత యేడాదితో పోలిస్తే ఫిబ్రవరి 2024లో వృద్ధిని నమోదు చేశాయి. అయితే ఇదే సమయంలో వాణిజ్య వాహనాల అమ్మకాలు స్వల్పంగా క్షీణించినట్లు సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు.

# వాణిజ్యం

# మిశ్రమంగా ముగిసిన స్టాక్ సూచీలు

### భారీగా నష్టపోయిన రియాల్టీ

**ముంబై, మార్చి 12:** బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు మిశ్రమంగా ముగిసాయి. మంగళవారం స్టాక్ ట్రేడింగ్‌లో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 3.095 పాయింట్లు ఎగువన ట్రేడింగ్ ముగిస్తే ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 165.32 పాయింట్ల ఎగువన స్థిర పడింది. నిఫ్టీ 22,335.70 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే సెన్సెక్స్ 73,667.96 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ముగిచింది. నిఫ్టీ 0.54శాతం పెరిగింది. ఇంట్రాడేలో గరిష్టంగా 22,452.55 పాయింట్లవద్దకు కూడా చేరింది. ఒకదశలో 0.68శాతంపెరిగి 74,004.16 పాయింట్లకుసైతం చేరుకుంది. ఎంపిక చేసిన రంగాల్లోనే స్టాక్ పెరగడం కనిపించింది. ఐటిరంగంలో ఎంపికచేసిన స్టాక్స్‌లో కొనుగోళ్లు ఇంట్రాడేలో కనిపించాయి. ఇంట్రాడేలో టెక్నికల్‌గా బౌన్స్‌బ్యాక్ అయిన నిఫ్టీ, సెన్సెక్స్‌లు ప్రతిఘటనను చవిచూసాయి. 22,450/74000 వద్ద కొంతమేర సవరణ జరిగింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇన్ఫోసిస్, భారతీ ఎయిర్‌టెల్ వంటివి నిఫ్టీ50 సూచీలో లాభాలు ఆర్జించాయి. ఐటిసి లిమిటెడ్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఎల్‌అండ్‌టి, యాక్సిస్‌బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లు బెంచ్‌మార్క్ సూచీపై ఒత్తిడిని పెంచాయి. ఎన్‌ఎస్‌ఇలో 12 సెక్టార్లలో పదివరకూ క్షీణించాయి. నిఫ్టీ ఐటి సూచి మాత్రం పెరిగింది. రియాల్టీ రంగం భారీ నష్టాలను చవి చూసింది. ఇక బెంచ్‌మార్క్ బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 1.3శాతం, స్మాల్‌క్యాప్‌సూచి 2.11శాతం క్షీణించాయి. బిఎస్‌ఇలో 20 సెక్టార్లలో 19 సెక్టార్లుక్షీణించాయి. బిఎస్‌ఇ రియాల్టీ మూడు శాతం క్షీణించి అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. బిఎస్‌ఇ టెక్ సూచి కొంతమేర



లాభాల్లోనే ముగిసింది. మొత్తం 3220 స్టాక్స్ క్షీణించగా 675 కంపెనీల స్టాక్స్ కొంత లాభాల్లో నడిచాయి. 72 స్టాక్స్ మాత్రం యధాతథంగా స్థిరంగా కొనసాగాయి.

# పాపులర్ వెహికల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, మార్చి 12:** కొచ్చి కేంద్రంగా పనిచేస్తున్న వాహన డీలర్ల సంస్థ పాపులర్ వెహికల్స్ అండ్ సర్వీసెస్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 14 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ధరల శ్రేణిని కంపెనీ రూ.280-295గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.602 కోట్లు సమీకరించనుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,750తో 50 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ పాపులర్ వెహికల్స్ రూ.250 కోట్లు కొత్త షేర్ల జారీ ద్వారా మరో రూ.352 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ కింద సమకూర్చుకోనుంది. కంపెనీ ఎండి నవీన్ ఫిలిప్ నేతృత్వంలోని ప్రమోటర్లు, కుత్తుకరణ్ ఫ్యామిలీ, బన్యన్ ట్రీ గ్రోత్ కేపిటల్ ఒఎఫ్‌ఎస్‌లో తమ వాటాల్లో కొంతభాగాన్ని విక్రయిస్తున్నారు. ఐపిఒలో అందుబాటులో ఉన్న షేర్లలో 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15 శాతం సంస్థాగతేతరఇన్వెస్టర్లకు, అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు 20శాతం కేటాయించింది. ఉద్యోగులకోసం 37,453షేర్లను రిజర్వ్ చేసింది. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.28 రాయితీ ఇస్తోంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు పాపులర్ వెహికల్స్ వెల్లడించింది. ఈ కంపెనీని 1983లో స్థాపించారు. దేశవ్యాప్తంగా ఆటోమొబైల్ డీలర్‌షిప్‌లను నిర్వహిస్తోంది. వాహన సర్వీసులను అందిస్తోంది.విడిభాగాల విక్రయం,సెకండ్‌హ్యాండ్ వాహనాలఅమ్మకాలు, డ్రైవింగ్ స్కూళ్లు, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌పాలసీల పంపిణీ వంటి వ్యాపారాలను కూడా నిర్వహిస్తోంది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 40శాతం పెరిగి రూ.4,892 కోట్లుగా నమోదైంది. పన్నేతర లాభం 90 శాతం పుంజుకొని రూ.64 కోట్లకు చేరింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.